# ఈస్టరు ముద్ర

ఇక్కడ ఫీనిక్స్ లోని ఈ ఫుల్ గాస్పల్ బిజినెస్‌మెన్ బ్రాంచ్ యొక్క జన్మదినమున, ఈ ఉదయవేళ ఇక్కడ ఉండటం నిశ్చయంగా ఒక భాగ్యమైయున్నది, మరియు ఈ సహవాసంలో పాలిభాగస్తుడనగుటకు, దీనిలో ప్రభువు నాకు ఒక చిన్న భాగమును ఇచ్చాడని తెలుసుకోవడం ఒక భాగ్యమైయున్నది. నేను సహోదరుడు కార్ల్ విలియమ్స్ కు మరియు అతని భార్యకు, సహోదరుడు స్ట్రామీకి, ఇక్కడ వేదిక వద్దనున్న మిగతావారికి, సహోదరుడు షోర్ట్స్ కి, సహోదరుడు ఔట్లాకి, సేవకులకు, మరియు చక్కని ప్రజలైన మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేయగోరుతున్నాను.

2 మీకు తెలుసా, గడిచిన వారంలో, నా——నా పుట్టినరోజు కూడా వచ్చింది. మరియు ఈ బ్రాంచ్ కంటే నేను కేవలం కొంచెం ఎక్కువ వయస్సు గలవాడను. అతడు, "ఈ బ్రాంచ్ కి, ఐదు మరియు...అంత సంవత్సరాలని," చెప్పాడని నేను అనుకుంటున్నాను.

3 మొన్ననే, ఒకరు, "సహోదరుడా బ్రెన్హామ్, నీ వయస్సెంత?" అని అడిగారు.

4 "ఇరవై-ఆరు," అని నేను చెప్పాను. మరియు నేను ఇట్లన్నాను, "నేను ఆ మొదటి ఇరవై-ఐదు సంవత్సరాలను తుడిచివేశాను. ఆ సంవత్సరాలలో నేను ఆయనను అంత బాగుగా సేవించలేదు." ఇంకా నేనిట్లన్నాను, "ఆయన కూడా వాటిని తుడిచివేస్తాడని నేను ఆశపడుతున్నాను." ఆయన వాటిని తుడిచివేసేలా చేయడం భిన్నంగా ఉంటుంది.

5 అయితే ఇక్కడ ఉండటం బాగున్నది. మరియు ఇప్పుడు మేము మీ సమయమును ఎక్కువగా తీసుకోగోరడంలేదు. ఎందుకనగా మనము...ఈ మంచి సాక్ష్యములను, జరుగుతున్న విషయములను, నేను...మరియు పాటలను నేను విన్న తర్వాత, దానిని పాడుచేసే విధంగా నేను ఏదైనా చేస్తానేమోనని నేను——నేను ఎల్లప్పుడూ భయపడుతూ ఉంటాను. మరియు ఒకవేళ నేను దానికి కలుపగలిగేది ఏదైనా ఉంటే, దానికి కలపాలని నేను కోరుకున్నాను. ఈ సహోదరీలు...

6 ఈ ఉదయం ఆ సహోదరుడు, ఆ నల్లజాతి సహోదరుడు పాడిన పాటను, నేను అభినందించాను, *పిచ్చుక మీద దృష్టి ఉన్నది* అనే పాటయైయున్నది.

7 మరియు ఈ పాటను పాడిన ఈ సహోదరీలు, మరి మొట్టమొదట నేను ఇక్కడికి వచ్చినప్పటినుండి అది నాకు సహాయకరంగా ఉన్నది. అది నా దగ్గర ఉన్నది. ఆ రికార్డు నా దగ్గర ఉన్నది మరియు అది అరిగిపోయేంతగా నేను దానిని విన్నాను, అది, *నేను ఆయనతో మాట్లాడగోరుతున్నాను* అనే పాట. మరియు నేను అక్కడున్న నా స్నేహితుడైన, సహోదరుడు డాసన్ రైలీ ని అడిగాను, ఆ స్త్రీలు ఇంకను సజీవులుగా ఉన్నట్లైతే, ఈ ఉదయం మరలా దానిని పాడటానికి, అతడు గానీ, ఇంకెవరైనా గానీ, వారిని ఇక్కడికి తీసుకురాగలరేమోనని అడిగాను. మరియు టెర్రీ దానిని రికార్డు చేశాడని నేను ఆశపడుతున్నాను. మరియు

అతడు చేశాడని నేను అనుకుంటున్నాను. దానిని దానిలోనుండి తీసి, బహుశా, ఒక రికార్డులోకైనా లేదా మరిదేనిలోకైనా ఎక్కించాలని నేను కోరుతున్నాను, ఎందుకంటే నాకు ఆ పాటంటే నిజంగా చాలా ఇష్టం. మరియు అదే నా-‐-దాని గురించి ఆయనతో మాట్లాడాలన్నదే నా కోరికయైయున్నది. మనమందరమూ దానిని చేయగోరుతామని నేను అనుకుంటున్నాను. దానికోసమే ఈ ఉదయం మనం ఇక్కడ ఉన్నాము.

8 ఇప్పుడు, వచ్చే వారములో, జరుగబోయే కూడికలు. దాని గురించి చెప్పడం పర్వాలేదా? [ఒక సహోదరుడు "నిశ్చయంగా," అని చెప్తున్నాడు.—సంపా.] ఈ రానున్న వారం నేను—నేను ఇంటి దగ్గర, టెబర్నికల్ వద్ద ఉండబోతున్నాను, ఈస్టరు కూడిక కొరకు, వచ్చే ఆదివారం అక్కడ ఉండబోతున్నాను; శనివారము రాత్రి, ఆదివారము, మరియు ఆదివారం రాత్రి. మరియు తర్వాత నేను తిరిగి క్యాలిఫోర్నియాకు వెళ్తాను. క్యాలిఫోర్నియా చుట్టుప్రక్కల ఉన్న ప్రజలందరికి చెప్తున్నాను, ఆ కూడికలో మిమల్ని కలిగియుండటానికి మేము నిశ్చయంగా సంతోషిస్తాము. మరియు బిల్లీ తప్పు ప్రకటనను పంపాడని నేను అనుకుంటున్నాను. అది-‐-"అది జరుగబోయేది," అతడు, "బిల్ట్ మోర్ హోటల్ లో," అని చెప్పాడని నేను నమ్ముతున్నాను. అది-‐-["దానిని తీసుకోలేకపోయారు," అని ఎవరో చెప్తున్నారు.] దానిని తీసుకోలేకపోయారు. మరియు అది ఈస్ట్ మాంట్ లోనా? ["ఎంబస్సీ."] ఎంబస్సీ, ఎంబస్సీ హోటల్ లో జరుగుతున్నది. కాబట్టి మీరు గనుక ఆ దారిలో వెళ్తున్నట్లైతే, అక్కడున్న ఫుల్ గాస్పెల్ ప్రజలెవరైనా మీకు దానిని తెలియజేస్తారు.

9 మరియు పిదప మేము అక్కడనుండి తిరిగి వచ్చినప్పుడు, మరి అప్పుడు నేను దక్షిణాఫ్రికాకు వెళ్తాను. ఈ రోజు నుండి కేవలం ఒక్క నెల తర్వాత, మేము దక్షిణాఫ్రికాకు నౌకా ప్రయాణం చేస్తాము, ప్రభువులో ఒక గొప్ప సమయమును ఆశిస్తున్నాము, అక్కడ సుమారు మూడు దేశాలలో జరుగనున్నవి. కాబట్టి మేము—మేము నిశ్చయంగా మీ ప్రార్థనలను కోరుతున్నానము. మేము వెళ్ళడానికి ప్రభువు మమ్మల్ని నడిపించినట్లైతే, మరలా నేను తిరిగి వచ్చేవరకు, నేను మిమ్మల్ని ఇక చూడలేను. మరియు మేము తిరిగి వచ్చినప్పుడు మీకు ఇవ్వడానికి నేను ఒక గొప్ప సాక్షమును కలిగియుంటానని ఆశపడుతున్నాను.

10 పోయినసారి అక్కడ, నేను కలిగియున్న అత్యంత గొప్ప కూడికను ప్రభువు నాకు అనుగ్రహించాడని నేననుకుంటున్నాను. మరియు ఒకసారి, బలిపీఠపు పిలుపునిచ్చినప్పుడు-‐-ఇప్పుడు, ఇది పురాతన విధానములను పాటించే నల్లజాతీయుల వద్ద జరిగినది. నాకు తెలిసినంతవరకు, ఒక్క సమయములోనే ముప్పై వేలమంది క్రీస్తును స్వీకరించారు. మరియు వారు అది భౌతిక స్వస్థత కొరకని అనుకున్నారేమోనని మేము అనుకున్నాము, ఎందుకనగా అక్కడ ఒక్కసారే దాదాపు ఇరవై-ఐదు వేలమంది స్వస్థత పొందారు. మరియు ఆ మరుసటి రోజు, డర్బన్ యొక్క మేయరు, మరి అతని పేరు సిడ్నీ స్మిత్, అతడు ఇట్లన్నాడు, "మీరు మీ కిటికీ దగ్గరకు వెళ్ళి, వీధిలో ఏమి వస్తుందో చూడండి." మరియు అక్కడ వ్యాన్ల వెంబడి వ్యాన్లు వస్తున్నాయి, అవి కుప్పలు కుప్పలుగా చంక కర్రలతో మరియు మొదలగువాటితో నిండియున్నవి, పూర్తిగా నిండిపోయియున్నవి; అవి ఆ స్థానికుల వెనుక వస్తూ ఉన్నాయి, మరి వారు,

ఇదివరకు ఒకరితో ఒకరు శత్రుత్వమును కలిగియున్నవారు, ఆ నగర వీధులలో, వారి స్వంత భాషలో కేవలం నమ్ముము అనే పాటను పాడుకుంటూ వస్తున్నారు.

11 నేను మీకు చెప్తున్నాను కదా, నా హృదయం పులకరించిపోయినది. ఎలాగంటే...సహోదరుడా షోర్స్, అటువంటి ఒక దానిని చూసినప్పుడు, మన పని వృధా కాలేదని మనకు అనిపిస్తుంది. చూడండి, మనం ప్రయత్నించాము. మరియు దేవుడు మరలా దానిని పునరావృతం చేస్తాడని నేను నిరీక్షిస్తున్నాను, మనం అక్కడికి వెళ్తున్నందుకు—వెళ్తున్నందుకు కాదు, కానీ మనం ప్రభువుయొక్క రాకడ కొరకు ఎదురుచూస్తున్నాము గనుకనైయున్నది.

12 మరియు ఆ పాట చెప్పినట్లుగా, ఆ తప్పిపోయిన, చిన్న గొర్రెను మనం వెదకుచున్నాము, అది, అదే...ఆ గొర్రె లోపలకు వచ్చేవరకు ఆయన రాడు. ప్రతియొక్కరు మందలో ఉండవలసియున్నది. ఆఖరి వ్యక్తి లోపలికి వచ్చేవరకు ఆయన ద్వారమును మూసివేయడు. కాబట్టి, సేవకులైన సహోదరులారా, ఆ ఆఖరి గొర్రె కొరకు వెదికే ప్రయత్నంలో, ఈ ఉదయం, నేను నిశ్చయంగా మీతో ఉన్నాను. అది, ఈ ఉదయం ఫీనిక్స్ లో ఉండవచ్చును. నాకు తెలియదు. అయితే ఆ ఆఖరిది లోపలికి వచ్చినప్పుడు, అప్పుడు గొర్రెలకాపరి ద్వారమును మూసివేస్తాడు.

13 [ఒక సహోదరుడు ఇట్లంటున్నాడు, “బ్రెన్హామ్ సహోదరుడా?”—సంపా.] ఏమిటి? [“నేను ఒక్క మాట చెప్పవచ్చా?”] మీరు నిశ్చయంగా చెప్పవచ్చు. [“నేను ఒక విషయమును మర్చిపోయాను. మనము ఒక దాని గురించి మాట్లాడుతున్నాము...” టేపులో ఖాళీగా ఉన్నది.] అది ఖచ్చితంగా ఫర్వాలేదు. [“మరియు ప్రతి ఒక్కరూ, అప్పుడప్పుడు, ఏదో ఒకటి మర్చిపోతుంటారని, నాకు తెలుసు.”] నేను అలా చేయను. [“ఓ!”]

14 నేను దాదాపు, నేనేమి చెప్పబోతున్నానో దానిని వ్రాసుకోవాల్సిన పరిస్థితికి వచ్చిన వ్యక్తినైయున్నాను. నేను...నేను వృద్ధుడనవుతున్నాను గనుక, గుర్తుంచుకోవడం నాకు కష్టమవుతుంది, నా లేఖనములను వ్రాసుకోవలసివస్తుంది, మరియు ఆ విధంగా చేయాల్సివస్తున్నది. ఇదివరకు, నేను దాదాపు యాభై లేఖనాలను నా మనస్సులో వరుసగా గుర్తుంచుకోగలిగేవాణ్ణి, మరియు కనీసం తడబడకుండా...ఒకదాని వెంట ఒకదానిని చెప్పగలిగేవాణ్ణి, అయితే ఆ రోజుల తర్వాత నేను ఎన్నో కఠినమైన ప్రయాణాలు చేశాను.

15 కాబట్టి, మనము ప్రభువుయొక్క రాకడ కొరకు ఎదురుచూస్తున్నాము. ప్రభువు మీ అందరిని దీవించును గాక!

16 మరియు పిదప మనం ఇక్కడికి వచ్చి, మరియు మనం ఇట్లనుకుంటాము...మనం ఇక్కడ కూర్చొని మరియు ఈ ప్రజలు సాక్ష్యమివ్వడాన్ని వింటాము. మనం, “మంచిది, నేను అక్కడికి వెళ్ళినప్పుడు, దాని గురించి నేను ఏదో ఒకటి చెప్పబోతున్నాను” అని అనుకుంటాము. పిదప, చెప్పడనికి చాలా ఉంటుంది, మనం రోజంతా చెప్తూనే ఉంటాము. అయితే, నేను నిశ్చయంగా మీ అందరినీ అభినందిస్తున్నాను. ఈ చిన్న బ్రాంచ్ ఎదుగుతూనే ఉండును గాక. యేసు వచ్చేవరకు ఫీనిక్సులో ఉన్న ప్రతీ సంఘము ఎదుగుతూనే ఉండును గాక, అన్నదే నా యథార్థమైన ప్రార్థన.

17 ఇప్పుడు, మనము ప్రార్థించుకొనుచుండగా, మనల్ని మనం కేవలం కొంచెం తేలికపరచుకోడానికి మనం నిలబడదాం. మీరు నిలబడతారా?

18 సర్వశక్తిమంతుడవైన దేవా, మా ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రీ, ఆయనను మృతులలో నుండి లేపి, మరియు ఆయనను మాకు ఒక బల్యర్పణగా, మరియు ప్రభువుగా మరియు ఒక రక్షకునిగా ఇచ్చినవాడా, మమ్మల్ని ఆయనయొద్దకు చేర్చుకునే, ఆయనయొక్క మహిమకరమైన రెండవ రాకడ కొరకు ఎదురుచూస్తూ విమోచించబడియున్న నీ ప్రజలతో కలిసి, ఈ ఉదయం నీ సన్నిధిలో నిలబడటానికి, మేము కలిగియున్న ఈ భాగ్యమునకై మేము నీకు ఎంతో కృతజ్ఞులమైయున్నాము. ప్రభువా, మాయందు పాపమున్నట్లైతే, నీ హిస్సోపుతో మమ్మల్ని కడుగుము. మరియు పరలోకపు తండ్రీ, మా మధ్యనున్న ప్రతీ వ్యాధిగ్రస్థుడిని నీవు స్వస్థపరుస్తావని, మేము ప్రార్థిస్తున్నాము.

19 మరియు ఒకవేళ, నిన్ను ఎరుగనివారు ఎవరైనా, ఇక్కడ ఉన్నట్లైతే, మేము దేనికొరకైతే తీవ్రంగా పోరాడుతూ, మరియు లేఖన ప్రకారంగా, ఈ అంత్య దినములో అది తప్పనిసరిగా అవసరమని చెప్తున్నామో అట్టి ఈ ఘనమైన పరిశుద్ధాత్మ బాప్తిస్మములో, దేవా, ఈరోజు, ఆయన మా అందరిపై కుమ్మరించబడాలని, మరియు మాకు తాజాగా శరీరములోనికి బాప్తిస్మము ఇవ్వాలని, మరియు వెలుపలనున్నవారిని కూడా, లోపలికి తీసుకురావాలని, మేము ప్రార్థిస్తున్నాము, తండ్రీ.

20 నీ వాక్యమును చదువుచుండగా మరియు నీ వాక్యముయొక్క సత్యమును మాట్లాడుటకు శ్రద్ధతో ప్రయత్నిస్తుండగా మమ్మల్ని ఆశీర్వదించుము. మమ్మల్ని మేము నీకు అప్పగించుకొనుచుండగా, అసత్యమైనదాని పట్ల మా నోర్లు మూసివేయుము, మరియు సత్యమైనదాని పట్ల మా హృదయములను మరియు మా నోర్లను తెరువుము. మాట్లాడుటకు మా నోర్లను, వినుటకు మా చెవులను, మరియు స్వీకరించుటకు మా హృదయాలను వాడుకొనుము. ఏలయనగా అది ఆ విధంగా ఉండాలని నిర్ణయించినట్టి, యేసు నామములో మేము దీనిని అడుగుతున్నాము. ఆమేన్.

21 నేను పరిశుద్ధ వాక్యమునుండి, బైబిల్ గ్రంథములో నుండి మూడు స్థలముల నుండి చదువగోరుతున్నాను. మరియు మీరు వీటిని గురుతులు పెట్టుకొని, మరియు మరింత వివరణ కొరకు వాటిని ఇంకా చదవడానికి మీరు వాటిని అధ్యయనం చేయగోరినట్లైతే, మీరు వాటిని వ్రాసుకుంటే నేను ఎంతో సంతోషిస్తాను. నేను చదవబోయే స్థలములు మత్తయి 28:1-10, మరియు తర్వాత ప్రకటన 1:17-18, రోమా 8:11. నేను వాటిని మరలా చెప్తాను. మరియు ఇప్పుడు మత్తయి 28: 1 నుండి 10 వరకు, ప్రకటన 1: 17 నుండి 18 వరకు, మరియు రోమా 8:11.

22 ఇప్పుడు మనం ఈస్టరును సమీపిస్తున్నాము. మరియు ఇప్పుడు మీరు వాటిని తెరచి, మరియు వాటిని వ్రాసుకొనుచుండగా, మరి ఈ వచ్చే వారము సంవత్సరములోని వారములన్నిటిలో కల్లా అత్యంత గొప్ప చారిత్రాత్మకమైన వారము అని నేను అనుకుంటున్నాను. ఈ వారములో, ఈ వచ్చే వారంలో మనము జరుపుకునే అత్యంత ఘనమైన విషయము, భూమి మీద జరిగినట్టి అత్యంత గంభీరమైన సంఘటనైయున్నది అని నేను అనుకుంటున్నాను.

ఏది కూడా దానిని మించలేదని నేను అనుకుంటున్నాను. “మంచిది, సిలువ మరణం——సిలువ మరణం గొప్ప విషయము,” అని మీరంటారు. అయితే అనేకమంది చనిపోయారు, మన ప్రభువుయొక్క దినములలోనే, అనేకమంది సిలువ వేయబడ్డారు. కానీ వారిలో మృతులలో నుండి తిరిగిలేచినవాడు ఒకే ఒక్కరు ఉన్నారు. అది దానిని ముద్రించినది.

23 ఇప్పుడు నేను చదువగోరుతున్నాను. మరియు ఇది ఒక చిన్న ఈస్టరుకు-ముందస్తు వర్తమానమైయున్నది. ప్రభువు చిత్తమైతే, దాదాపు నలభై నిమిషాలు ఉంటుంది. ఇప్పుడు మనము పరిశుద్ధ మత్తయి సువార్తలో నుండి చదువుదాము, 28వ అధ్యాయము నుండి, ప్రారంభించుదాము.

*విశ్రాంతిదినము గడచిపోయిన తరువాత, ఆదివారమున తెల్లవారడం మొదలైనప్పుడు, మగ్దలేనే మరియయు వేరొక మరియయు సమాధిని చూడవచ్చిరి.*

*మరియు, ఇదిగో, మహా భూకంపము కలిగెను: ఏలయనగా ఇదిగో ప్రభువు దూత పరలోకమునుండి దిగివచ్చి, ద్వారమునుండి రాయి దొర్లించి, దాని మీద కూర్చుండెను.*

*అతని స్వరూపము మెరుపువలె నుండెను, అతని వస్త్రము హిమమంత తెల్లగా ఉండెను:*

*మరియు అతనికి భయపడుటవలన ఆ కదిలేవారు...కావాలివారు (నన్ను మన్నించండి) వణికి, చచ్చినవారివలె నుండిరి.*

*మరియు దూత ఆ స్త్రీలతో ఇట్లనెను, మీరు భయపడకుడి: సిలువవేయబడిన యేసును మీరు వెదకుచున్నారని నాకు తెలియును.*

*ఆయన ఇక్కడ లేడు: తాను చెప్పినట్టే, ఆయన లేచియున్నాడు. రండి మరియు ప్రభువు పండుకొనిన స్థలము చూడుడి.*

*మరియు త్వరగా వెళ్ళి, ఆయన మృతులలో నుండి లేచియున్నాడని: ఆయన శిష్యులకు తెలియజేయుడి: మరియు, ఇదిగో, ఆయన గలిలయలోనికి మీకు ముందుగా వెళ్ళుచున్నాడు; అక్కడ మీరు ఆయనను చూతురు: ఇదిగో, మీతో చెప్పితిని.*

*వారు భయముతోను మహా ఆనందముతోను సమాధియొద్ద నుండి త్వరగా బయలుదేరి; పరుగెత్తుచూ వెళ్ళి మరియు ఆయన శిష్యులకు ఆ వర్తమానము తెలియజేయుటకు వెళ్ళిరి.*

*మరియు వారు ఆయన శిష్యులతో చెప్పుటకు వెళ్ళుచుండగా, ఇదిగో, యేసు వారిని ఎదుర్కొని, సంతోషించుడి, అని చెప్పెను. వారు ఆయన యొద్దకు వచ్చి ఆయన పాదములు పట్టుకొని, మరియు ఆయనను* ఆరాధించిరి.

*యేసు, భయపడకుడి: మీరు వెళ్ళి నా సహోదరులు గలిలయకు వెళ్ళవలెననియు, వారక్కడ నన్ను చూతురనియు వారికి తెలుపుడనెను.*

24 మరియు ప్రకటన, 1వ అధ్యాయము, 17 మరియు 18వ వచనములు.

*నేనాయనను చూడగానే, చచ్చినవానివలె ఆయన పాదముల యొద్ద పడితిని. ఆయన తన కుడిచేతిని నా మీద ఉంచి, నాతో ఇట్లనెను, భయపడకుము; నేను మొదటివాడను కడపటివాడను:*

*జీవించువాడను, మృతుడనైతిని; గాని, ఇదిగో, యుగయుగములు సజీవుడనైయున్నాను, ఆమేన్; మరియు మరణము యొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపుచెవులు నా స్వాధీనములో ఉన్నవి.*

25 మరియు రోమా పత్రికలో, 8వ అధ్యాయము, మరియు 11వ వచనం నుండి ప్రారంభించుదాము.

*అయితే మృతులలో నుండి యేసును లేపినవాని ఆత్మ మీలో నివసించినట్లైతే, మృతులలో నుండి క్రీస్తును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములను కూడ మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపజేయును.*

26 ఇప్పుడు చదవబడిన ఈ వాక్యములకు ప్రభువైన యేసు తన ఆశీర్వాదములను జతచేస్తాడని నేను నమ్ముతున్నాను. ఈస్టరును చూస్తుండగా, నేను దానిని నా హృదయములో, సంవత్సరములోని అత్యంత గొప్ప కూటముగా, లేదా అత్యంత గొప్ప సంఘటనగా ముద్రించుకున్నాను.

27 ఒక క్షణం నన్ను మన్నించమని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. అక్కడున్న మీకు అది బిగ్గరగా వినిపిస్తుందా, ఒక విధంగా చాలా పెద్దగా వినిపిస్తుందా? అది బాగానే ఉందా? ఆ విధంగా మీకు మంచిగానే వినిపిస్తున్నదా? ఓ! మీకు వినబడటంలేదు. ఇలా పర్వాలేదా, సరిగ్గా ఆ విధంగా పర్వాలేదా? నాకు మరీ అంత దగ్గరగా నిలబడాలని లేదు.

28 ఇప్పుడు, నేను దీనిని ఎందుకు చెప్తున్నానంటే, కారణమేమిటంటే, ఈస్టరునాడు, ఆయన బైబిలు ఏమి చెప్పిందో దానిని ఋజువు చేసాడు. ఆయన మృతులలో నుండి లేచినప్పుడు ఆయన చేయవలెనని ఆయన గురించి వ్రాయబడిన లేఖనమంతటినీ, ఆయనయొక్క మెస్సీయత్వమును ఆయన ముద్రించాడు, అదే ఈస్టరు ముద్రయైయున్నది. ఈనాడు అటువంటివాటిని మనం ఎంతగానో కలిగియున్నాము, ఈస్టరు ముద్ర స్టిక్కర్లను కొనడం గురించి, మనము మాట్లాడుతుంటాము. మంచిది, ఈ ఉదయం నేను: ఈస్టరు ముద్ర పై మాట్లాడగోరుతున్నాను. మనము మన డబ్బుతో కొనేవాటికంటే ఇది ఒక భిన్నమైన ముద్రయైయున్నది, అవేమో ఉత్తరాల మీద ముద్రగా అంటిస్తారు, క్షయవ్యాధి సంస్థ లేదా వారు దానిని ఏమని పిలుస్తారో దానికి సంబంధించినవని నేను అనుకుంటున్నాను. ఈ ముద్ర కొంచెం భిన్నమైన ముద్ర అని నేను—నేను అనుకుంటున్నాను. మరియు దేవుని పిల్లలమని చెప్పుకునే క్రైస్తవులమైన మనకు ఈస్టరు సంవత్సరములోని గొప్ప దినమైయుండగా, నేను దానిలోనికి చొచ్చుకొని వెళ్ళుటకు ప్రయత్నించి మరియు క్రీస్తు మన కొరకు చేసిన ఈ గొప్ప కార్యముతో మనము ఏ విధంగా సంబంధము కలిగియుండాలో చూడగోరుతున్నాను.

29 ఆయనయొక్క రాకడకు, అనేక వందల సంవత్సరాల క్రితమే దేవునియొక్క వాక్యము, ఆయన సిలువవేయబడటం గురించి, మరియు ఆయనయొక్క మరణము గురించి, మరియు ఆయనయొక్క శ్రమల గురించి, మరియు

ఆయనయొక్క పునరుత్థానము గురించి కూడా పలికినది. బహుశా, వచ్చే వారం, మనము మన—మన రేడియో కార్యక్రమాలను వినుచుండగా; మరి మన సంఘములలో, మన సంఘకాపరులతో, మరియు మొదలగువారితో, ఈ రాబోవుచున్న వారంలో, మనకు వీటిపై కూడికలు జరుగుతూ ఉంటాయి.

30 అయితే అన్ని రోజులలోకల్లా మరియు యేసు చేసిన కార్యములన్నిటిలోకల్లా, మరి దేవుని వాక్యమునకు ఆయన ఇచ్చిన నిర్ధారణంతటినీ నిశ్చయంగా ప్రశంసిస్తున్నాను మరియు దానిని నెరవేర్చడానికి ఆయన చేసినదానంతటినీ: అనగా రోగులను స్వస్థపరచడం, మృతులను లేపడం, దయ్యములను వెళ్ళగొట్టడం, బీదలకు సువార్త ప్రకటించడం, మరియు ఆయన వచ్చినప్పుడు ఆయన చేస్తాడని దేవుడు చెప్పిన ప్రతీ మాటను నెరవేర్చడాన్ని అభినందిస్తున్నాను; మరియు పిదప పాపమునకు ప్రాయశ్చిత్తముగా ఉండటానికి, మన పాపముల నిమిత్తము, సిలువలో, శ్రమను అనుభవించాడు, మరి ఆయన తప్ప దానిని మరెవ్వరూ చేయలేరు. అయితే వాటన్నిటికి పైగా, ఈస్టరు ఆ సమస్త కార్యమును ముద్రించినదని నేను అనుకుంటున్నాను.

31 ఎందుకనగా, ఆయనకు ముందుగా ప్రవచించిన ప్రవక్తలు, భూమి మీద ఉన్నారు. రోగులను స్వస్థపరచి, మృతులను కూడా లేపి, మరియు యేసు చేసిన అవే సూచనలను చేసినట్టి ప్రవక్తలు, ఇదివరకు భూమి మీద ఉన్నారు.

32 కానీ ఈస్టరు దానిని ఋజువు చేసినది. నిజమైన విశ్వాసికి, అది దేవునియొక్క వాక్యమును ఎప్పటికీ ముద్రించినది. ఆ పావనమైన ఉదయవేళ, చీకటిఛాయలన్నీ మరియు సందేహాలన్నీ కూల్చివేయబడినవి. ఆ దినమునకు ముందువరకును మానవుడు, మతభక్తిగల ప్రజలు కూడా, ఒక ఖైదీ గృహములో వలె, బంధించబడియున్నారు, ఎందుకంటే వారు...గంభీరమైన మత ఉద్యమాలను, మరియు పరిశుద్ధాత్మయొక్క కదలికలను, మరియు మొదలగువాటిని చూశారు. కానీ ఒక మానవుడు చనిపోయినప్పుడు మాత్రం, అది ఇక అయిపోయింది అన్నట్లుగా అగుపించింది. అయితే ఈయన వచ్చి, "నా ప్రాణమును పెట్టుటకు నాకు అధికారము కలదు; దానిని తిరిగి తీసుకొనుటకు నాకు అధికారము కలదు," అని చెప్పి, మరియు పిదప వెళ్ళి తాను చెప్పినదానిని ఋజువు చేసినప్పుడు, నాకైతే, అదియే—అదియే దానికి ముద్రయైయున్నది, ఒక విషయం చెప్పబడి మరియు పిదప అది ఋజువు చేయబడినప్పుడైయున్నది.

33 ఒక మనిషి చెప్పినట్లైతే, ఎలాగంటే కొలంబస్, భూమి గుండ్రంగా ఉన్నదని నమ్మాడు, మరియు మనకు చెప్పబడిన విధంగా, అతడు ఆ ఓడలను, అవి ఏ విధంగా వస్తున్నాయనేది గమనించాడు, మరియు అతనికి ఓడ కంటేముందు ఓడ స్తంభము కనబడింది. మరియు అది అతనికి భూమి గుండ్రంగా ఉన్నదని ఋజువు చేసినది. ఆ దినమున ప్రజలు దానిని నమ్మలేదు, కానీ అతడు దర్శనముగల ఒక వ్యక్తియైయున్నాడు. అతడు దేని గురించి దర్శనమును కలిగియున్నాడో, అది సత్యమని ఋజువు చేయడానికి అతడు పూనుకున్నాడు.

34 మరియు దేవుడు, ఆయనయొక్క వాక్యము సత్యమని ఋజువు చేయడానికి నిర్ణయించుకున్నాడు. కాబట్టి ఆయన...దానిని చేయగలిగే వ్యక్తి ఒకే ఒక్కడు ఉన్నాడు, మరి ఆయనే యేసుయైయున్నాడు. మరియు ఆయన వచ్చి అది సత్యమని ఋజువు చేశాడు. అది దానిని ముద్రించినది. మరియు అది

అంధకార ముద్రలన్నిటినీ బ్రద్దలుచేసినది, మరియు ఇతర మతాల మూఢ విశ్వాసములను, మరియు మొదలగువాటన్నిటినీ పటాపంచలు చేసినది, వాటిలో గొప్ప వ్యక్తులు లేచి మరియు గొప్ప, అద్భుతమైన విషయాలను చెప్పారు; అయితే వారందరు, ప్రతీ ఒక్కరు, సమాధిలో ఉన్నారు. కానీ మన క్రైస్తవ మతమొక్కటి మాత్రమే ఖాళీ సమాధిని కలిగియున్నది. మరియు నాకైతే అది, ఆయన మృతులకును మరియు సజీవులకును దేవుడైయున్నాడని, ఆయన మృతులను, తిరిగి జీవమునకు లేపగలడని ఋజువు చేస్తున్నది. మరియు నేను...ఈ పురిగొల్పే శక్తి, ఆయనయొక్క పురిగొల్పే ఆత్మ, మృతులను తిరిగి జీవమునకు పురిగొల్పగలిగేవాడు ఆయనే అని, సంవత్సరములన్నిటి గుండా ఋజువు చేసినది.

35 ఆయన కలిగియున్న ఈ గొప్ప జయించే శక్తిని, ఆయనయొక్క వాగ్దానము ద్వారా ఆయన ఋజువు చేసినప్పుడు, ఈస్టరునాడు ఆయన మరణమును, సమాధిని, మరియు పాతాళమును జయించగలడని ఆయన ఋజువు చేశాడు. "మృతుడనై, మరియు తిరిగి జీవించుచున్నవాడను, మరియు నిరంతరము సజీవుడనైయున్నవాడను నేనే; మరియు మరణముయొక్కయు, పాతాళముయొక్కయు, మరియు సమాధియొక్కయు తాళపుచెవులను కలిగియున్నాను." ఎవరైనా అనడానికి అది అసలు ఎటువంటి ఒక—ఒక మాట కదా! మరియు ఆయన దానిని చెప్పడం మాత్రమే కాదు గాని, ఆయన దేనిని కలిగియున్నాడని చెప్పాడో ఆయన—ఆయన దానిని కలిగియున్నాడని ఇదివరకే ఋజువు చేశాడు.

36 మరియు ఈ బైబిలును నమ్ముతున్న క్రైస్తవులుగా, మనము ఏమి మాట్లాడుతున్నామో దానిని మనము ఋజువు చేయగల దినమును, దేవుడు త్వరగా తీసుకురావాలని, నేను అనుకుంటున్నాను. చూశారా? అదియే, కొద్దిసేపటి క్రితం చెప్పినట్లు, ఆ సహోదరి చెప్పినట్లు, "భూమికి ఉప్పుగా" చేస్తుంది. అది నిజం. లోకము ఈ ఉప్పు కొరకు వెదకుచున్నది. మరియు ఆ వాక్యము ఈనాడు జీవిస్తున్నదనే విషయాన్ని మన జీవితములు నిర్ధారిస్తున్నాయని, మన జీవితాల ద్వారా, మరియు బైబిలు ద్వారా మనం ఋజువు చేయగలిగితే, మరి అటువంటి దినము కొరకే మనము ఎదురుచూస్తున్నాము.

37 ఆ వాక్యము..."ఈ ఆత్మ," అక్కడ రోమా 8:11 ఇట్లు చెప్పినది, "యేసుక్రీస్తును లేపినటువంటి ఈ ఆత్మ మీలో ఉన్నట్లైతే, అది మర్త్యమైన మీ శరీరములను కూడా పురిగొల్పుతుంది." ఆయన విమోచకుడైన యెహోవా అని మరియు మరణం మీదను, పాతాళము మీదను మరియు సమాధి మీదను అధికారము కలిగియున్నాడని, ఆయన, మనకు ఋజువు చేయడం మాత్రమే కాదు గాని, ఆయన అదే ఆత్మనొద్దకు మనకు కూడా మార్గమును కలుగజేశాడు, తద్వారా ఆ ఆత్మ ద్వారా మనము కూడా పురిగొల్పబడ్డామనే నిశ్చయతను మనము కలిగియుండుటకైయున్నది. ఏలయనగా మృతులలో నుండి యేసును లేపిన ఆత్మ మీ శరీరములో నివసించుచున్నది గనుక, మర్త్యమైన మీ శరీరమును కూడా అది పురిగొల్పుతుంది. ఇప్పుడు, పురిగొల్పుట అనే పదమునకు "మరణము తర్వాత జీవింపజేయబడుట," అని అర్థము. ఒకటి మరణించిన తర్వాత, అప్పుడది పురిగొల్పబడవలసియుంటుంది.

38 అప్పటివరకు, అనేక కాలములు లోకము సందేహములో మూసివేయబడియున్నది. ఇది ఋజువు చేయబడినది, దీని గురించి చర్చించబడటం మాత్రమే కాదు గాని, ఇది ఋజువు చేయబడినది. నేను ఏమనుకుంటానంటే విలువైనది ఏదైనా. . .

39 యేసు చెప్పినట్లుగా ఉన్నది, "కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులకు బోధించుడి; మరియు దేవునియొక్క శక్తిని వారికి కనబరచుట ద్వారా, వారికి ఋజువు చేయుడి. నమ్మినవారిని ఈ సూచకక్రియలు వెంబడిస్తాయి." ప్రమాణం చేసి మరియు నమ్ముతున్నామని చెప్పేవారి విషయంలో, ఆయన మనకు ఒక ఖచ్చితమైన అవగాహనను ఇచ్చాడు, అదేమిటంటే, "నమ్మినవారిని ఈ సూచకక్రియలు వెంబడిస్తాయి." అది వారి సాక్ష్యమునకు ఋజువుగా ఉంటుంది. ఇప్పుడు, మనము నమ్ముతున్నామని మనం చెప్పవచ్చు. కానీ మనపై ఉంటుందని ఆయన చెప్పినట్టి ఋజువు చేయబడిన గురుతును మనము కలిగియుండేంతవరకు, మనం కేవలం విశ్వాసులమని చెప్పుకుంటున్నామే గాని, ఆ లక్షణాలను *కలిగియున్న* విశ్వాసులము కాదు.

40 ఏలయనగా, గుర్తుంచుకోండి. . .కొన్ని రోజుల క్రితం, నేను టుసాన్ లో KAIR ఛానెల్ లో ఒక—ఒక రేడియో కార్యక్రమాన్ని వింటున్నాను. మరియు ఈ సేవకుడు, "పెంతెకొస్తు మతము వట్టి మోసము తప్ప మరేమీ కాదు. అక్కడ. . . దానిని వినవద్దు. అది స్థిరమైనది కాదు" అంటూ, మనకు వ్యతిరేక పక్షమును తీసుకున్నాడు. మరియు, "ఏ వ్యక్తియైనా భాషలలో మాట్లాడితే, మరియు ప్రార్థన ద్వారా, ఈ కార్యములను, రోగులను స్వస్థపరచడం, మరియు మొదలగువాటిని చేస్తున్నాడని చెప్తే, దానిని విడిచి దూరంగా వెళ్ళవలసియున్నది. మరియు ఆ నిస్సహాయులైన ప్రజల కొరకు ప్రార్థించవలసియున్నది, ఎందుకనగా, వారిలో ఏదో సరిగ్గా లేదు అనే ఒక—ఒక భ్రమలో వారున్నారు," అని అన్నాడు. ఓ, నేను కేవలం కొద్దిసేపు ఆ సహోదరునితో మాట్లాడగలిగితే బాగుండునని నేను ఎంతగా ఆశించానో! మరియు అతడు. . ."అది, పెంతెకొస్తు దినమున అపొస్తలుల కొరకు మాత్రమే ఇవ్వబడినది, మరియు ఇక అంత మాత్రమే" అని చెప్పాడు.

41 దానికి ముప్పై సంవత్సరాల తర్వాత, పౌలు సంఘములో ఈ వరములను అభిషేకించడాన్ని, నేను కనుగొన్నాను. మొదటి కొరింథీ 15 లో, ఇట్లు కనుగొన్నాను, "ఆయన సంఘములో భాషలలో మాట్లాడే వరమును, అద్భుతములు చేసే వరమును నియమించాడు. మరియు ఈ ఇతర వరములన్నీ సంఘములో నియమించబడ్డాయి."

42 యేసు ఇట్లు చెప్పాడు. "మీరు సర్వలోకమునకు వెళ్ళి మరియు సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి." ఎంత దూరం? "సర్వలోకమునకు." ఎవరికి? "సర్వసృష్టికి." వారు ఇంకనూ దానిని పొందలేదు. "మరియు నమ్మినవారిని ఈ సూచకక్రియలు వెంబడిస్తాయి." ఎంత దూరము వరకు? "సర్వలోకమునకు" ఎవరికి? "సర్వసృష్టికి. సర్వలోకమునకు, మరియు సర్వసృష్టి యొద్దకు ఈ సూచకక్రియలు వారిని వెంబడిస్తాయి. ఈ సూచకక్రియలు వారిని వెంబడిస్తాయి: నా నామమున వారు దయ్యములను వెళ్ళగొట్టుదురు; క్రొత్త భాషలు మాట్లాడుదురు; వారు మరణకరమైనదేది త్రాగినను, లేదా పామును ఎత్తి పట్టుకున్ననూ, లేదా మరణకరమైనదానిని త్రాగినను, అది వారికి హాని

చేయదు; వారు రోగుల మీద తమ చేతులనుంచెదరు, మరియు వారు స్వస్థత నొందుదురు." అది సంఘమునకు ఆయనయొక్క చివరి ఆజ్ఞయైయున్నది, మార్కు 16వ అధ్యాయము.

43 ముప్పై సంవత్సరాల తర్వాత, ఈ వరములను పౌలు సంఘములో అభిషేకిస్తున్నాడు. మరియు గలతీ 1: 8 లో, ఇట్లన్నాడు, "మీరు ఇదివరకే అంగీకరించిన ఈ సువార్త గాక మరియొక సువార్తను పరలోకము నుండి దిగివచ్చిన దేవదూత ప్రకటించినా గాని," చూడండి, ఇదివరకే ప్రకటించబడినది కానట్లైతే, "అతడు శాపగ్రస్తుడవును గాక." పెంతెకొస్తనేది ఒక ముగింపు లేకుండా ప్రారంభమైనదని నేను నమ్ముతున్నాను. అది అన్ని సమయాలలో, అన్ని స్థలములకు, సర్వసృష్టికి వెళ్ళవలసియున్నదని, పెంతెకొస్తు ఎల్లప్పుడూ నిలిచియుండవలసియున్నదని నేను నెమ్ముతున్నాను. పెంతెకొస్తు ఆశీర్వాదములు ప్రజలపై ఉండవలసియున్నవి.

44 మరియు ఇప్పుడు, ఈ పెంతెకొస్తు ఆశీర్వాదము ఏమిటి? అది పునరుత్థానముయొక్క నిర్ధారణైయున్నది. సువార్త అంటేనే "మంచి వార్త" అనే అర్థమును కలిగియుండటంలో ఎటువంటి ఆశ్చర్యము లేదు. దేనిని గూర్చిన మంచి వార్త? ఆయన మృతులలో నుండి లేచాడు. "మరియు నేను జీవించుచున్నాను గనుక, మీరును జీవింతురు." ఒకప్పుడు మీరు పాపములోను అతిక్రమములోను చచ్చినవారైయుండగా, యేసును మృతులలోనుండి లేపిన ఆ ఆత్మ ద్వారా, దేవుడు మనల్ని ఆయనతో కూడ పురిగొల్పినాడు. మరియు ఇప్పుడు మనము ఆయనతో కూడ పరలోకపు స్థలములలో కూర్చొని, ఆయనతో సహవాసము చేస్తూ, ఆయనతో మాట్లాడుతున్నాము. అది సత్యమని నమ్మే ప్రజలకు, ఆ గాధను చెప్పడం ఎంత ఆనందకరము కదా!

45 ఈనాడు, నేను ఆశ్చర్యపోతున్నాను. జరుగుతున్నది అదేయైయున్నది. మనము ప్రజలను నిజంగా దేవుని యొద్దకు తీసుకువస్తున్నామా, లేదా మనం వారిని కేవలం సంఘమునొద్దకు తీసుకువస్తున్నామా? ఎక్కడైతే ఈ పురిగొల్పే శక్తి ఉన్నదో, అట్టి క్రీస్తునొద్దకు మనం వారిని తీసుకురావలసియున్నాము. సంఘానికి వెళ్ళడం మంచిదే. నిశ్చయంగా. అయితే మనం వెళ్ళేది అంతవరకేయైతే, అది సరిపోదు. మీరు సంఘానికి వచ్చినట్లైతే, అది మంచిదే; అయితే సంఘము నుండి, క్రీస్తునొద్దకు వెళ్ళండి, ఎందుకంటే మనం తప్పకుండా ఈ పురిగొల్పే శక్తిని పొందుకోవలసియున్నాము, మనము గనుక ఆ సాధారణ పునరుత్థానములో ఉండాలని ఎన్నడైనా ఆశించినట్లైతే దానిని పొందుకోవలసియున్నాము, ఎందుకనగా మనల్ని మృతులలోనుండి లేపేది అదొక్కటేయైయున్నది. "ఏలయనగా యేసును మృతులలోనుండి లేపిన ఈ ఆత్మ మీలో నివసించినట్లైతే, మర్త్యమైన మీ శరీరములను కూడా, అది పురిగొల్పుతుంది, జీవములోనికి తెస్తుంది." మనకు ఎటువంటి ఒక వాగ్దానము కదా!

46 ఇప్పుడు గమనించండి. ఈ పునరుత్థానములోని ముఖ్యమైన విషయమే యేసు మృతులలోనుండి లేచాడని చెప్పడం, మరియు చూపించడం మరియు దానిని ఋజువు చేయడమైయున్నది. ఆయన మృతుడు కాదు. ఆయన సజీవుడైయున్నాడు. ఆయన ఇక్కడ జీవిస్తున్నాడు. ఆయన మనలో ఉన్నాడు. "నేను మీతోను, మీలోను ఉంటాను. కొంతకాలమైన తర్వాత లోకము నన్ను

మరి ఎన్నడును చూడదు. అయినను, మీరు నన్ను చూస్తారు, ఏలయనగా నేను మీతోను, మీలోను, యుగసమాప్తి వరకు ఉంటాను."

47 ఇప్పుడు, క్రైస్తవులుగా, మనమందరము ఆయన సజీవుడైయున్నాడని చెప్తాము, లేదా ఆయనయొక్క ఆత్మ ద్వారా, మనము జీవము నుండి-‌‌--మరణము నుండి జీవములోనికి పురిగొల్పబడ్డామని చెప్తాము. మరియు మనము గనుక పురిగొల్పబడనట్లైతే, అప్పుడు మనము జీవింపజేయబడలేదు.

48 ఇప్పుడు ప్రభువు చిత్తమైతే, మనము ఈ అంశములోనికి వెళ్ళబోతున్నాము, మరియు కొన్ని నిమిషాలు దానిని బోధించబోతున్నాము, అదేమిటంటే: మనము పురిగొల్పబడ్డామా, మరియు ఇది సత్యమని మనము నిశ్చయత కలిగియుండగలమా?

49 ఇప్పుడు, ఇది మీ స్వంత జీవితమైయున్నది, ఇది నా జీవితమైయున్నది. అక్కడే---ఇది గనుక, నేను చెప్పబోయేది గనుక సత్యము కానట్లైతే, అప్పుడు నేను ప్రపంచములోని అత్యంత బుద్ధిహీనులలో ఒకడినన్నట్లే. అసలు విలువే లేని ఒకదాని కొరకు నేను నా జీవితమునిచ్చినట్లు అవుతుంది, మరియు మీరు కూడా అలాగే ఇచ్చినట్లవుతుంది. కానీ అది సత్యమైనట్లైతే, అప్పుడు నేను ఏమైయున్నానో దానంతటినీ నేను దానికి ఇవ్వవలసియున్నాను. మనం దేనికొరకు నిలబడుతున్నామో, ఆ కారణము కొరకు, నేను ఏమైయుండగలనో దానంతటినీ నేను ఇవ్వవలసియున్నాను. మరియు మనకున్న ఆతృతను మనం కోల్పోకూడదని నేను అనుకుంటున్నాను.

50 మరియు ఈస్టరు సమీపించడాన్ని మనం చూస్తుండగా, ఆ విషయము, దేవుని దృష్టిలో, ఎప్పటికీ ముద్రించబడినది ఆ రోజునేయని నేను——నేను ఎరిగియుండగా, అది నా అంతరంగములో అసలు దేనినో చేస్తుంది.

51 ఆయనను సమాధిలోనుండి లేపిన అదే ఆత్మ, మనలో నివసిస్తున్నదని, ఇప్పుడు మనం కనుగొంటాము. ఇప్పుడు, అది ఎలా జరుగగలదు? దేవుడిని, యేసుని, మృతులలో నుండి లేపిన అదే ఆత్మ, మనలో నివసిస్తున్నది.

52 ఇప్పుడు, ఇప్పుడు, పురిగొల్పేది ఆత్మయైయున్నది. పురిగొల్పేది వాక్యము కాదు. వాక్యమును పురిగొల్పేది, లేదా వాక్యమునకు జీవమునిచ్చేది, ఎగరడానికి దానికి రెక్కలను ఇచ్చేది, దానికి మార్గమును కలుగజేసేది ఆత్మయైయున్నది. దానిని చేసేది ఆత్మయైయున్నది.

53 ఇప్పుడు, గోధుమ, ఒంటిగా, కేవలం ఒక గోధుమయైయున్నది; కానీ పురిగొల్పే జీవము దానిలోకి, ఆ గోధుమలోకి వచ్చినప్పుడు, అప్పుడు అది దానికి జీవమును ఇస్తుంది. మరియు ఒకప్పుడు చచ్చినవారమైయున్న మనము, దేవుని పోలికలో చేయబడి, మరైనను పాపములోను అతిక్రమములోను చచ్చియుండగా, మీ మర్త్యమైన శరీరములలోనికి ఈ పుర్గొల్పే శక్తిని పంపించడానికి దేవుడు ఏదో ఒక మార్గమును కలిగియున్నాడు. నేను మీ శరీరము గురించి మాట్లాడుతున్నాను.

54 ఇప్పుడు, యేసు వాక్యమైయున్నాడు. మీరు దానిని నమ్ముతున్నారు, అవును కదా? "ఆదియందు---" పరిశుద్ధ యోహాను 1, "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, మరియు వాక్యము దేవుడైయుండెను. మరియు ఆ వాక్యము శరీరధారియై మన మధ్య నివసించెను."

55 ఇప్పుడు, వాగ్దానం చేయబడిన మెస్సీయాగా, ఆయన చేస్తాడని ప్రవచింపబడిన ప్రతీ వాక్యమును ఆయన పురిగొల్పాడు, రోగులను స్వస్థపరచడాన్ని, మరియు తాను ఏ విధంగా కన్యక ద్వారా జన్మిస్తాడనేది, దానంతటినీ, జరిగించాడు. అది సత్యము. ఆయన ఇక్కడ భూమి మీద ప్రత్యక్షపరచబడిన వాక్యమైయున్నాడు, అయితే ఆయన కేవలం ఒక మనిషిగా దీనిని చేయలేడు. ఆయనకు ఈ వాగ్దానాలను పురిగొల్పడానికి, ఆయనలో నివసిస్తున్న, దేవునియొక్క ఆత్మ అవసరమైనది. ఇప్పుడు మనం దీనిని స్పష్టంగా గ్రహించాలని నేను కోరుతున్నాను. యేసు, స్వయంగా తానే, ఒక మానవుడిగా, ఆ శరీరముగా ఉన్నాడు, అయితే దానికి ఆయనలో ఉన్న ఆత్మ అవసరమైనది, ఆ ఆత్మ. "క్రియలు చేసేది నేను కాదు. అది నాయందు నివసిస్తున్న నా తండ్రియైయున్నాడు. క్రియలు చేసేది ఆయనేయైయున్నాడు." చూశారా? యేసు స్వయంగా తానే వాక్యమైయున్నాడు, ఎందుకనగా ఆయన...దేవుడు ముందు...

56 ఒక గుంపు ఎదుట వాడటానికి, ఇది ఒక మంచి మాట కాదు, మరియు మీరు దానిని సరిగ్గా అర్థం చేసుకుంటారని నేను ఆశపడుతున్నాను. అయితే ఆయన దేవునియొక్క ముందుజ్ఞానము ద్వారా ముందుగా నిర్ణయించబడ్డాడు, ఆయన ఒక విమోచకుణ్ణి పంపుతాడన్నది, దేవుని ప్రణాళికయైయున్నది, మరియు ఆయనయొక్క స్వంత కుమారుడు మాత్రమే ఈ విమోచకుడైయుండగలడు. కాబట్టి, యేసు ఇక్కడ ఉంటాడన్నది, ఆ ముందు ఏదెను తోటనుండే, అది దేవునియొక్క వాగ్దానమైయున్నది. ఇదిగో ఆయన ఇక్కడికి వచ్చాడు, కన్యక ద్వారా జన్మించిన ఒక మానవుడిగా ఉన్నాడు, కానీ ఆ వాక్యమును ఆయనకు పురిగొల్పడానికి దేవునియొక్క ఆత్మ అవసరమైనది. మరియు ఆయన పురిగొల్పబడిన వాక్యమైయున్నాడు, ఆ ఘడియకు పురిగొల్పబడిన వాక్యమైయున్నాడు. మనము ఒక విమోచకుడిని కలిగియుండవలసిన సమయము వచ్చినది. ధర్మశాస్త్రము విఫలమైంది. ఇతరమైనవి విఫలమైపోయాయి. ఇప్పుడు, ఒక విమోచకుడు అవసరమైనది, మరియు ఆయనే వాగ్దానము చేయబడిన విమోచకుడైయున్నాడు. దేవునియొక్క వాక్యముచేత ఆయన పురిగొల్పబడ్డాడు.

57 మరియు ఇప్పుడు ఆ కాలములో విమోచకుడైయుండటానికి ఆయనపై ఉన్న అదే ఆత్మ, మరి ఇప్పుడు ఈ అంత్య దినములలో ఏమి జరుగుతుంది అనే వాగ్దానమును, మనము అంగీకరించియుండగా; మీరు గనుక ఆ వాక్యములో భాగమైనట్లైతే, మీరు ఆయనతో కూడా విమోచింపబడ్డారు, ఎందుకనగా క్రీస్తులో నివసించిన అదే ఆత్మ మీలో నివసిస్తూ, మీ జీవితమును ఈ కాలమునకు పురిగొల్పుతున్నది. మరియు ఇంకా అది, అంత్యకాలములో కూడా, మీ మర్త్యమైన శరీరములను పురిగొల్పుతుంది, వాటిని పునరుద్ధరిస్తుంది, మరలా వాటిని పైకి లేపుతుంది. దానివైపు మనము చూసినప్పుడు అది చీకటియంతటినీ తీసివేస్తుంది. మరియు అది—మరియు అది సత్యమైయున్నది. చూశారా?

58 రోమీయులకు వ్రాసినదానిలో ఇక్కడ, పౌలు దానిని మనకు నిరూపించాడు. చూశారా? "యేసును మృతులలో నుండి లేపిన ఆత్మ, మీలో నివసించినట్లైతే, మర్త్యమైన మీ శరీరములను కూడా అది పురిగొల్పుతుంది." నిజమైన

విశ్వాసిని నిత్యజీవమునకు పురిగొల్పినది, ఆయనను పైకి లేపినటువంటి అదే ఆత్మయైయున్నది. యేసును మృతులలో నుండి లేపిన ఆత్మ విశ్వాసిలో నివసించి, విశ్వాసిని నిత్యజీవమునకు పురిగొల్పుతుంది.

59 ఒకే ఒక్క జీవము, ఒకే ఒక్క నిత్యమైన ఆత్మ, ఒకే ఒక్క నిత్యజీవము ఉన్నది, మరియు అది దేవుడేయైయున్నాడు. దేవుడు, ఒక్కడు మాత్రమే, నిత్యుడైయున్నాడు. మరియు పిదప మనము, ఆయనయొక్క పిల్లలమైయుండి, ఆయనలో భాగమైయున్నాము, అనగా, ఆయన ఆలోచనయొక్క గుణలక్షణములైయున్నాము. మరియు ఒక తలంపు వ్యక్తపరచబడి ఒక మాటయౌతుంది. అలాగైతే, ఈ నిత్యజీవమును కలిగియుండి, ఇక్కడున్న ప్రతీ వ్యక్తి, జగత్తుపునాది వేయబడకముందే, దేవుని ఆలోచనలో ఉన్నారు. అది ఆ విధంగా మాత్రమే అయ్యుండగలదు, ఎందుకనగా మీరు ఒక గుణలక్షణమైయున్నారు. అనగా ఒక ఆలోచనయొక్క వ్యక్తీకరణ, ఒక వాక్యముగా మారి; మరియు ఆ వాక్యము జీవమును పొందుకున్నది, మరియు అది నిత్యమైనదైయున్నది. ఆ కారణముచేతనే మనము నిత్యజీవమును కలిగియున్నాము. ఆ గొప్ప దేవుని కుమారుడు, ఆ విమోచకుడు దానిని కలిగియున్న పద్ధతిలోనే, అదే ఆత్మ ద్వారా, దేవునియొక్క అదే ముందుజ్ఞానము ద్వారా, మనము దేవుని కుమారులము కుమార్తెలమవుతాము.

60 యేసు ఇక్కడున్నప్పుడు భూమి మీద దానిని స్వీకరించని లక్షల కొలది మందిని చూడండి. అయితే రానున్న ఆ గొప్ప పునరుత్థాన ఉదయములో, ఆ గొప్ప ఈస్టరులో మనము కూడా కలుపబడి యున్నామనుటకు, మనము సూటియైన సాక్ష్యాధారమును మరియు బైబిలు ఋజువులను కలిగియున్నామని ఎరుగుటకు, ఈ ఉదయం మనమెంత కృతజ్ఞతకలిగి ఉండవలసియున్నాము కదా! సరిగ్గా ఇప్పుడే మన మర్త్యమైన శరీరములలో, మనము దానియొక్క సంచకరవును కలిగియున్నాము. తన స్వంతవారిపై హక్కుపొందడానికి పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు, అవును, ముందుగా నిర్ణయించబడినవారు, మొదట పురిగొల్పబడతారు.

61 ఇప్పుడు, ఒక గొప్ప మాట ఉన్నది, మరియు సేవకులైన నా సహోదరులు దీనిని అర్థం చేసుకోడానికి ప్రయతించాలని నేను ఆశపడుతున్నాను. చూశారా? ఆదియందు, దేవుడు, ఆ గొప్ప ఆత్మ, ఆయన అప్పుడు అసలు "దేవుడిగా" కూడా లేడు. ఆయన నిత్యుడైయున్నాడు. దేవుడు అనగా "ఆరాధనకు పాత్రుడు." ఆయనను ఆరాధించడానికి ఆయన దేనిని కలిగిలేడు. ఎటువంటి——ఎటువంటి దేవదూతలు లేరు, ఏదియు లేదు. దేవుడు ఒక్కడు మాత్రమే ఉన్నాడు, ఆయన మాత్రమే, నిత్యుడైయున్నాడు. అయితే, దేవుడైయుండటానికి, ఆయనను ఆరాధించేది ఏదో ఒకటి ఉండవలసియున్నది, కావున తనను ఆరాధించడానికి, ఆయన దేవదూతలను, మరియు జీవులను, మరియు కెరూబులను, సృష్టించాడు. ఆయనయొక్క మహోన్నతమైన ప్రణాళిక విప్పబడటం మొదలైనది.

62 అయితే గుర్తుంచుకోండి, నీవు, ఈ ఉదయం, నీవున్న ఈ రూపము, నీవు గనుక అప్పుడు ఆయన తలంపులలో లేనట్లైతే, ఇప్పుడు నీవు ఉండేవాడివి కాదు. ఎందుకనగా నీలో, నిత్యమైన ఒక భాగము, నీలో ఉన్నది, మరియు నిత్యమైనది దేవునికి మాత్రమే చెందుతుంది. మరియు సరిగ్గా నీవిప్పుడు

ఎక్కడ కూర్చోనియున్నావో నీవు అక్కడ ఉండటం గూర్చిన దేవునియొక్క తలంపు ఆయనలో ఉండియున్నది. ఆయనయొక్క తలంపులో, ఈ ఉదయము నేను ప్రసంగవేదిక వద్ద నిలబడ్డాను, ఎందుకనగా ఆయన పరిమితులు లేనివాడైయున్నాడు మరియు సమస్త విషయములను ఎరిగియున్నాడు. తద్వారా ఆయన ఆదినుండే అంతమును చెప్పగలడు, ఎందుకనగా ఆయన నిత్యుడైయున్నాడు. మరియు నీవు, ఒక దేవుని కుమారుడవై లేదా దేవుని కుమార్తెవై యుండుటనుబట్టి, అప్పుడు నీవు ఆదిలోనే ఆయనయొక్క తలంపులలో ఉన్నావు.

63 మరియు పిదప పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు, మరియు నీవు భూమి మీద ఉన్నావు, ఒక పాపిగా ఇక్కడ సంచరిస్తున్నావు, నీ జీవితములో ఎక్కడో ఏదో ఉన్నది. ఏమి జరుగుతుందో నీకు తెలియదు, కానీ నీవు ఆకలిగొనుచున్నావు. ప్రెస్బిటేరియన్ సహోదరుడు మాట్లాడటం నేను విన్నాను; వెనుక అక్కడున్న, ఆ——ఆ బ్యాప్టిస్టు మాట్లాడటాన్ని నేను విన్నాను, అతడు ఒక——ఒక ఫ్రీవిల్ బ్యాప్టిస్టుయైయున్నాడు, తాను బోధించగలిగిన చోట బోధిస్తూ ఉన్నాడు. నా తోడి సహోదరుడైయున్నాడు, నీవు, నీలో ఏదో ఉన్నది, అది నీయంతట నీవు అక్కడ పెట్టుకున్నది కానే కాదు. అది నీవు అక్కడ ఉండటానికి ఆశించలేనట్టిదై యున్నది. అది నీ స్వంత స్వభావమునకు వ్యతిరేకమైనదై యున్నది. అది దేవునియొక్క ముందుజ్ఞానము, పనిచేయడమైయున్నది, దేవునియొక్క వాక్యము.

64 ఇమ్మానుయేలుగా ఉండటానికి, యేసు దేవుని కుమారునిగా జన్మించిన విధంగా ఉన్నది, ఒక మానవునిలో దేవునియొక్క సంపూర్ణ వ్యక్తీకరణయైయున్నాడు. మరియు దిగువున ఆ యొర్దాను నది వద్ద, ఆ ప్రవక్తచేత బాప్తిస్మము పొందుచు, ఆయన పరిపూర్ణ విధేయతను చూపడాన్ని ఆయన కనుగొన్నాడు. మరియు ఆయన ఆయనకు లోబడి, మరియు ఆ నీటిలోనుండి బయటకు వచ్చిన వెంటనే, యోహానుకు ఆకాశములు తెరువబడ్డాయి. మరియు, "ఈయన నా ప్రియ కుమారుడు," అని చెప్తూ, పరిశుద్ధాత్మ పరలోకము నుండి దిగివచ్చుటను అతడు చూశాడు. చూశారా? పరిపూర్ణమైన విధేయత, ఆయన విధేయుడైయుండగా, ఆత్మ ఆయనయొద్దకు వచ్చాడు.

65 ఓ, ఈ ఉదయం, దారి తప్పియున్న పురుషుడా లేదా స్త్రీ, నీవు ఇక్కడ కూర్చొనియున్నప్పుడు, మరియు ఇది సరియైనదని నీతో చెప్తున్నది ఏదో నీలో ఉన్నట్లైతే, అది పరిశుద్ధాత్మ నిన్ను వెదకడమైయున్నది, మనమిప్పుడు జీవిస్తున్న ఈ ఘడియయొక్క సత్యమును గూర్చిన జ్ఞానమునకు నిన్ను తెచ్చుటకు వెదకుచున్నాడు, గడచిపోయిన ఏదో ఘడియది కాదు, ఇప్పుడున్న ఘడియయొక్క సత్యము.

66 ఒక గతించిపోయిన ఘడియకు విధేయత చూపుతున్నవారు వేలకొలది మంది అక్కడ ఉన్నారు. అయితే ప్రస్తుత-కాలపు ఘడియ ఒకటి ఉండియున్నది, అది యేసు ప్రత్యక్షమవ్వనున్న ఘడియయైయున్నది, మరియు అదిగో వాక్యము అక్కడ నిలబడినది. ప్రజలు అక్కడ నిలబడియున్నారు. మరియు ఇదిగో అది సత్యమని నిర్ధారించడానికి, దేవుడు ప్రత్యక్షపరచబడటమనేది జరుగుతున్నది.

67 మరియు ఈనాడు, పెంతెకొస్తు ప్రజలుగా, నన్ను దీనిని చెప్పనివ్వండి, అదేమిటంటే ఏ కాలములోయైతే దేవుడు సర్వజనుల మీద తన ఆత్మను

కుమ్మరిస్తాడని వాగ్దానము చేశాడో, మరియు ఏ కాలములోయైతే ఆయనయొక్క కుమారులు కుమార్తెలు ప్రవచిస్తారని వాగ్దానము చేశాడో అట్టి ఈ అంత్యదినములలో మనము నిలబడియున్నాము. ఏలయనగా, "నమ్మినవారిని ఈ సూచకక్రియలు వెంబడిస్తాయి" అని ఆయన చెప్పాడు. ఇది ఆ ఘడియయైయున్నది. అదియే నీలో ఆ సృష్టిని కలుగజేస్తుంది.

68 ఈ మధ్యనే, నేను ఇక్కడ మాట్లాడిన విధంగా ఉన్నది, అప్పుడది కొంచెం అవమానకరంగా అనిపించినది; కానీ ఈ ఉదయం, అది మీకు, ఆ విధంగా ఉండదని నేను ఆశపడుతున్నాను. ఒక రైతు పక్షిరాజు క్రింద పొదిగేశాడు, లేదా ఒక పక్షిరాజు గుడ్డును కలిగియుండి, కోడి క్రింద పొదిగేశాడు. మీలో చాలా మందికి ఆ కథ గుర్తుంటుంది మరది ఆ పెద్ద పక్షిరాజు దీనికి జన్మనివ్వడం గురించి...లేదా, ఒక కోడి ఇక్కడ ఈ కోడిపిల్లకు జన్మనివ్వడం గురించి, లేదా——లేదా——లేదా దాని కోడి ఈకల క్రింద ఒక పక్షిరాజు గుడ్డును పొదిగి పిల్లను చేయడం గురించైయున్నది. చూశారా? అది వాతావరణమైయున్నది.

69 ప్రెస్బిటేరియన్ సంఘము, మెథడిస్టు సంఘము, బ్యాప్టిస్టు సంఘము, వాటిలో ఏదైనా ఈ పక్షిరాజులను పొదగగలవు. నిశ్చయంగా. దానిని చేసేది వాతావరణమైయున్నది. డాక్టర్. బోస్వర్త్ చెప్తుండే విధంగా ఉన్నది, "నీవు ఒక కోడి గుడ్డును తీసుకొని మరియు దానిని...ఒక కుక్క పిల్ల క్రింద పెట్టి, మరియు దానిని ఒక చోట కట్టివేస్తే, ఒక కుక్కపిల్ల ఒక కోడిపిల్లను బయటకు తెస్తుంది." ఎందుకు? అది వాతావరణమైయున్నది. మరియు ఏ సంఘమైన లేదా ఏ గుంపుయైనా సరే, తమకు తాముగా కూడుకొని, మరియు తమ సిద్ధాంతములను దూరంగా విసిరివేసేంతగా ప్రార్థిస్తూ, మరియు తిన్నగా దేవుని ముఖములోనికి చూసినప్పుడు, అది సరిగ్గా నేనిక్కడ నిలబడియున్నంత ఖచ్చితంగానే పక్షిరాజులను పుట్టిస్తుంది.

70 ఈ బిజినెస్‌మెన్ గుంపు దానినే చేసిందని నేను అనుకుంటున్నాను, పాత వాతావరణాన్ని బ్రద్దలు చేయడానికి ప్రయత్నించినది. మనము మరీ శాఖాపరంగా తయారౌతున్నాము. ఒకరు *దీనికి* మరియు *దానికి* చెందియుంటారు. మనం ఆ వాతావరణాన్ని బ్రదలుచేసి మరియు ఒక పరలోకపు ఆరాధనతో నిండిన వాతావరణాన్ని తీసుకువద్దాము. వాతావరణాన్ని సరిచేసుకుందాము, పక్షిరాజులు జన్మిస్తాయి, మరియు——మరియు ఏ సంఘములోనుండైనా సరే, ఎక్కడైనా సరే జన్మిస్తాయి.

71 మరియు ఈ చిన్న పక్షిరాజుపిల్ల ఎంతోకాలం ఆ కోడిపెట్టతో నడిచినది, కానీ ఆ——ఆ కూత ఏదో వింతగా ఉన్నది. అది ఆ పెరడులలోని పెంటదిబ్బలలో ఆ——ఆ——ఆ చెత్తను గెలుకుతున్నప్పుడు దాని ఉద్దేశమేమిటో దీనికి అర్థం కాలేదు. మరియు దీనికి, అది ఆహారము కాదు. మరియు అదేమో ఒక పక్షిరాజు తిననటువంటి, పురుగులను, మొదలగువాటిని తింటుంది. కావున అదంతా, దీనికి, వింతగా అనిపించింది. మరియు ఇది ఒక వికారమైన బాతుపిల్ల వలె ఉన్నది; ఇది, అవమానకరంగా చెప్పడంలేదు గాని, ఇది బహుశా ఒక ఫ్రీ విల్ బ్యాప్టిస్టుగా ఉండవచ్చును, మరియు, ఆ విధంగా ఏదో అయ్యుండవచ్చును, లేదా ఒక ప్రెస్బిటేరియనై యుండవచ్చును.

72 కానీ, మీకు తెలుసా, ఒక రోజు దాని తల్లి తాను ఒక గుడ్డును పెట్టిందని ఎరిగియున్నది. తప్పకుండా ఎక్కడో ఒక చోట ఒక పిల్ల ఉండవలసియున్నది. కాబట్టి అది దాని పెద్ద రెక్కలను గాలిలోనికి చాచి, మరియు గొంతు చించుకొని కేకలు వేస్తూ, ఎంతగానో వెదకినది. మరియు ఒకరోజు, అది ఆ పెరడు మీదుగా వెళ్ళినది. మరియు ఈ చిన్న పక్షిరాజుపిల్ల తెలిసినట్టుగా ఉన్న ఈ కేకను విన్నప్పుడు, మరది దానిని ముందెన్నడూ వినలేదు, కానీ చేతికి ఒక చేతితొడుగు సరిపోయినట్టు అది దానికి సరిగ్గా సరిపోయిందని అది గ్రహించినది. మరియు అది దాని తల్లి అని దానికి తెలిసినది. అది దాని కుమారుడని అది ఎరిగియున్నది. అది దాని కొరకు వెదకుచున్నది.

73 ఆ విధంగానే దేవుడు, ప్రతి కాలములోను, ఆ కాలమునకు ఆయనయొక్క సంఘమును నియమించాడు, ఆ కాలమునకు ఒక వర్తమానమును నియమించాడు. మరియు వారు తాము కోరినట్టి ధర్మశాస్త్రమునైనా మరియు దేనినైనా కలిగియుండవచ్చును. కానీ ఆ ఘడియ వచ్చినప్పుడు, దేవునియొక్క పరిశుద్ధాత్మ, ఆదియందు ఆలోచించి మరియు ఆ కాలము కొరకు పలికినట్టి ఆ ఆత్మ, ఆ గుడ్డును వెదకి వెంటాడుతుంది. మరియు అది ఆ వర్తమానమును విన్నప్పుడు, ఎటువంటి సంఘశాఖ కూడా దానిని ఆపలేదు. అది ఉన్నత స్థలాలకు ఎగిరిపోతుంది. అది తప్పక ఎగిరిపోవలసియున్నది. అది ఒక భిన్నమైన పక్షియైయున్నది. అది ఒక భిన్నమైన సృష్టియైయున్నది. అది ఒక పక్షిరాజైయున్నది, మరియు అది ఆ కేకను వింటుంది. "నా గొఱ్ఱెలు నా స్వరము వినును."

ఎవరో చెప్పినట్లుగా, సహోదరుడు విలియమ్స్ చెప్పినట్లుగా, "గొర్రెల ఆహారము."

74 "నా గొఱ్ఱెలు నా స్వరము వినును. ఒక అన్యుని అవి వెంబడించవు." ఆ సంఘము ఎంత నమ్మకముగా ఉన్నప్పటికినీ, మరియు అది ఎంత పెద్ద పేరును కలిగియున్నప్పటికినీ లెక్కకాదు. "నా గొఱ్ఱెలు నా స్వరమును వినినప్పుడు," మరి అది వాక్యమైయున్నది, "అవి వేరొకని వెంబడించవు." వారు సరిగ్గా నేరుగా ఆ వాక్యమునొద్దకు వెళ్తారు, మరియు దానిని చేయగలుగుతారు. అది ఒక—ఒక—ఒక అయస్కాంతమువలె ఉన్నది.

75 ఒక రోజు, అక్కడ ఇండియానాలో, నేను ఉక్కు కర్మాగారములను చూస్తున్నాను, మరియు ఈల ఊదబడినది. మరియు ప్రతియొక్కరు పని సమయంలో కట్టుకునే తమ వస్త్రములను తీసివేసి, మరియు...తాము ఆ రోజంతా ముక్కలుగా చేసిన లోహపు ముక్కలను, వారి యంత్రముల మీద నుండి, నేలమీద మధ్యకు ఊడ్వడం మొదలుపెట్టారు. మరియు నాకు అక్కడ అంతా చూపిస్తున్న వ్యక్తితో నేను నడుస్తూ ఉన్నాను, మరియు అతడు, "దీనిని గమనించు," అని చెప్పాడు. మరియు అయితే ప్రతీ వ్యక్తి తన—తన పని దుస్తులను ఆ—ఆ బల్లమీద పెట్టి, వెళ్ళిపోయారు.

76 ఎక్కడో వెనుక, అతడు ఒక చిన్న బటన్ ను నొక్కాడు. మరియు ఇదిగో అక్కడికి ఒక పెద్ద అయస్కాంతము వచ్చింది, మరియు అది ఆ భాగములనుండి కత్తిరించబడిన ప్రతీ ఇనుప ముక్కను, ఆకర్షించి అతికించుకున్నది, ఇప్పుడు, అది బయటకు వెళ్ళినది. పిదప అది వాటిని వదలివేసినది; అవి ఒక కొలిమిలో

పడిపోయినవి. మరియు మరొక వస్తువును, లేదా అదే వస్తువును, ఇరుసులను లేదా వారేమి తయారుచేస్తున్నారో వాటిని తయారుచేయడం కోసం, అవి కరిగించబడినవి.

77 మరియు నేనక్కడ నిలబడి దానిని చూశాను, ఎంతగా అంటే నేను—నేను దానిలో నిమగ్నమైపోయాను. మరియు, “నేను ఒకదాని గురించి ఆలోచిస్తున్నాను” అని నేను అన్నాను.

అతడు ఇట్లడిగాడు, “అయ్యా, అది ఏమిటి?”

మరియు నేను ఇట్లన్నాను, “వాటిలో కొన్ని పైకి వెళ్ళకపోవడాన్ని నేను గమనించాను.”

78 అందుకతడు ఇట్లు చెప్పాడు, “అది అల్యూమినియం అయ్యున్నది, మరియు అయస్కాంతము అల్యూమినియంను ఆకర్షించదు.”

79 నేను ఇట్లన్నాను, “నాకు అర్థమవుతుంది.” మరియు అతడు ఇట్లన్నాడు...పిదప నేను ఇట్లన్నాను, “సరి, నీవు గమనించు, అక్కడ ఒక ఇనుప ముక్క కూడా ఉన్నది కదా.”

“కానీ, అయ్యా, మీరు చూడండి, అది మేకులతో బిగించబడియున్నది.”

80 నేను ఇట్లన్నాను, “నేను గ్రహిస్తున్నాను.” మరియు అతడు వాటిని బయటకు తీసుకెళ్ళినప్పుడు, నేను ఇట్లన్నాను, “ఇప్పుడు బయట అక్కడ, వాటికి ఏమి జరుగుతుంది?”

81 అతడిట్లు చెప్పాడు, “అది నేరుగా కర్మాగారములోనికి తీసుకెళ్ళబడి, కొలిమిలో పోయబడి, మరియు నేరుగా తిరిగి వచ్చి మరియు మరొక చక్రముగా తయారవుతుంది.”

నేను ఇట్లన్నాను, “ప్రభువుకు స్తోత్రం!” విషయం అదే. చూశారా?

82 ఆకాశములో ఒక గొప్ప అయస్కాంతం ఉన్నది, ఒకానొక రోజు దేవుడు దానిని తన వ్రేలితో తాకుతాడు. ఆయన వచ్చే సమయం ఏ మనుష్యునికి తెలియదు, చివరికి, పరలోకమందలి దేవదూతలకు కూడా తెలియదు. దేవుడు మాత్రమే ఎరిగియున్నాడు. అయితే బైబిలు గ్రంథములో నుండి కత్తిరించబడిన కొన్ని ముక్కలు, బైబిలు క్రైస్తవులు, ఈ ఘడియయొక్క విశ్వాసులు ఉన్నారు. వారిలో ఒకరు ఆ వెనుక మరొక దినములో ఒక ఇరుసు అయ్యుండవచ్చును. ఇది వేరొక భాగమైయుండవచ్చును. అదంతా కూడా దేవునియొక్క గొప్ప సంగతిని తయారుచేయడానికి వెళ్తున్నాయి. అయితే దేవునియొక్క గొప్ప కొలిమి అనబడే కుండలోనికి మలచబడి, మరియు మరలా దేవుని యొక్క సారూప్యములోకి పోయబడతాయి. మరియు దానికి ఆకర్షించబడినవారు మాత్రమే తీసుకొనిపోబోబడతారు. ఓ, ఎంత...పునరుత్థానములో మనకు సంబంధించినది ఒకటి ఉన్నదని తెలుసుకోవడం, ఎంతటి భాగ్యము కదా!

83 ఇప్పుడు, గమనించండి, అతడు దేనిలోయైతే ఒక భాగమైయున్నాడో, అట్టి దేవుని వాక్యముయొక్క పిలుపును గుర్తించడం. మరియు అది ఒక పక్షిరాజు పక్షిరాజుతో సంభాషించుటయైయున్నది. ఇప్పుడు, ఆ తల్లి గనుక ఒక రాబందు లాగా కేక వేసినట్లైతే, అది దానిని ఎన్నడూ గుర్తించియుండేది కాదు.

అప్పుడది ఆ కోళ్ళదొడ్డిలో ఉండటమే మంచిది. కానీ అది ఒక పక్షిరాజుయొక్క కేకయైయున్నది. తాను ఒక పక్షిరాజు అని గుర్తించేటట్లు చేసినదేదో, ఆ చిన్నదానిలో ఉన్నది.

84 మరియు ప్రతీ నిజమైన విశ్వాసి విషయంలోనూ అది ఆ విధంగానే ఉన్నది. దేవునియొక్క వాక్యము బోధించబడినప్పుడు, మరియు అది ఈ ఘడియ కొరకైన దేవుని వాక్యమైయున్నదని నిర్ధారించబడి మరియు ఋజువు చేయబడినప్పుడు, అప్పుడు విశ్వాసిలో ఏదో ఉంటుంది. అతని తండ్రి ఒక సంఘమునకు ఎంత నమ్మకస్థునిగా ఉన్నా గానీ, లేదా అతని తల్లి, లేదా అతని నానమ్మ తాతయ్యలు ఎంత నమ్మకస్థులుగా ఉన్నా గానీ నేను లెక్కచేయను, మరి ఆ సంఘము గనుక పరిశుద్ధాత్మ బాప్తీస్మముయొక్క ఈ ఘడియకు వ్యతిరేకముగా బోధించినట్లైతే, అతనిలో కేక వేసేది ఏదో ఉంటుంది. అతడు ఆ కోళ్ళదొడ్డిని విడిచిపెడతాడు. అతడు తప్పక దానిని చేయవలసియున్నది. ఒక దినమున కోడి సరియైనదే అయ్యుండవచ్చును, కానీ ఇది పక్షిరాజు ఘడియయైయున్నది. చూశారా? ఇది——ఇది ఒక భిన్నమైనది. అతడు ఆ పాత కోళ్ళగూడును విడిచి మరియు నీలి ఆకాశములోనికి ఎగిరిపోవాల్సిందే అన్నట్లుగా, ఏదో ఉన్నది. అప్పుడు ఈ భూసంబంధమైన శరీరము పురిగొల్పబడి మరియు పురిగొల్పే ఆత్మ ద్వారా, దేవునియొక్క వాక్యమునకు విధేయతలోనికి తీసుకురాబడుతుంది.

85 ఇప్పుడు, భూమి మీదుగా ఎగురుతున్న పక్షిరాజువలె సూచించబడిన, ఈ పరిశుద్ధాత్మ, విశ్వాసిని కనుగొన్నప్పుడు, "ఏ మనుష్యుడు నా యొద్దకు రాలేడు, ఆయన కోరితే తప్ప ఏ మనుష్యుడు నా యొద్దకు రాలేడు, తండ్రి నాకు అనుగ్రహించినవారందరూ నా యొద్దకు వస్తారు, అయితే ఏ మనుష్యుడు తనంతట తాను నా యొద్దకు రాలేడు," అది మీ స్వంత ఆలోచన కాదు, మీరు స్వయంగా ఆకర్షించేది కాదు, ఆకర్షించేది, దేవుడైయున్నాడు. చూశారా? "తండ్రి నాకు అనుగ్రహించినవారందరూ నా యొద్దకు వస్తారు."

86 ఇప్పుడు, దేవుడు ఈ కాలములో ఎవరినైతే నిత్యజీవమునకు నియమించాడో అట్టి వ్యక్తులను వెదుకుతూ, పరిశుద్ధాత్మ ఇక్కడ భూమి మీద ఉన్నాడు. మరియు అది దానిని కనుగొన్న వెంటనే, మనందరినీ విమోచించిన గొప్ప అతీతమైన దేవుని కుమారుడైన యేసుక్రీస్తు మీద అది ఏ విధంగా పనిచేసిందో, అది ఆ విధంగానే పనిచేస్తుంది. అది దిగివచ్చి మరియు మానవ జీవములో దానియొక్క నివాస స్థలమును స్వీకరిస్తుంది, ఇప్పుడు, గమనించండి, పురిగొల్పే శక్తిని తీసుకువచ్చినది. ఇప్పుడు, యేసు మీదకు వచ్చిన పురిగొల్పే శక్తి ఆయన ఆ దినముయొక్క ప్రతీ వాగ్దాన వాక్యాన్ని ప్రత్యక్షపరిచేలాగా ఆయనను పురిగొల్పినది. ఈ దినములో మన మీదకు వచ్చే పరిశుద్ధాత్మ కూడా అలాగే చేస్తుంది, అది గనుక ఒక అనుకరణపు పరిశుద్ధాత్మ కానట్లైతే, అది పరిశుద్ధాత్మను అనుకరిస్తున్న దయ్యము కాకుండా, ఒక అసలైన, నిజమైన పరిశుద్ధాత్మ అయినట్లైతే, అది ఈ గడియయొక్క వాగ్ధానమును ప్రత్యక్షపరుస్తుంది.

87 అది లూథర్ మీద కుమ్మరించబడినప్పుడు, అది ఆ ఘడియయొక్క వాగ్దానమును ప్రత్యక్షపరచినది. అది వెస్లీ మీద కుమ్మరించబడినప్పుడు, అది ఆ ఘడియయొక్క వాగ్దానమును ప్రత్యక్షపరచినది. అది ఈ దినమున కుమ్మరించబడినప్పుడు, అది ఈ ఘడియయొక్క వాగ్దానమును

ప్రత్యక్షపరుస్తుంది. అది మోషే మీద కుమ్మరించబడినప్పుడు, అది ఆ ఘడియయొక్క వాగ్దానమును ప్రత్యక్షపరచినది. నోవహు మీద కుమ్మరించబడినప్పుడు, అది ఆ ఘడియయొక్క వాగ్దానమును ప్రత్యక్షపరచినది. అది యేసు మీద కుమ్మరించబడినప్పుడు, అది ఆ ఘడియయొక్క వాగ్దానమును ప్రత్యక్షపరచినది. చూశారా?

88 ఎత్తబడుటలో ఉండటానికి దేవునిచేత ముందుగా నియమించబడిన ప్రజలను పురిగొల్పుటకు, జీవమునకు తెచ్చుటకు అది పరిశుద్ధాత్మ దిగివచ్చుటయైయున్నది. గమనించండి. మరి అది, అతడు ఒక నిజమైన పక్షిరాజుయైనట్లైతే, అతడు ఘడియయొక్క వర్తమానమును గ్రహిస్తాడు, అతడు ఒక నిజమైన పక్షిరాజుయైతే అలాగుంటుంది. ఇప్పుడు, బహుశా ఆ పెరడులో ఉన్న, ఆ చిన్న పక్షిరాజుపిల్ల, అది తింటూనే ఉన్నది, కానీ అది ఖచ్చితంగా సరియైనది కాదని అది—అది ఎరిగియున్నది. అయితే పిదప అది సత్యమును వినినప్పుడు, అప్పుడు అది ఈ సత్యమును స్వీకరించినది. ఇప్పుడు, యోహాను 14 లో…

89 లేదా, యోహాను 5:24 లో, ఈ విధంగా పలుకుతూ, యేసు ఇట్లు చెప్పాడు, "నా మాటలు విని, నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు, నిత్యజీవము గలవాడు, మరియు అతడు తీర్పులోనికి రాక, మరణములో నుండి జీవములోనికి దాటియున్నాడు." అది అసలు ఎంత సామాన్యముగా ఉందో ఆలోచించండి, "విశ్వాసముంచువాడు." ఇప్పుడు, దానిని చెప్పడానికి సరియైన విధానము ఏమిటంటే, "గ్రహించువాడు."

90 ఇప్పుడు, మీరు బయట ఇక్కడ వీధిలోనికి వెళ్ళి మరియు ఈ వేశ్యను ఇట్లడగండి, "నీవు నమ్ముతున్నావా?"

"నిశ్చయంగా."

"ఆయన దేవుని కుమారుడని నీవు నమ్ముతున్నావా?"

"ఖచ్చితంగా."

"బాప్తిస్మము పొందావా?"

"నిశ్చయంగా."

91 దిగువున త్రాగుబోతు దగ్గరకు వెళ్ళి, ఇట్లడగండి "నీవు దానిని వింటున్నావా? ఆ బోధకుడు బోధించేది వింటున్నావా?"

"వింటున్నాను."

"నీవు దానిని నమ్ముతున్నావా?"

"ఖచ్చితంగా." చూశారా?

92 అయితే, "గ్రహించేవాడు, ఈ ఘడియలో తన స్థానమును ఎరిగియుండేవాడు, నా మాట విని నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు," (ప్రస్తుతకాలము) "నిత్యజీవము గలవాడు. అతడు తీర్పులోనికి రాక, ఇదివరకే మరణము నుండి జీవములోనికి దాటియున్నాడు." అప్పుడు ఈ నూతనమైన నిత్యజీవము నీయందు నివాసముంటున్నప్పుడు,

నీవు మర్త్యతలో నుండి అమర్త్యతలోకి పురిగొల్పబడ్డావనుటకు అది సంభావ్యతయైయున్నది, లేదా సంచకరువైయున్నది.

93 దానిని మరలా చెప్పనివ్వండి. ఈ ఆత్మ, ఒక్క వ్యక్తియైన నిన్ను కనుగొని, మరియు నీ మీదకు వచ్చినప్పుడు, జగత్తుపునాది వేయబడకముందే దేవుడు నీ గురించి ఆలోచించి మరియు నీ కొరకు సిద్ధపరచినట్టి నీ నిత్యమైన స్వాస్థ్యమునకు అది సంభావ్యతయైయున్నది. అదే నీ సంభావ్యతయైయున్నది.

94 ఎలాగంటే, మీరు నన్ను ఒక సింధూర వృక్షమును అడిగితే నేను మీకు ఒక సింధూర కాయను ఇచ్చినట్లు ఉన్నది. ఇప్పుడు, సింధూర వృక్షముయొక్క జీవము సింధూర కాయలో ఉన్నది, ఇప్పుడు అయితే అది పైకి ఎదిగేవరకు మీరు వేచియుండవలసి యున్నారు.

95 మనము కూడా అలాగే వేచియుంటాము. మీరు దేవునియొక్క పరిశుద్ధాత్మను పొందుకున్నప్పుడు, అది దేవునియొక్క సంభావ్యత మీపై వేచియుండుటయైయున్నది, అది ఇదివరకే మిమ్మల్ని గుర్తించినది. మరియు వాగ్దానము చేయబడిన, దేవుని ఆత్మచేత, క్రీస్తుయొక్క శరీరములోనికి మీరు ముద్రించబడ్డారు. దేవుడు కల్వరి వైపు చూచి మరియు యేసు మరణించడాన్ని చూసినప్పుడు, ఆయన...ఆయన తన వధువు కొరకు, అనగా శరీరము కొరకు మరణించాడు, మరి ఆమె వాక్య సంఘమైయున్నది, అది పాదములైనా, మొండెమైనా, శిరస్సుయైనా, లేదా అది ఏ సమయమైనా గాని, తమ కాలము కొరకైన దేవుని వాక్యమును నమ్మే సంఘమైయున్నది. చూశారా? అది...క్రీస్తు రక్తము కారుస్తూ మరియు మరణిస్తున్నాడు. మరియు ఆయనను చూస్తున్న, దేవుడు, ఆయనయొక్క పునరుత్థానమును, మరియు ఈస్టరు దినమున ఆయనతోపాటు సంఘము లేపబడుటను చూశాడు.

96 ఇప్పుడు, మీరు దీనంతటినీ సమకూర్చుకోవాలని నేను కోరుతున్నాను, ఎందుకంటే ఇంకొద్ది సేపటిలో ఇక్కడ నేను ఒకదానిని కలిగియున్నాను, ప్రభువు చిత్తమైతే, నేను చెప్పాలనుకుంటున్నాను.

97 ఇప్పుడు గమనించుడి. అది సంచకరువైయున్నది, లేదా సంభావ్యతయైయున్నది. మీ పునరుత్థానముయొక్క పురిగొల్పే శక్తి, మీరు పరిశుద్ధాత్మను పొందుకున్నప్పుడు, అప్పుడు అది మీలోనే నివసించుచున్నది, దానియొక్క సంభావ్యత మీలోనే నివసించుచున్నది.

98 గమనించండి, ఇప్పుడు మీరు సంపూర్ణ పునరుత్థానములోనికి ఎదుగుతూ, మీ దారిలో ఉన్నారు. ఏ చెట్టు కూడా ఒక్క రాత్రిలో పైకి ఎదుగదు. అది ఎదుగవలసియున్నది, మనము దేవునియొక్క కృపయందును జ్ఞానముయందును ఎదుగుతున్నట్లే ఉన్నది. మీరు పరిశుద్ధాత్మలోనికి బాప్తిస్మము పొందారు. ఇప్పుడు, పెంతెకొస్తు సంఘము, పరిశుద్ధాత్మలోనికి బాప్తిస్మము పొందగా, అది ఎదగడం మొదలుపెట్టింది. కొమ్మలు చనిపోయినవి. వారు వాటిని నరికివేస్తున్నారు. అయితే చెట్టు ఇంకా ఎదుగుతూనే ఉంది, అది పైకి వెళ్తూనే ఉంది, ఎందుకంటే అది పునరుత్థానమునకు రావలసియున్నది.

99 విశ్వాసులైన మీకు వాక్యమును పురిగొల్పడానికి, వారు ఆత్మచేత నడిపించబడుతున్నారు. మీరు మొదటి కొమ్మ వద్దకు, రెండవ కొమ్మ వద్దకు,

మూడవ కొమ్మ వద్దకు, ఇంకా అలాగే వస్తుండగా, వాక్యము పురిగొల్పబడుతూనే ఉంటుంది. అది అలాగే పురిగొల్పబడుతూనే ఉంటుంది. దేవునియొక్క ఆత్మ నీకు పురిగొల్పుతూనే ఉంటాడు.

100 దానిని గమనించండి, పెంతెకొస్తు వద్ద, వారి శరీరములు వారు పొందుకున్న నూతన జీవముచేత పురిగొల్పబడ్డాయి. అది నాకు భక్తి పరవశమును కలుగజేస్తున్నది. ఆలోచించండి. ఇప్పుడు, ఇదిగో ఇక్కడ మనుష్యులు ఉన్నారు, జాలరులు, సుంకపు గుత్తదారులు, దీనమైన చిన్న స్త్రీలు...మరియు సాధారణమైన గృహిణిలు, కన్యకలైన చిన్న ఆడపిల్లలు ఉన్నారు. వారు విశ్వాసులైయున్నారు. ఇది సత్యమని వారు నమ్ముతున్నారు. యేసు చనిపోయినప్పుడు (వారు ఆయనయందు నమ్మికయుంచారు.) మరియు ఆయన మృతులలో నుండి, తిరిగి లేచాడని, వారు నమ్మారు, ఆయన ఆయనను జీవములోనికి పురిగొల్పాడని, అది దేవునియొక్క ఖచ్చితమైన సాక్ష్యమని వారు నమ్మారు.

101 ఇప్పుడు, వారి సంగ్రహ హక్కు పత్రమును పొందుకోడానికి, పెంతెకొస్తు రోజున, వారు పైకి వెళ్ళారు. ఒక సంగ్రహ హక్కు పత్రమంటే ఏమిటో మీకు తెలుసా? అది ఒక హక్కు పత్రమునకు సంబంధిన అప్పులు మరియు తదితరమైనవన్నీ పరిష్కరించబడి చెల్లించబడినప్పుడైయున్నది. వారు తమ సంగ్రహ హక్కు పత్రమును పొందుకోడానికి అక్కడికి వెళ్ళారు. మరియు వారు పురిగొల్పబడ్డారు, ఓ ఎటువంటి ఒక ఉత్తేజము కదా! వారు భూమిని కొన్నారు; అది వారి కొరకు కొనబడినది. వారు దానిని పొందుకున్నారు.

102 అది నిజమా కాదా? "ఆయన తిరిగి లేవడాన్ని మేము చూశాము, అయితే ఇప్పుడు మన సంగతేమిటి? మేము ప్రత్యక్ష సాక్షులమైయున్నాము. మేము నిలబడి మరియు ఆ మనుష్యుడు సిలువవేయబడటాన్ని చూశాము. మేఘాలు భూమిని కమ్మివేసి ఆకాశాన్ని అంధకారమయం చేయడాన్ని మేము చూశాము. మరియు భూమి కంపించి వణికిపోయినది; అది కుప్పగూలిపోయినది. పిదప...వారు ఆయనను సమాధిలో పెట్టారు. వారు ఒక ఈటెతో, ఆయన రొమ్మున పొడిచారు, మరియు వారు ఆయన శరీరాన్ని క్రిందకు దింపి దానిని అరిమతయియ యోసేపుయొక్క సమాధిలో పెట్టారు."

103 మరియు పిదప, మూడవ దినమున, ఆయన తిరిగి లేచాడని, వారు కనుగొన్నారు. మరియు ఆ శిష్యుడు ఇట్లు చెప్పాడు, "మేము దీనికి సాక్షులమైయున్నాము. ఆయన తిరిగి లేవడాన్ని మేము చూశాము. ఆయన జీవించుచున్నాడని మాకు తెలుసు."

104 ఇప్పుడు అది ఏమి చేసినది? అది భయమంతటినీ తొలగించినది. "భయపడకుడి. నేను మృతుడనైతిని గాని, నిరంతరము జీవించుచున్నాను," అని యేసు చెప్పడంలో ఎటువంటి ఆశ్చర్యము లేదు. చూశారా? వారు అలా చేసినప్పుడు, అది వారి భయమంతటినీ తీసివేసినది.

105 ఇప్పుడు, అయితే వారు పెంతెకొస్తుకు వెళ్ళినప్పుడు, అక్కడ వారు పురిగొల్పే శక్తిని పొందుకున్నారు, వారిని జీవింపజేసిన శక్తిని పొందుకున్నారు.

106 ఇప్పుడు ప్రెస్బిటేరియన్ మరియు బ్యాప్టిస్టు సహోదరులైన మీరు పొరబడేది అక్కడేనని నేను అనుకుంటున్నాను, ప్రభువైన యేసుక్రీస్తును విశ్వసించడం

ద్వారా మీరు సంభావ్యంగా దానిని పొందుకుంటారు, కానీ ఇంకను ఆ సంగ్రహ హక్కు పత్రము రాలేదు. అది ఆ హక్కు పత్రముపై ఉన్న ప్రతి వివాదమును పరిష్కరించడమైయున్నది.

107 దేవుడు అబ్రాహామునకు ఒక వాగ్దానము చేశాడు. అబ్రాహాము దేవుడిని నమ్మాడు, మరియు అది అతనికి నీతిగా ఎంచబడినది. అయితే ఆయన సున్నతి అనే ముద్ర ద్వారా నిబంధనను ముద్రించాడు.

108 మరియు మీరు దానిని పొందుకుంటారని, మరియు మీరు లేపబడబోవుచున్నారని, అంత్యకాలమున ఆయనతో కూడ ఈ శరీరము మహిమపరచబడబోతుందని, దేవుడు మీకు సంభావ్యంగా, ఒక వాగ్దానమును ఇస్తాడు. అయితే, మీరు గమనించండి, ఆ హక్కు పత్రం మీద మీరు ఒక పరిష్కార పత్రమును పొందుకోవలసియున్నారు. మరియు ఆ పరిష్కార పత్రము ఎప్పుడంటే, దానికి వ్యతిరేకముగానున్న ప్రతీది కొట్టివేయబడినప్పుడైయున్నది, మరియు మీరు ఆ సంగ్రహ హక్కు పత్రమును పొందుకుంటారు. మీరు ముద్రను కలిగియుంటారు. అది మీదైయున్నది. దాని మీద ఉన్న ప్రతీది మీకే చెందుతుంది. ఆమేన్.

109 మరియు మనము యేసుక్రీస్తును మన రక్షకునిగా నమ్మినప్పుడు, మరియు పశ్చాత్తాపపడి బాప్తిస్మము పొంది, ఆయనను విశ్వాసించడానికి వచ్చినప్పుడు; దేవుడు మన పశ్చాత్తాపమును మరియు ఆయన యెడల మనకున్న విశ్వాసమును గుర్తించి, ఆ సంగ్రహ హక్కు పత్రమును పంపిస్తాడు. మరియు ఆ సంగ్రహ హక్కు పత్రము నిశ్చయతయైయున్నది. మీకు విరోధంగా చూపబడిన ప్రతిదాని విషయములో, మీరు పూర్తిగా పశ్చాత్తాపపడ్డారనుటకు, అది హామీయైయున్నది. హల్లెలూయా! మరియు ఆ ఆస్థి కొనబడినది, మరియు నిశ్చయతగా మీరు ఆ సంగ్రహ హక్కు పత్రమును పట్టుకొనియుంటారు.

110 మీరు మీ చేతిలో సంగ్రహ హక్కు పత్రమును కలిగియుండగా, ఎవరో ఒకరిని వచ్చి ఆ స్థలము నుండి మిమ్మల్ని గెంటివేయడానికి ప్రయత్నించి, అది అతనికి చెందియున్నదని చెప్పడానికి ప్రయత్నించనివ్వండి. దానిని చేయడానికి అతణ్ణి ప్రయత్నించనివ్వండి. దేశములో దానిని చేయగల చట్టమే లేదు, ఎందుకనగా మీరు సంగ్రహ హక్కుపత్రమును కలిగియున్నారు.

111 మరియు పరిశుద్ధాత్మ బాప్తిస్మము మనల్ని యేసుక్రీస్తులో గుర్తింపజేసినది అన్నట్టి, దేవుని సాక్ష్యాధారములయొక్కయు సంగ్రహ హక్కు పత్రముయొక్కయు సరిహద్దులను దాటి రాగల, ఎటువంటి దయ్యమైనా, ఏ సంఘమైనా, లేదా ఎటువంటి మతసిద్ధాంతమైనా లేదు. ఆయన ఎంత నిశ్చయంగా తిరిగిలేచాడో మనం తిరిగిలేవడం కూడా అంతే నిశ్చయమైయున్నది, ఎందుకనగా సంభావ్యంగా మనము ఇదివరకే ఆయనయందు తిరిగిలేచాము. ఆమేన్.

112 పాత సంగతులు...మన మర్త్యమైన శరీరములకు అది ఏమి చేస్తుంది? అది మన అభిప్రాయములను మార్చివేస్తుంది, మన ఆలోచనలను మార్చివేస్తుంది. అది మన మనస్సును పైనున్న వాటిమీదే నిలుపుతుంది. మరియు ధూమపానం, మద్యపానం, జూదమాడటం, మీరు ఇదివరకు చేస్తూ ఉన్న కార్యములు, మృతమైపోయినవి. అవి అట్టడుగునకు వెళ్ళిపోయినవి.

113 మరియు మీరు పురిగొల్పబడ్డారు. మరియు ఈ పురిగొల్పే శక్తి మీ శరీరమును ఇదివరకే, ఒక ఎత్తబడిన స్థితిలోనికి తీసుకువస్తుంది. అక్కడున్న ఆ పెంతెకొస్తు ప్రజలను గమనించండి, వారు పరిశుద్ధాత్మచేత పురిగొల్పబడినప్పుడు, నేను చెప్పేది వినండి. ఆ పైన ఉన్న పెంతెకొస్తు గుంపు, ఆ పెంతెకొస్తు దినమున, దేవునియొద్ద నుండి తమ సంగ్రహ హక్కు పత్రాన్ని పొందుకున్నప్పుడు, నిశ్చయంగా, అది వారి అంతరాత్మలను మహిమపరచినది. వారు కేకలువేశారు. వారిలో ఒక్కొక్కరి మీద అగ్ని నాలుకలు విభాగింపబడుటను వారు చూశారు. మరియు అది వారి శరీరమును ఎంతగా పురిగొల్పినదంటే, ఒక భూసంబంధమైన భాషలో వారు ఇక ఎంతమాత్రమూ మాట్లాడలేకపోయారు. అది ఒక పరలోకపు భాషకు వారి శరీరమును పురిగొల్పినది, మరక్కడికే వారు వెళ్తున్నారు. దేవునియొక్క పురిగొల్పేశక్తి వారి మర్త్యమైన శరీరములను ఎంతగా కుదిపివేసిందంటే, వారి మర్త్యమైన భాష మొత్తం మార్పుచెంది, ఒక అమర్త్యమైన భాషగా రూపాంతరము చెందినది. ఎటువంటి ఒక పురిగొల్పే శక్తి అది! ఏంటది? అది స్వంతమైయున్న ఒక విషయమైయున్నది.

114 "మృతులలో నుండి యేసును లేపిన ఆత్మ, మీ మర్త్యమైన శరీరములలో నివసించినట్లైతే, అది మర్త్యమైన మీ శరీరములను కూడా పురిగొల్పుతుంది." అప్పుడు మనము జీవముగల దేవుని శక్తిచేత పురిగొల్పబడతాము.

115 భాషలు, వారితో మాట్లాడటానికి, ఒక నూతనమైన పరలోకపు భాషకు పురిగొల్పబడ్డారు; వారు ముందెన్నడూ జీవించనటువంటి ఒక భిన్నమైన వాతావరణములోనికి ఎత్తబడుటయైయున్నది, లేపబడుటయైయున్నది. అలాగే, వారికి ఇవ్వబడి, వారిలోపలికి వచ్చినట్టి నూతనమైన పురిగొల్పే జీవముతో, మరది వారి భాషను సైతం పురిగొల్పినది. వారు క్రొత్త భాషలలో మాట్లాడినారు. ఓ, అవును!

116 ఇప్పుడు వారిని గమనించండి. ఈ సంగ్రహ హక్కు పత్రము తర్వాత, వారికి ఇంకొకటి కూడా ఇవ్వబడునట్లు రూపొందించబడినది, ఆ స్థలములో ఉన్న ప్రతీ వాగ్దానము వారికి ఇవ్వబడునట్లు రూపొందించబడినది. బైబిలు గ్రంథములో వాగ్దానము చేయబడి, దేవుని వాక్యములో ఉన్న ప్రతీ వాగ్దానము, మరి ఆ వాగ్దానమును వారికి పురిగొల్పడానికి, ఆ పురిగొల్పే శక్తి వారికి ఇవ్వబడినది. ఆ కారణంచేతనే, వారు రోగుల మీద చేతులుంచగా, వారు స్వస్థత పొందారు. వారు క్రొత్త భాషలలో మాట్లాడినారు. వారు గొప్ప సూచకక్రియలను మరియు ఆశ్చర్యకార్యములను జరిగించారు, ఎందుకనగా అది దేవుని వాగ్దానములో ఉన్నది. మరియు దానిని, అనగా దేవుని కుమారులకు చెందియున్న స్థలమును తిరిగి వారికి విమోచించడానికి, యేసు వచ్చినప్పుడు, దేవుడు ఏమైయున్నాడన్నది ఆయన కనబరిచాడు.

117 దానిని మనం సాంఘీకరణం చేసి మరియు దానిని ఒక సంఘసంస్థలో పెట్టడానికి మనకెంత ధైర్యం? దానిని చేయడానికి మనకు ఎటువంటి హక్కులు లేవు.

118 ఈనాడు, ఆ వర్తమానమును నమ్మే యథార్థమైన హృదయాలను వెతుకుచున్నది, పరిశుద్ధాత్మయేయై యున్నాడు. బైబిలులో, వాగ్దానము చేయబడిన ప్రతీది, విశ్వాసి కొరకేయైయున్నది. మరియు మీరు దానిని

దానియొక్క సంపూర్ణతలో అంగీకరించినప్పుడు, మరి మీరు దానిని చేస్తారని దేవుడు ఎరిగియుండగా, దానియొక్క సంగ్రహ హక్కు పత్రమును ఆయన మీకు ఇస్తాడు. మరియు అప్పుడు చేయబడిన ప్రతీ వాగ్దానము మీ స్వాధీనములో ఉన్నది, మరియు దానిని మీకు పురిగొల్పడానికి పరిశుద్ధాత్మ అక్కడ ఉన్నాడు. ఓ, మై! మనం అసలు ఎటువంటి ప్రజలుగా ఉండాలి కదా? ఆ శక్తిని కనబరచడానికి దేవునియొక్క గొప్ప పరిశుద్ధాత్మ ఇక్కడ ఉండటాన్ని చూడటం ఎంత అద్భుతంగా ఉన్నది కదా! దాని గురించి ఆలోచించండి. మరి, ఈ ఘడియను గూర్చి సాక్ష్యమివ్వడానికి, పరిశుద్ధాత్మ తానే ఇక్కడ ఉన్నాడు. యేసు అట్లు చెప్పాడు. ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నవాడైయున్నాడు.

అక్కడనుండి దానిని తుడిచివేయడానికి ఏ మనుష్యునికైనా ఎంత ధైర్యము?

119 “నేను చేయు కార్యములు మీరును చేయుదురు,” యోహాను 14:12. “నమ్మినవారిని ఈ సూచకక్రియలు వెంబడిస్తాయి.” మరదే నిశ్చయతయైయున్నది. ఒక గుంపు ప్రజలు కూడుకొని, మరియు వారి మధ్య ఆ సూచనలు ప్రత్యక్షపరచబడటాన్ని మనం చూస్తున్నప్పుడు, వారు దేవునియొక్క సొత్తు అని నిర్ధారించడానికి సంగ్రహ హక్కు పత్రము అక్కడున్నదనుటకు అదియే నిశ్చయతయైయున్నది. ఆమేన్.

120 కాబట్టి, మనము కూడా, ఈస్టరుయైయున్నాము. ఆమేన్. మనమిప్పుడు మన ఈస్టరులో ఉన్నాము. మనం ఇదివరకే లేచియున్నాము, హల్లెలూయా, లోకకార్యముల నుండి, దేవుని వాగ్దాన కార్యములలోనికి లేచియున్నాము. మనం లేస్తాము కాదు; మనము లేచాము. అది సంభావ్యతయైయున్నది.

121 అది దేవునియొక్క వాగ్దానమైయున్నది. అంత్యదినములలో ఆయన తన ఆత్మను కుమ్మరిస్తాడు, మరియు వారు దానినే చేస్తారు. గమనించండి, రోగుల మీద వారి చేతులను ఉంచారు, దేవుని వాగ్దానములో ఉన్న ప్రతీది చేశారు. “అంత్యదినములలో నేను, సర్వజనుల మీద నా ఆత్మను కుమ్మరించెదను. మీ వృద్ధులు కలలు కందురు. మీ యౌవనులు దర్శనములు చూసెదరు.” మరియు ఆయన చేసిన ఈ వివిధమైన వాగ్దానములన్నీ, ప్రతీది సరిగ్గా అక్కడ దేవుని వాగ్దానములోనే ఉన్నాయి. యేసు వాటిని మనకు విమోచించాడు. మరియు మనము---

122 లేదా, మనము, మనము గనుక ఆ స్థలములో నియమించబడినట్లైతే, మనము గనుక ఆ స్థలములో ఉండటానికి నియమించబడినట్లైతే; కోళ్ళ గూడులో నడుస్తున్న ఆ పక్షిరాజు పిల్లవలె ఉన్నది. నీవు గనుక ఆ స్థలము కొరకు నియమించబడినట్లైతే, నిన్ను కనుగొనడానికి పరిశుద్ధాత్మ ఇక్కడ ఉన్నాడు. మరియు అది నిన్ను కనుగొనినప్పుడు, నీవు దాని పిలుపును గుర్తిస్తావు. నీవు జీవిస్తున్న ఘడియను నీవు ఎరుగుతావు. ఈ సంగతులు జరగవలసియున్నవని నీవు ఎరుగుతావు. వెంటనే దానిని కలుసుకోడానికి నీవు ఎత్తబడతావు, మరియు ఇప్పుడు నీవు క్రీస్తుయేసులో పరలోక స్థలములలో కూర్చొనియున్నావు. ఓ, ఎటువంటి ఒక వాగ్దానము! ఇట్టి కార్యములను మనకు అనుగ్రహించే, ఎటువంటి ఒక పరలోకపు తండ్రి కదా!

123 దేవునితో వారి సహవాసమును ఆత్మ ఎంతగా పురిగొల్పినదంటే, ఆ దినమున,

వారు చనిపోయినవారిని తిరిగి జీవమునకు పిలిచారు. వారు చనిపోయినవారి మీద పడుకున్నప్పుడు; వారు బ్రతికారు. జాగ్రత్తగా వినండి. యేసు మీద ఉన్న అదే ఆత్మ, వారి మీద ఉన్నది గనుక, యేసు చేసిన అవే కార్యములను వారు చేశారు. ఒక ఆత్మ ఒక వ్యక్తిని ఈ విధంగా ప్రవర్తింపజేస్తే, అది ఇంకొకరిని కూడా అదే విధంగా ప్రవర్తింపజేస్తుంది. ఒకరు...

124 ఆత్మ వచ్చియుంటే, ఒకడు దేవుని ఆత్మను కలిగియున్నానని చెప్పి, మరియు దేవుని క్రియలను ఎలా నిరాకరించగలడు? దానిని చేయలేడు.

125 గమనించండి. దేవుని జీవము, మరది గ్రీకులో జోయీ అని పిలువబడుతుంది, అది వారిగుండా మరియు వారిలో కదలాడుతూ, ఆయనయొక్క వాక్యము తట్టునకు వారి మనస్సులను పురిగొల్పినది. ఇప్పుడు, నన్ను దీనిని చాలా నెమ్మదిగా చెప్పనివ్వండి. ప్రజల మధ్య కదలాడే దేవునియొక్క ఆత్మ, ఆ వ్యక్తియొక్క మనస్సును దేవుని వాగ్దానమునకు పురిగొల్పుతుంది. చూశారా? అది దానిని చేస్తుంది. చూడండి. మరియు నేను మీకు ఏమి చూపించడానికి ప్రయత్నిస్తున్నానంటే...నేనిప్పుడు సంఘము గురించి మాట్లాడుతూ మరియు ఆయనయందు అది కూడా, జీవమునకు పురిగొల్పబడినదని, మీరు గ్రహించేలా చేయడానికి ప్రయత్నిస్తున్నాను.

126 వారు ఆరంభంలో, ఆయనయొక్క గుణలక్షణాలు మాత్రమేయైయున్నారు. కానీ వెనుక ఆ ఆదిలో, దేవుడు గనుక, "ఈ దినములో," అని చెప్పి, "జాన్ డో నా సేవకుడిగా ఉంటాడు," అని మిలియన్ల సంవత్సరాల క్రితమే చెప్పాడనుకోండి. ఇప్పుడు, జాన్ డో పాపములో జన్మించి, అతిక్రమములో రూపించబడి, అబద్ధములాడుచు లోకములోనికి వచ్చాడు, ఎందుకనగా అతడొక మర్త్యుడైయున్నాడు. అయితే, బహుశా అతనికి కొద్దిగా భక్తి ఆవేశం కలుగవచ్చేమో. అతడు వెళ్ళి ఒక సంఘములో చేరుతాడు. బహుశా అతడు పెంతెకొస్తు సంఘంలో చేరుతాడు. తెలియదు. అతడు ఎందులోనైనా చేరవచ్చు. అయితే ఒక్కసారి, అతణ్ణి దేవునియొక్క వాతావరణం క్రిందకు రానివ్వండి. చూశారా? జాన్ డో తన తండ్రి ఎవరో గుర్తించడానికి బద్ధుడైయున్నాడు, సరిగ్గా ఆ పక్షిరాజు దాని తల్లి ఎవరన్నది గుర్తించినట్లేయైయున్నది. అది తప్పక దానిని గ్రహించవలసియున్నది. చూశారా? ఒకటే విషయం ఏమిటంటే, జాన్ డో అనేవాడు పలుకబడిన మాటగా మారినట్టి, దేవునియొక్క గుణలక్షణమైయున్నాడు, మరియు పిదప పరిశుద్ధాత్మ ఆ మాటను వెదకుతాడు. విషయం అదే. ఆయన అతణ్ణి పిలుస్తాడు, అతనికి నిత్యజీవము ఇస్తాడు, మరియు అతణ్ణి దేవునియొక్క సన్నిధిలోకి తీసుకువస్తాడు, దేవుని వాక్యము.

127 చూడండి. దేవుడు యేసుని చూసినప్పుడు కూడా దానినే చేశాడు. ఆయన, "సమాప్తమైనది," అని చెప్పినప్పుడు, అది——అది దేవుడు యేసుతో ముగించినట్టి పూర్తిచేయబడిన కార్యమైయున్నది. ప్రణాళిక అంతా సమాప్తమైనది.

128 మరియు దేవునియొక్క ఆత్మ మీ మీదకు వచ్చినప్పుడు, మరియు మీరు గనుక నిజంగా ఆయన పలికినట్టి దేవునియొక్క గుణలక్షణములలో ఒకటైయ్యుంటే... ఇప్పుడు, మీరు కానట్లైతే, మీరు ఆలోచిస్తారు మరియు సతమతమవుతారు, ఇక్కడికి మరియు అక్కడికి పరుగెత్తుతారు, మరియు ఆ విధంగా ప్రతీది చేస్తారు, మరియు సత్యమును గూర్చిన జ్ఞానమును ఎన్నడూ ఎరుగరు. [టేపులో ఖాళీగా

ఉన్నది——సంపా.] మీరు గనుక వాటిలో ఒకటైయ్యుంటే, వెంటనే, పాతవి గతించిపోతాయి, చూడండి, మరియు మీరు నూతనమవుతారు, మరియు రక్షణ ప్రణాళిక సమాప్తమైనది. దేవుడు మీ గురించి పలికిన ప్రతీ వాక్యమునకు లోబడటానికి, చూడండి, మీకు చేయమని చెప్పినదానిని చేయడానికి మీరు సిద్ధంగా ఉంటారు. మీరు ఆయనయొక్క వాక్యమునకు లోబడతారు. ఒప్పందము, ఖచ్చితంగా, ఒప్పందమునకు సంబంధించిన సంగ్రహ హక్కుపత్రం, ఆ హక్కు పత్రం మీకు చెందియున్నది. ఋణములన్నీ చెల్లించబడినవి. అదంతయు కొట్టివేయబడినది, మరియు పెంతెకొస్తు దినమువలె ఉన్నది.

129 ఇప్పుడు మనం పురిగొల్పబడుటను, ఇతరుల మీద ఈ పురిగొల్పే శక్తిని గమనించుదాము.

130 ఇప్పుడు, నేను ఎక్కువసేపు మాట్లాడనని మీతో చెప్పాను, మరియు నేనలా చేసినట్లైతే, నా మాటను నిలబెట్టుకోడానికి నాకు ఇరవై నిముషాలు మాత్రమే ఉన్నాయి, గమనించండి, నేను చెప్పినట్లు, దాదాపు——దాదాపు ఒక గంటలో ముగించడానికి అంత సమయమున్నది.

గమనించండి ఇప్పుడు ఈ పురిగొల్పే శక్తి. అది కేవలం...

131 ఇప్పుడు, దాని గురించి ఎంతో హేళన ఉన్నది. వారు దానిని కలిగిలేనప్పటికినీ, నిజంగా దానిని కలిగియున్నామని అనుకునే ప్రజలు చాలామంది ఉన్నారు. చాలామంది ప్రజలు ఇతర క్రైస్తవులు ఏమి చేయడాన్ని తాము చూశారో దానియొక్క అబద్ధపు అనుకరణను కలిగియుంటారు గనుక వారు అలా అనుకుంటారు. సాతానుడు వాటిలో దేనినైనా అనుకరించగలడు. మనకు అది తెలుసు. మరియు మిషనరీలుగా, అది అనుకరించబడటాన్ని మీరు చూడగలరు: కేకలు వేయడం, నాట్యమాడటం, భాషలలో మాట్లాడటం, ఇవన్నీ. అవి ఎక్కడైనా అనుకరించబడటాన్ని మీరు చూడగలరు. ఖచ్చితంగా. అన్యుల మధ్య కూడా మరియు యేసుక్రీస్తు దేవుని కుమారుడన్న విషయాన్నే తిరస్కరించేవారి మధ్య కూడా చూడగలరు. చూశారా? మరియు వారు వాటన్నిటినీ, తమంతట తామే చేస్తారు.

132 అయితే విశ్వాసిలోకి వచ్చే ఆ అసలైన, నిజమైన పురిగొల్పే ఆత్మ, అతడిని దేవుని వాక్యమునకు పురిగొల్పుతుంది, అనగా తిరిగి పక్షిరాజు ఆహారమునొద్దకు, అతడెక్కడ జీవిస్తాడో తిరిగి నేరుగా అక్కడికి పురిగొల్పుతుంది. "మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని, దేవుని నోటనుండి వచ్చు ప్రతి మాటవలన జీవించును."

133 ఈ పురిగొల్పే ఆత్మ పెంతెకొస్తు దినమున వచ్చినట్లే, ఇతరుల మీదకు వచ్చియుండగా మనము ఇప్పుడు దానిని గమనించుదాము.

134 మనం పెంతెకొస్తును గమనించుదాము, వారు ఏ విధంగా ప్రవర్తించారో గమనించి, మరియు మనం మాట్లాడుకుంటున్న ఈ పురిగొల్పే శక్తిచేత వారు పురిగొల్పబడ్డారో లేదో మనం చూద్దాము. పెంతెకొస్తు దినమున, వారందరూ పైన అక్కడ వేచియున్నారు. వారు తమలో తాము, భయముతో ఉన్నారు. ఆ యూదులు, అసలు వారేమి చేయబోతున్నారో తెలియదు, కావున వారు భయపడ్డారు. కానీ ఏమి జరిగినది? ఈ పురిగొల్పే శక్తి పరలోకము నుండి

కుమ్మరించబడినప్పుడు, వారిపై ఒక ధైర్యము నిలిచినది. కొన్ని గంటలు క్రితం దేని గురించైతే వారికి అంతగా నిశ్చయత లేదో దాని విషయంలో ఏదో జరిగినది, ఒక అవగాహన వచ్చినది. ఆయన——ఆయన చనిపోయాడని వారికి తెలుసు.

135 ఆయన తిరిగిలేచాడని వారికి తెలుసు. దారిలో వారు ఆయనతో మాట్లాడినారు. "కానీ ఆ విషయం వారి కొరకా, అది యేసు కొరకు మాత్రమేనా, లేదా అది వారి కొరకు కూడానా?"

136 కానీ ఇక్కడ పెంతెకొస్తు దినమున, పరిశుద్ధాత్మ, ఆ సంగ్రహ హక్కుపత్రము విశ్వాసుల మీద కుమ్మరించబడినది. అది వారిని ఆయనయొక్క పునరుత్థానములో పాలిభాగస్తులుగా చేసినది, అతడిని ఆయనయొక్క సహవాసములో భాగముగా చేసినది. వారు తిరిగి లేపబడతారని పరిశుద్ధాత్మ వచ్చి వారికి ధృవీకరించినది, ఎందుకనగా వారు అప్పుడే సంభావ్యంగా, పిరికివారినుండి ధైర్యవంతులుగా లేపబడ్డారు.

137 వారు——వారు దేని గురించైతే ఆలోచన కలిగియున్నారో అదే వాక్యమును గూర్చి వారు భయపడ్డారు. దీనిని దాటిపోనివ్వకండి. వారు భయముతో ఉన్నారు. ఆయనే ఆ వాక్యమైయున్నాడని వారికి తెలుసు.

138 చివరికి యూదులు కూడా దానిని ఒప్పుకోవలసిందే. నీకొదేము ఇట్లన్నాడు, "రబ్బీ, నీవు దేవునియొద్దనుండి వచ్చిన బోధకుడవని మేమెరుగుదుము. దేవుడు అతనికి తోడైయుంటేనే తప్ప ఏ మనుష్యుడును నీవు చేయు కార్యములు చేయలేడు. ఇప్పుడు, మేము దానిని ఎరిగియున్నాము. మేము దానిని గుర్తిస్తున్నాము."

139 కాబట్టి ఆ శిష్యులు...పేతురుయైతే ఆయన సన్నిధిలో ఏకంగా ప్రమాణము కూడా చేశాడు. సిలువ వద్ద వారందరూ ఆయనను విడిచిపెట్టారు.

140 అయితే ఇప్పుడు వారు పైన ఈ మేడ గదిలో ఉన్నారు, దేవునియొక్క సన్నిధిలో ఉన్నారు. అప్పుడు, ఉన్నట్టుండీ, పరలోకము నుండి ఈ పరిశుద్ధాత్మ ఇక్కడికి దిగివచ్చినది, మరియు అది వారిని పురిగొల్పినది. మరియు పురిగొల్పబడటము జరిగినది, అప్పుడు వారు అది సత్యమని ఎరిగియుండి మరియు నమ్మినటువంటి వర్తమానమునకు సాక్ష్యమివ్వడానికి భయపడలేదు. ఇదివరకైతే, వారు దాని విషయములో భయపడ్డారు.

141 సత్యమును ఎరిగియుండి మరియు దాని పక్షమున నిలబడటానికి భయపడే ప్రెస్బిటేరియన్లు, మెథడిస్టులు, బ్యాప్టిస్టులు, ఈనాడు ప్రపంచంలో ఎంతమంది ఉన్నారు? నేను ఆశ్చర్యపోకుండా ఉండలేకపోతున్నాను, మీ మీద కుమ్మరించబడినది ఏమిటి? మీరు ఆయన పునరుత్థానములో పాలిభాగస్థులయ్యారా? ఎవరో ఒక మనుష్యునియొక్క సిద్ధాంతమును మరియు ఆలోచనను కేకవేసి చెప్పడానికి మీరు ధైర్యము చేస్తారా? లేదా, ఖచ్చితంగా నిలబడి మరియు సరియైనదానిని "సరియైనదని," మరియు తప్పును "తప్పని" చెప్పడానికి కావలసిన, నిజమైన ధైర్యము మరియు నిజమైన మగతనము మీకు ఉన్నదా? మీరు ఆయనయొక్క పునరుత్థానములో పాలిభాగస్తులైయున్నారా, లేదా మీరు ఒక గంపెడు మత సిద్ధాంతములకు ఆరాధికులైయున్నారా? మీరు

సంఘానికి వెళ్ళేవారైయుండి, అక్కడ మీ పేరును కలిగియుండి, మరియు పాపములోను అతిక్రమములోను చచ్చిపోయి యున్నారా?

దేవునియొక్క సంపూర్ణ వాక్యమును నమ్మనివాడు పాపియైయున్నాడు.

142 ఆ పరిసయ్యులు అనేక విషయాలను, సత్యమని నమ్మారు. "మేము దేవుని బిడ్డలము," అని వారన్నారు. మరియు వారు అదేయైయున్నారు, ఎప్పటివరకంటే ఆ వాక్యము ప్రకటించబడేవరకు. అయితే ఆ వాక్యము ప్రకటించబడి మరియు నిర్ధారించబడినప్పుడు, అప్పుడు, వారు దేనినైతే సరియైనదని తెలుసుకున్నారో మరియు దేనినైతే ప్రత్యక్షంగా చూశారో, ఆ సంగతిని వారు తృణీకరించారు గనుక వారు పాపులయ్యారు. "నీవు దేవునియొద్ద నుండి వచ్చిన బోధకుడవని మేమెరుగుదుము, ఏలయనగా దేవుడతనికి తోడైయుంటేనే తప్ప ఏ మనుష్యుడును నీవు చేయు క్రియలను చేయలేడు."

143 ఈనాడు నేను ఇట్లు ఆశ్చర్యపోతున్నాను, మనము ఎక్కడ ఉన్నాము? నేను మిమ్మల్ని అడుగుతున్నాను. ఈ పునరుత్థానము మనల్ని ఏ స్థితిలో కనుగొంటున్నది? నీకు బయటకు వచ్చే ధైర్యం ఉందా? నీకు దేవుడిని ఆయన వాక్యమునొద్ద తీసుకునే ధైర్యం ఉందా? నీవు గనుక జీవమునకు నిర్ణయించబడినట్లైతే, నీవు నిశ్చయంగా దానిని చేస్తావు. నీవు ఒక పక్షిరాజువైతే, నీవు దానిని చేయకుండా ఉండలేవు, నీలో ఏదో ఉన్నది. లేదా నీవు కేవలం ఎక్కడో ఏదో ఒక మతసిద్ధాంతమును సేవిస్తూ, "నేను సంఘమునకు వెళ్తాను. నేను కూడా మీ వంటివాడనే," అని చెప్పాలనుకుంటున్నావా? చూశారా? నీకు ఎటువంటి జ్యేష్ఠత్వపు హక్కులు లేనట్లైతే, నీవు దానిని ఎన్నడూ చూడవు, నీవు దానిని చూడలేవు. కానీ నీవు గనుక ఈ జ్యేష్ఠత్వపు హక్కును కలిగియుంటే, నీవు దానిని చూడకుండా ఉండలేవు, ఎందుకంటే అది నీలో భాగమైయున్నది మరియు నీవు దానిలో భాగమైయున్నావు.

144 నాకు జన్మనిచ్చిన తల్లిని నేను ఎలా నిరాకరించగలను? తన స్వంత రక్తమే నాలో ప్రవహిస్తుండగా, నా తండ్రిని నేనెలా నిరాకరించగలను? చార్లెస్ బ్రెన్హామ్ నా తండ్రి అనే నిజాన్ని నేనెలా నిరాకరించగలను? నేను అలా చేయలేను. అతని నిందనైనా లేదా మరిదేనినైనా భరించడానికి నేను ఇష్టపడుతున్నాను, ఎందుకంటే నేను అతని కుమారుడనైయున్నాను. హల్లెలూయ!

145 అలాగైతే దేవుని కుమారుడనైయుండగా, మరి ఆయన దేవునియొక్క వాక్యమైయుండగా, ఆ బైబిలు సత్యమన్నదానిని నేనెలా నిరాకరించగలను, యేసుక్రీస్తు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా లేడని నేనెలా చెప్పగలను? మరియు మనము జీవిస్తున్న ఘడియను చూస్తుండగా, సంఘములో మనకు ఒక ఈస్టరు అవసరమైయున్నది. పునరుత్థానము అవసరమైయున్నది! ఏదైతే దేవునియొక్క నిర్ధారించబడిన వాక్యమైయున్నదో దాని కొరకు నిలబడటానికి, స్త్రీ పురుషుల యొక్క విశ్వాసమునకు శక్తిని ఇవ్వడానికి, మనకు ఒక పునరుత్థానము అవసరమైయున్నది.

146 "మంచిది, మేము క్రీస్తు కొరకు యువత అనే మా సంస్థా కార్యక్రమాలను కలిగియుంటున్నాము," అని అంటారు. అది మంచిదే. "మా సంఘము ఒక కూటమును నిర్వహిస్తున్నది. మాకు ఇంతమంది సభ్యులు కావాలంటారు."

దానికి వ్యతిరేకంగా ఏమీ లేదు. అది మంచిదే. అయితే అది కేవలం వాతావరణమైయున్నది. అవి కేవలం ఒక ముసలి కోడి ఈకలు కావచ్చును. అయితే అక్కడ మీరు ఒక సరియైన వాతావరణములోనికి వెళ్ళినట్లైతే, మీరు ఒక పక్షిరాజు గుడ్డుయైనట్లైతే అది ఒక పక్షిరాజు పిల్ల బయటకు వచ్చేటట్లు చేస్తుంది. మరియు దానిని చూడటానికి మీరు దేవునిచేత ముందుగా నిర్ణయించబడితే, మీరు దానిని చూడకుండా ఉండలేరు, మీరు ఒక పునరుత్థానములో బయటకు వస్తున్నారు. బ్యాప్టిస్టు పుట్టినది ఆ విధంగానేయైయున్నది, మెథడిస్టు పుట్టినది ఆ విధంగానేయైయున్నది, ఆ దినముయొక్క పునరుత్థానములో పుట్టారు, కానీ వారు ఒక పక్షిరాజుగా ఎగరడానికి బదులు ఒక కోడి దగ్గరకే వెళ్ళారు.

147 ఈ మధ్యనే నేను చెప్పినట్లుగా, టూసాన్ నుండి వెళ్తూ, నేను చాలా వింతైన ఒక విషయమును గమనించాను. అక్కడ ఒక తీగె మీద ఒక డేగ కూర్చొనియుండటాన్ని నేను చూశాను. ఆ డేగ దాని గుర్తింపును ఎప్పుడో కోల్పోయినది. ఇదివరకు అది పక్షిరాజుకి దగ్గర స్థాయిలో ఉండే ఒక పక్షియైయున్నది. అది పక్షిరాజును వెంబడించలేదు; లేదు, ఏ విధంగా కూడా అది అట్లు చేయలేదు. ఏది కూడా పక్షిరాజును వెంబడించలేదు. అయితే అది ఒక డేగయైయున్నది.

148 క్రీస్తు పక్షిరాజైయున్నాడు, మరియు సంఘము కనీసం డేగయైనా అయ్యుండవలసియున్నది. అవి వేరే ఏ పక్షులుకంటె కూడా ఎత్తులో ఎగురగలవు. అయితే ఆ డేగ మెతకబడిపోయింది. అది దాని గుర్తింపును కోల్పోయినది. అది టెలిఫోన్ తీగెల మీద కూర్చొని మరియు చచ్చిపోయిన కుందేలు కొరకు వేచిచూస్తుంది. ఒక డేగవలె ఎగరడానికిబదులు, అది ఒక రాబందువలె గెంతుతుంది.

149 ఓ, నా సహోదరుడా, సహోదరీ, నా స్వంత ప్రియమైన ప్రజలైనట్టి, పెంతెకొస్తు ప్రజలారా! సంఘము దాని గుర్తింపు కోల్పోతున్నది. తాజా మన్నా కొరకు, సుదూరాన్న ఆ గగనవీధులలో ఎగరడానికిబదులు, అది క్రిందకు దిగివచ్చి మరియు ఏదో చచ్చిపోయిన నామకార్థ మతసిద్ధాంతము మీద ఆధారపడుచున్నది.

150 ఇదివరకు ఒక డేగ దాని స్వంత మన్నాను వేటాడుకునేది, కానీ ఈనాడు వాహనాలు గ్రుద్ది చంపినవాటిని మరియు రాబందులు తినే ఆహారాన్ని అది తీసుకుంటున్నది. అది ఒక రాబందువలె గెంతుతుంది. అది ఒక రాబందువలె అగుపిస్తుంది.

151 నవనాగరికత లోకంలో మనల్ని మనము ఎంతగానో అలంకరించుకున్నాము, మన స్త్రీలు తమ వెంట్రుకలను కత్తిరించుకుంటున్నారు, మరియు నిక్కర్లను ధరించుకుంటున్నారు, మన పురుషులు ప్రసంగ వేదిక మీద నిలబడి సత్యాన్ని చెప్పడానికి తగిన ధైర్యమును కలిగిలేరు. వాక్యముపట్ల మనమెప్పుడో మెతకబడిపోయాము.

152 ఓ దేవా, పరిశుద్ధాత్మను పంపి మరియు ఎక్కడో ఒక దగ్గర ఆ పక్షిరాజులను కనుగొనుము, టెలిఫోన్ తీగెల మీద కూర్చొని మరియు సండేస్కూల్ సాహిత్యం కొరకు ఎదురుచూసేవి కాదు గాని, ఏమి జరిగినను, ఖచ్చితంగా నిలబడటానికి

సిద్ధంగా ఉండి, అంతుచిక్కని ఎత్తులలోనికి ఎగిరిపోయేవాటిని కనుగొనుము. నన్ను వాక్యమును తీసుకోనిమ్ము, మరియు పరిశుద్ధాత్మయొక్క శక్తి మరియు దృష్టాంతముల తాజాదనములో దానిని తీసుకోనిమ్ము. సంభావ్యతలు ఉన్న ఒక ఈస్టరు, ఒక పునరుత్థానము మనకు అవసరమైయున్నది. నా స్నేహితుడా, నీవు గనుక లోకముయొక్క అటువంటి కుళ్ళిపోయినవాటితో తృప్తిచెందావంటే, ఏదో తప్పున్నది.

153 నా సహోదరీ, నా సహోదరుడా, అసలు మరలా ఒక ఈస్టరును చూడటానికి నేను బ్రతికియుండకపోవచ్చును అని ఎరిగియుండి, దైవికమైన భయముతో, నన్ను మీకు దీనిని చెప్పనివ్వండి. కానీ ఒక్క విషయం మాత్రం ఖచ్చితము, ముందుగా నియమించబడిన అసలైన దేవుని కుమారుడు, దేవునియొక్క వాక్యము ద్వారా, దేవునియొక్క ఆ స్వరమును విన్నప్పుడు, అతడు లేచి మరియు దానిని కలుసుకోడానికి వెళ్తాడు. అతడు అసలైన సజీవమైన వాక్యమును కలుసుకోబోతున్నాడనుటకు, అది సంభావ్యతయైయున్నది. ఆయన ఏమైయున్నాడో, అలాగే వధువు పెండ్లి కుమారుడిని కలుసుకుంటుంది. ఆమె ఆయన శరీరములో ఒక భాగమైయున్నది.

154 గమనించండి, మనము ఎప్పటినుండో, మన గుర్తింపులను కోల్పోతున్నాము. మనం బుధవారం రాత్రి వస్తాము, మనలో కొందరం వస్తాము. మిగతావారు సూజీని ఎవరు ప్రేమిస్తున్నారు అనేదానిని చూడటానికి ఇంటివద్దనే ఉంటారు, టీవీలు, అన్ని విధములైన లోక కార్యములు, మిమ్మల్ని సంఘానికి దూరంగా ఉంచడానికి, అన్ని రకాల వినోదాలు ఉన్నాయి. మనం ఎప్పుడో దానిని కోల్పోయాము.

155 మన సెమినరీలు, మన పాఠశాలలు, ఒక ప్రార్థనా కూడికయొక్క స్థానములో, ఎంతో వేదపాండిత్యము గల ఆకతాయివారి గుంపును, మరియు—మరియు వినోదమును మరియు సమస్తమును సంఘములో ప్రవేశపెడుతున్నాయి. మనం ఆ వస్త్రాలను అలవరచుకొని మరియు ఆ ఆధునికవాది ఏమి చేయడానికి ప్రయత్నిస్తాడో దానిని జరిగించడానికి ప్రయత్నిస్తున్నాము. దాని ద్వారా మీరు వారిని ఎన్నడూ జయించలేరు. వారు అటువంటివాటిని మీరు కలిగియున్నదానికంటే ఎక్కువే కలిగియున్నారు. మీ స్థలములో... వారి స్థలములో మీకు ఎటువంటి పని లేదు. ఎక్కడైతే నిజమైన బాప్తిస్మము, నిజమైన పునరుత్థానపు శక్తి ప్రకాశిస్తున్నదో, అట్టి మీ స్థలములోనికే వారిని రానివ్వండి. వారివంటి సంఘమును కట్టడానికి ప్రయత్నించకండి. అటువంటి ఒక సంఘకాపరిని కలిగియుండుటకు ప్రయత్నించకండి. దీనిని, దానిని, ఆ మరొకదానిని చేయడానికైనా, లేదా లోకముతో సహకరించడానికైనా ప్రయత్నించకండి. వారు హాలీవుడ్ తో మెరుస్తారు.

156 అయితే నిజమైన సువార్త శక్తితో ప్రకాశిస్తుంది. పక్షిరాజులు దానిని వింటాయి. అవి ఒక మెరుపు కొరకు వెదకవు. అవి ఒక ప్రకాశము కొరకు వెదుకుతాయి. దీనత్వముతో ప్రకాశించడం, ప్రేమతో ప్రకాశించడం, శక్తితో ప్రకాశించడం, నిజమైన పక్షిరాజు దానికొరకే వెదుకుతుంది. మీరు ఒక పెరడులో గెలికి దానిని సంతోషపరచలేరు. దానిని ఆ విధంగా సంతోషపరచడం అతని

వల్ల కాదు. మీరు అటువంటిదానిని ఎన్నడూ దానికి చెప్పలేరు, ఎందుకంటే అది దానిని నమ్మదు.

157 "నేను మృతుడనైతిని గాని, తిరిగి జీవించుచున్నాను," అని ఆకాశము నుండి ఆ స్వరమును కేకవేయనివ్వండి, అప్పుడు ఏదో జరుగుతుంది. "నేను నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాను. మరియు అంత్యదినములలో, సర్వజనుల మీద నన్ను నేను కుమ్మరించుకుంటాను." దేవునికి మహిమ! "మర్త్యమైన మీ భాషను నేను పురిగొల్పుతాను. మర్త్యమైన మీ భాషలను నేను పురిగొల్పుతాను. పునరుత్థానములో నేను మిమ్మల్ని నాతో కూడా తీసుకురాబోతున్నానని నేను మీకు సాక్ష్యాధారమును ఇస్తాను." ఆకలిగొంటున్న-హృదయము గల పక్షిరాజులు వాటికి సాధ్యమైనంత వేగముగా దానిని పట్టుకుంటాయి. అది, వారు తమకు కలిగినదంతా అమ్మివేసి, దానిని కొనుక్కోడానికి వెళ్ళునట్టి అమూల్యమైన ముత్యమైయున్నది. ఆమేన్.

158 స్నేహితుడా, దేవుడు మనకు సహాయము చేయును గాక. మన సంఘములు వాటి గుర్తింపును కోల్పోతున్నాయి.

ఇప్పుడు మనం త్వరగా కొందరి గురించి చూద్దాము.

159 ఆ శిష్యుల ప్రవర్తనను గమనించండి, భయముతో ఉన్నారు. యేసు సత్యమని వారికి తెలుసు, కాని, మీరు చూడండి, అది ప్రఖ్యాతిగాంచిన ఆలోచనకు, ఆ ఘడియలో ప్రఖ్యాతిగాంచిన మతమునకు వ్యతిరేకముగా ఉన్నది, అది అత్యంత కఠినమైన మతమైయున్నది, స-...పరిసయ్యులు, సద్దూకయ్యులు, మరియు అటువంటివారు దానిలో ఉన్నారు, వారి మత తెగలు, గుంపులు, మరియు సంఘశాఖలు ఉన్నాయి. వారు——వారు ఆ "మతబేధమునకు" వ్యతిరేకంగా ఉన్నారు. అయితే యేసు గుర్తించబడిన వాక్యమైయున్నాడు.

160 మరియు యేసు ఆత్మ రూపములో, పరిశుద్ధాత్మయైయున్నాడు. "కొంతకాలమైన తర్వాత లోకము నన్ను మరి ఎన్నడును చూడదు. మీరు నన్ను చూస్తారు," శరీరమును కాదు; ఆయనలో ఉన్న జీవమునైయున్నది. దేవుడు సంఘముపై ఉన్నాడు, అప్పుడాయన చేసినట్లుగానే, విధేయులైన కుమారులను పిలువడానికైయున్నది.

161 "నేనెల్లప్పుడు నా తండ్రికి ఇష్టమైనదానినే చేస్తాను. నాలో పాపమున్నదని మీలో ఎవరు ఆరోపించగలరు?" మరో మాటలో చెప్పాలంటే, మరి పాపము అనగా "అవిశ్వాసమైయున్నది." "నా గురించి వాక్యము చెప్పినవాటిలో, దేనిని నేను చేయలేదు?" విషయం అదేయైయున్నది. "నేను ఏమి చేస్తానని వాక్యము చెప్పిందో, దానిని నేను ఎక్కడ చేయలేదో నాకు చూపించండి. ఎవరు నా మీద నేరము మోపగలరు? నా వైపు వ్రేలు చూపించి, మరియు నేను నా తండ్రి వాక్యమును నెరవేర్చలేదని మీలో ఎవరు చెప్పగలరు?" ఓ, పెంతెకొస్తు సంఘము ఆ స్థానానికి వచ్చినప్పుడు ఎలాగుంటుందో! "నాలో అవిశ్వాసమున్నదని ఎవరు నేరారోపణ చేయగలరు?"

162 ఓ, క్రైస్తవులారా, ఒక డేగ వలె కాదు గానీ, ఒక పక్షిరాజుగా గుర్తించబడండి. డేగ మెతకబారినది, అది క్రిందకు దిగివస్తుంది. ఒక పక్షిరాజు ఆ విధంగా చేయడాన్ని మీరెన్నడూ చూడలేరు. అది ఎన్నడూ ఆ విధంగా చేయదు. అది

నీలి ఆకాశములోనుండి, దాని స్వంత ఆహారము వేటాడుకుంటుంది. అది ఆ ఆహారమును చూడగలిగే విధంగా దేవుడు దానిని నిర్మించాడు. ఏదో ఒక చచ్చిపోయినదానిని కాదు గాని, అది తాజా మన్నాను తెచ్చుకుంటుంది.

163 హెబ్రీయులు, వారు అరణ్య మార్గముగుండా దాటి వెళ్ళినప్పుడు, వారు, చచ్చిపోయిన మన్నాను తినడానికి ప్రయత్నించారు. అది మురిగిపోయినది. దానిలో——దానిలో పురుగులు ఉన్నాయి. దాని అర్థమేమిటో మీకు తెలుసా. అది అసలు కలుషితమైపోయినది, కుళ్ళిపోయినది. దానిలో పురుగులు తయారైనవి.

164 సంవత్సరాల క్రితం చచ్చిపోయినటువంటి ఆహారాన్ని నేనెందుకు తింటాను? అది చూడటానికి సరియైన రూపములోను ఆకారములోనూ ఉండవచ్చును, కానీ అది తాజా ఆహారము కాదు. మనము ప్రతీ తరములోను ఆహారమును, నూతనముగా పొందుకోవలసియున్నాము. ఆ ప్రకారమే పక్షిరాజు ఆ ఆహారమును వెదకుతుంది, మనం మన ప్రయాణములో ఉండగా, ప్రతీ తరములో అలాగే పొందుకోవలసియున్నాము. గమనించండి.

165 ఇప్పుడు మనం మరలా కొంతమందిని తీసుకుందాం. మనం పాత నిబంధనలోని కొందరు ప్రవక్తలను తీసుకొని, వారేమి చేశారో చూద్దాము.

166 మొదటిగా మనము స్తెఫనును చూద్దాము, ఆ సన్హేద్రిన్ సభ యెదుట స్తెఫను ఏ విధంగా ఉన్నాడో చూద్దాము. ఆ సభవారు అతణ్ణి అక్కడికి తెచ్చినప్పుడు, అక్కడున్న విశ్వాసులయొక్క, లేదా విశ్వాసులని చెప్పుకునే వారియొక్క ఆ మహాసభ, అతణ్ణి అక్కడికి తెచ్చి మరియు అతణ్ణి ఖండించడానికి ప్రయత్నించారు. "ఏంటీ," అతడు ఇట్లన్నాడు, "వంచనిమెడలు గలవారలారా, హృదయమునందు మరియు చెవులయందు సున్నతి పొందనివారలారా, మీరు ఎల్లప్పుడూ పరిశుద్ధాత్మను ఎదురించుచున్నారు." మరదే ఆ నిత్యజీవమైయున్నది. "గడిచిన కాలమందు మీ పితరులు ప్రవక్తలపట్ల దానిని చేసినట్లే, ఈనాడు మీరు దానిని చేస్తున్నారు." మరియు వారు అతడిని చూచి పండ్లు కొరికారు. వారు దానిని వినగోరలేదు. అతడు వారి మతసిద్ధాంతమునకు వ్యతిరేకంగా ఉన్నాడు. అతడు వారి సంఘుశాఖలకు వ్యతిరేకంగా ఉన్నాడు. మరియు వారు అతణ్ణి మరణమయ్యేంతగా రాళ్ళతో కొట్టారు. మరియు అతడు తన చేతులను పైకెత్తి, ఆకాశము వైపు కన్నులెత్తి, "ఆకాశము తెరువబడుటయు, యేసు కుడిపార్శ్వమందు నిలబడియుండుటయు నేను చూస్తున్నాను," అని అన్నాడు. ఎందుకు? అతడు తనను యేసు రొమ్ముమొద్దకు తీసుకెళ్ళినట్టి, ఆ పునరుత్థానమును, పురిగొల్పేశక్తిని అతనియందు కలిగియున్నాడు.

167 గమనించండి, ఇప్పుడు త్వరపడదాము. అక్కడ ఒక గొప్ప ఉజ్జీవములో ఉన్న, ఫిలిప్పును చూడండి. ఒక ఉజ్జీవమును కలిగియుండి ఇంకేంటీ, ఆ సంఘములు మరియు అక్కడున్న ప్రతిదాని మధ్య ఒక గొప్ప సహకారమును కలిగియుంటే, ఏ మనుష్యుడైనా దానిని చేయడానికి ధైర్యము చేయలేడు. ఒక గొప్ప ఉజ్జీవమును కలిగియుంటున్నాడు. మరియు దేవునియొక్క పురిగొల్పే శక్తి అతనితో మాట్లాడి, ఇట్లన్నది, "స్తెఫను..." అది ఇట్లు చెప్పియుండవచ్చును, "నీవు ఒక గొప్ప ఉజ్జీవమును కలిగియుంటున్నావు, కానీ నీవు మాట్లాడవలసిన ఒక వ్యక్తిని నేను కలిగియున్నాను."

168 మరియు అది ఏమైనా గాని, ఎంత విమర్శ వచ్చినా గాని, స్తెఫను విధేయుడయ్యాడు. "ఓ, స్తెఫనూ, నీవు వెళ్ళలేవు."

"అయితే, నేను వెళ్ళగలను. దేవుడు ఆ విధంగా చెప్పాడు."

169 మరియు అతడు అరణ్యములోనికి వెళ్ళాడు, మరియు బయట అక్కడ అతడు ఈ నపుంసకుడిని కనుగొన్నాడు. మరియు ఏమి జరిగినది? అతడు ఇట్లన్నాడు, "ఆ...యేసు దేవుని కుమారుడని, నీవు నీ హృదయమంతటితో నమ్మినట్లైతే, నేను నీకు బాప్తిస్మమిస్తాను." అతడు అతనికి బాప్తిస్మము ఇచ్చినప్పుడు...

170 చూడండి. వేలమంది ప్రజలు ఉన్న ఒక ఉజ్జీవమును విడిచిపెట్టి, అరణ్యములో, ఒక్క మనిషి దగ్గరకు వెళ్ళడానికి, అతడు ఈ పులిగొల్పేశక్తిచేత పులిగొల్పబడ్డాడు. ఓ, అది కారణములన్నిటికీ వ్యతిరేకముగా ఉంటుంది. చూడండి? "ఏంటీ, ఇక్కడ పదివేలమంది నిన్ను కోరుతున్నారు." కానీ బయట అక్కడ, ఒక్కరు నీ అవసరత కలిగియున్నారు. చూశారా? మరియు పులిగొల్పేశక్తి అతణ్ణి దేవుడు ఏర్పాటుచేసిన స్థలమునకు పంపించినది. హల్లెలూయా!

171 స్త్రీ పురుషులారా, అది మిమ్మల్ని లేచి నిలబడేటట్లు చేస్తుంది. అది మీరేమి చేయాలని దేవుడు కోరుతున్నాడో అట్టి కార్యములను మీ చేత చేపిస్తుంది. దాని గురించి ఇతరులు ఏమి చెప్పినా నాకు లెక్కలేదు. "ఓ, ఆ వ్యక్తి తన మతిస్థిమితం కోల్పోయాడు. రాత్రంతా ప్రార్థన చేస్తారు; వారు బైబిలును చదువుతారు," అని పొరుగువాడు అంటాడు. వారు ఏమి చెప్పినా నాకు లెక్కలేదు. దేవుడు మిమ్మల్ని ఏమి చేయడానికి పిలిచాడో అదే ముఖ్యమైనది. అది నిజం. "ఓ, మనము ఈ పాతకాలపు పెంతెకొస్తు ఉజ్జీవ కూటములను కలిగియుండలేము, అని వారంటారు." ఓ, అవును, మనము కూడా, కలిగియుండగలము. మీరు వాటిని మీలోనే కలిగియుండవచ్చును. మరియు మిగతావారు ఏమనుకున్నా లెక్కలేదు, దేవునిలో, మీరు అధికులైయున్నారు.

172 గమనించండి, విధేయులైన తర్వాత. ఇప్పుడు జాగ్రత్తగా వినండి. ఆయన వాక్యము చొప్పున, దేవునికి విధేయుడైన తర్వాత, అతడు తనకు అప్పజెప్పబడిన పనిని నిర్వర్తించినప్పుడు, పెంతెకొస్తువద్ద తాను పొందిన ఆ పులిగొల్పేశక్తి అతణ్ణి తీసుకొనిపోయినది, అతని శరీరాన్ని పులిగొల్పినది. అనేక మైళ్ళ దూరం వరకు, అతడు ఆత్మలో కొనిపోబడ్డాడు, మరియు ఎక్కడో మరొక ప్రాంతములో కనుగొనబడ్డాడు. దేవునియొక్క పులిగొల్పే శక్తి! మరియు మనము పెంతెకొస్తులమైతే, "యేసును మృతులలో నుండి లేపిన అదే శక్తి, అది మీ మర్త్యమైన శరీరములలో నివసించినట్లైతే." చూశారా? మంచిది. గమనించండి.

173 ఇదే పులిగొల్పు శక్తిని గలిగిన ఇంకొక వ్యక్తిని మనం తీసుకుందాము. చాలా కాలం క్రితం, హనోకు అను పేరుగల ఒక మనుష్యుడున్నాడు. ఒక క్రొత్తది వచ్చినప్పుడు, ఏదైనా క్రొత్తది వచ్చి మరియు, "మంచిది, ఇప్పుడు మనము పాత బడికి వెళ్ళవలసియున్నది, లేదా ఇది, అది, లేదా ఆ ఇంకొకటి చేయవలసియున్నది" అని చెప్పినప్పటికీ, హనోకు నేరుగా దేవునితో నడిచాడు. దేవుడు ఏమి చేయమని చెప్పినా, హనోకు ఒక్క మాటనైనా ఎన్నడూ తప్పిపోలేదు. అతడు దేవునితో నడిచాడు. అతడు ఏమైయున్నాడు? అతడు

దేవుని కుమారుడైయున్నాడు. అతడు ఆ దినమునకు పిలువబడిన ఒక పక్షిరాజుయైయున్నాడు.

174 మరియు సమయం వచ్చినప్పుడు, అతడు ఆ పురిగొల్పే శక్తితో పూర్తిగా నిండియున్నాడు! గుర్తుంచుకోండి, అతడు ఐదు వందల సంవత్సరాలు, లేదా అంతకంటే ఎక్కువ కాలమే దేవునితో నడిచాడు, మరియు ఒక్కసారి కూడా అతడు ఆయన మాటను తప్పిపోలేదు. ఒక్కసారి కూడా అతడు తప్పుగా ప్రవర్తించలేదు. అతడు తన సాక్ష్యమును కాపాడుకోవడం తప్ప మరొకటి చేయలేదు. దేవుడు అతనికి చేయమని చెప్పిన ప్రతిదానిని, అతడు వెళ్ళి మరియు దానిని చేశాడు. దాని గురించి ఎటువంటి వాదన చేయలేదు, అతడు కేవలం వెళ్ళి మరియు దానిని చేశాడు. ఇతరులు ఏమనుకున్నా గాని, అతడు వెళ్ళి మరియు దానిని చేశాడు. ఎందుకని? అతడు ఆ పురిగొల్పే శక్తితో పూర్తిగా నిండియున్నాడు. మరియు ఆ వృద్ధుడు చనిపోవలసిన సమయం వచ్చినప్పుడు, దేవుడు నిచ్చెనను క్రిందికి పంపాడు అంతే మరి అతడు నడుచుకుంటూ గృహమునకు వెళ్ళిపోయాడు. ఆయన అతణ్ణి పురిగొల్పాడు, మరియు అతని మర్త్యమైన శరీరాన్ని ఎత్తబడుటలోకి తీసుకెళ్ళాడు. ఆమేన్. మరదే ఆ పురిగొల్పు శక్తియైయున్నది.

175 భూమి మీద అతని పని ముగిసిన తర్వాత, ఏలీయాను గమనించండి. అతడు ఆ పురిగొల్పే శక్తితో ఎంతగా నిండియున్నాడంటే, అతడు తన దినములోని ఆ జ్యాకి కెనెడీ జుట్టు కత్తిరింపులను ఖండించాడు. ఆ పాత యెజెబెలు గురించి అతడు ఏమనుకుంటున్నాడన్నది ఆమెతో చెప్పాడు. అతడు ఆ బోధకులకు మరియు యాజకులకు ఏది ఒప్పో ఏది తప్పో చెప్పాడు, మరియు వారు అతణ్ణి నమ్మలేదు. అయితే అతడు ముఖానికి-రంగులు పులుముకున్న ఆ స్త్రీలను మరియు అట్టి కార్యములను, తీవ్రంగా ఖండించాడు. మరియు అతడు పురిగొల్పే శక్తితో ఎంతగా నిండియున్నాడంటే ఏదియు అతనికి హాని చేయలేకపోయినది. దేవుడు అతణ్ణి ఆకాశము నుండి పోషించాడు, అతణ్ణి బయటకు తీసుకెళ్ళి మరియు ఒక ప్రక్కకు ఉంచాడు. మరియు అతడు పురిగొల్పే శక్తితో ఎంతగా నిండియున్నాడంటే, మరణ సమయము వచ్చినప్పుడు, యొర్దాను తెరువబడినది, మరియు అతడు నడుచుకుంటూ వెళ్ళాడు, ఒక రథము క్రిందికి పంపబడినది మరియు అతణ్ణి గృహమునకు తీసుకెళ్ళింది, ఆ పురిగొల్పే శక్తితో ఎంతగానో నిండియున్నాడు. అతడు ఒక నిజమైన, అసలైన దేవుని కుమారుడయ్యాడు. అవునండి.

176 గమనించండి, అతని తర్వాత వచ్చిన ఒకతను ఉన్నాడు, మరియు అతని పేరు ఎలీషా. మరియు ఎలీషా ఈ పురిగొల్పే శక్తిని, రెండంతలుగా కలిగియున్నాడు. చూశారా? అతడు దానిని రెండింతలుగా కలిగియున్నాడు. ఇప్పుడు, అతడు దాదాపు ఎనభై సంవత్సరాలు బోధించాడు, లేదా అతనికి ఎనభై సంవత్సరాల వయస్సు వచ్చేవరకు బ్రతికాడు. అతడు అనారోగ్యముచెంది మరణించాడు. ఇప్పుడు, అతడు గృహమునకు ఏలీయా వెళ్ళినరీతిగా వెళ్ళలేదు. చూశారా? అక్కడ వారిద్దరు కూడా సంఘములో చూపించబడ్డారు; కొందరు పరిశుద్ధులు వెళ్తారు, మరియు కొందరు విశ్రాంతిలో ఉంటారు. అయితే గమనించండి, ఏలీయా ఎత్తబడుటలో కొనిపోబడియుండగా; పిదప ఎలీషా, పూర్తిగా పురిగొల్పే శక్తితో నిండినవాడై, దేవునియందు నిద్రించాడు. సరిగ్గా అతడు చనిపోడానికిముందు

అతని ప్రవచనాన్ని గమనించండి. చూశారా?

177 ఇప్పుడు, నన్ను మీకు చూపించనివ్వండి. మీరు చనిపోయారా, లేదా మీరు ఎక్కడ ఉన్నారన్నది నేను లెక్కచేయను, ఆ పురిగొల్పే శక్తి ఎన్నడూ విడిచిపెట్టదు. అతడు చనిపోయిన అనేక సంవత్సరాల తర్వాత, అతని మాంసము కుళ్ళిపోయినది, చర్మపు పురుగులు దానిని తినివేసినవి. అయితే ఒక రోజు, వారు ఒక చనిపోయిన వ్యక్తిని మోసుకొనివెళ్తూ, మరి అతణ్ణి ఆ ఎముకల మీద విసిరేశారు, మరియు అక్కడ పురిగొల్పే శక్తి ఎంతగా ఉందంటే ఆ వ్యక్తి తిరిగి ప్రాణం పొందుకున్నాడు. హల్లెలూయా! అతణ్ణి మృతులలో నుండి లేపినది, ఎందుకనగా ఆ దేవునియొక్క భక్తుని మీద ఉన్న ఆ పురిగొల్పే శక్తి, అతణ్ణి ఎన్నడూ విడిచిపెట్టలేదు, సరిగ్గా ఆ ఎముకల మీద నిలిచియున్నది.

178 ఓ, గుర్తుంచుకోండి, మనము ఆయనయొక్క వధువైయున్నట్లైతే, మనము అయన మాంసములో మాంసము, ఆయన ఎముకలలో ఎముకయైయున్నాము. మరణము ఆ పురిగొల్పే శక్తిని అసలు ఏ విధంగాను ఆటంకపరచదు. "చర్మపు పురుగులు ఈ శరీరాన్ని నాశనం చేసినా గానీ, నా శరీరముతోనే నేను దేవుని చూచెదను." దేవునికి మహిమ! ఎటువంటి ఒక...ఏమి చెప్పాలో నాకు తెలియడంలేదు. యాభై-ఆరు సంవత్సరాల వయస్సు కలిగియుండి, అతి త్వరలో నేను నా చివరి ఘడియను చూస్తానని ఎరిగియున్న, నావంటి ఒక వృద్ధునికి అది ఎటువంటి ఒక నిరీక్షణ కదా.

179 ఒక చిన్న పిల్లవాడిగా ఉన్నప్పటినుండి నేనిక్కడ నిలబడి, దీనిని ప్రకటించుటకు ప్రయత్నిస్తూ ఉన్నాను. అయితే నా యందు, నేను ఏ మంచితనమును కలిగిలేనని నాకు తెలుసు, నేను చేసినది ఏమీ లేదు, కానీ ఆ పురిగొల్పేశక్తి నా యందున్నది; ఒక యౌవనస్థుడిగా, ఒక రోజున లోకముయొక్క కార్యములనుండి అది నన్ను నిత్యజీవములోనికి పురిగొల్పినది. ఓ, ఎటువంటి సంగతులు జరిగినవో కదా! నేను దర్శనములు చూశాను, జరగబోయే సంగతులను ముందుగానే చెప్పాను. ఇప్పటివరకు ఆయన ఎన్నడూ దేనిని విఫలము కానివ్వలేదు. నేను ఇతర భాషలలో మాట్లాడాను. నేను ప్రవచించాను. నాయందు నివసించిన దేవుని ఆత్మ ద్వారా నేను ఆ కార్యములను చేశాను. అది పురిగొల్పే శక్తియైయున్నది. నాకు తెలుసు ఏదో ఒక రోజున...

180 ఇప్పుడు నా విమోచకుడు జీవించుచున్నాడు. మరియు ఒక దినమున ఆయన వచ్చినప్పుడు, ఆకాశములో ఆయనను కలుసుకోడానికి, ఈ ఎముకలు తిరిగిలేస్తాయి. మీరు నన్ను సముద్రంలో పాతిపెట్టవచ్చును, మీకిష్టమొచ్చిన చోట, కాల్చివేయవచ్చును. ఆ పురిగొల్పే శక్తి మాత్రం నిత్యమైనది. వ్యూ! నేను ఈస్టరును ఇప్పుడే అనుభవిస్తున్నాను. అవును, అయ్యా. నేను కొన్ని సంవత్సరాలుగా దానిని కలిగియున్నాను. అది నాలో ఉన్నది.

181 అది మీలో ఉన్నది. మీలో గనుక, యేసును మృతులలో నుండి లేపిన ఆత్మ గనుక, మర్త్యమైన మీ శరీరములలో నివసించినట్లైతే, అది మిమ్మల్ని లోకసంబంధమైన కార్యముల నుండి దేవునియొక్క వాక్యమునొద్దకు మాత్రమే పురిగొల్పినది. అది మిమ్మల్ని ఈ జీవము నుండి నిత్యజీవమునకు పురిగొల్పినది. ఒకప్పుడు పాపములచేతను మరియు అపరాధములచేతను చచ్చినవారైన మీరు, క్రీస్తుయేసుతో కూడా పరలోకపు స్థలములలో కూర్చోడానికి ఇప్పుడు ఏకముగా

పురిగొల్పబడినారు, పైనుండి వచ్చిన మన్నాపై విందారగిస్తూ, దేవునియొక్క హస్తము ప్రత్యక్షపరచబడి, ఈ దినముయొక్క వాగ్దానమును ఋజువు చేయడాన్ని చూస్తున్నారు.

182 “నోవహు దినములలో జరిగినట్లు, మనుష్యకుమారుని రాకడలోను జరుగును. వారు తినుచు, త్రాగుచు, పెండ్లాడుచు, పెండ్లి కియ్యబడుచు నుండిరి. మరియు లోతు దినములలో జరిగినట్లుగా, ఆ ప్రకారమే మనుష్యకుమారుడు భూమి మీద ప్రత్యక్షపరచబడు ఘడియలలో జరుగును,” ఇక ఎంత మాత్రము, దేవుని కుమారుడు కాదు. “మనుష్యకుమారుడు,” అంత్య దినము కొరకు ప్రవచనాత్మకమైన వర్తమానముగా తిరిగి వస్తాడు అది ఆ పక్షిరాజు ఎగురుతుండే కాలములోయైయున్నది; సింహమప్పుడు కాదు; బల్యర్పణ కాలములోని ఎద్దప్పుడు కాదు. చూశారా?

183 ప్రతీసారి, లోకములోని రాజకీయ శక్తియొక్క సవాలును ఎదుర్కోడానికి ఒక మతపరమైన శక్తి బయలువెళ్ళినది. మతపరమైన శక్తియైన, సింహము లేచినప్పుడు, అది రోమా శక్తిని ఎదుర్కోడానికి వెళ్ళినది.

184 మరియు పిదప బల్యర్పణ ఘడియ వచ్చినప్పుడు, ఎద్దు బయలువెళ్ళినది, ఎందుకనగా అది ప్రభువుయొక్క బల్యర్పణ జంతువైయున్నది.

185 ఆ తర్వాత సంఘకాలములగుండా, సంస్కర్తలు వచ్చారు, మనుష్యుని ముఖము వచ్చినది. మరియు ఆ సంస్కర్తలు లూథర్, వెస్లీ మొదలుకొని, ఓ, కాల్విన్ వరకు, ఇంకా అలాగే, పెంతెకొస్తు కాలమువరకు వచ్చారు.

186 కానీ బయలువెళ్ళిన ఆఖరి వర్తమానంలో, ఒక ఎగురుచున్న పక్షిరాజు వచ్చినది. ఇది పక్షిరాజు కాలమైయున్నది, బయలుపరచబడే కాలమైయున్నది, దేవునియొక్క వాక్యము ప్రత్యక్షపరచబడి, దేవునియొక్క వాక్యము ఋజువు చేయబడే కాలమైయున్నది. ఓ, పిల్లలారా, ఈ పరిశుద్ధాత్మ బాప్తిస్మములోనికి నడిచిరండి. లోపలికి వచ్చి మరియు మీ హృదయమంతటితో దానిని నమ్మండి, దేవుడు మిమ్మల్ని నింపుతాడు.

187 ఇప్పుడు ఇక్కడ చూడండి. ఇప్పుడు, మనమిట్లు కనుగొంటాము, గుర్తుంచుకోండి, “మనము ఆయన మాంసములో మాంసము, మరియు ఆయన ఎముకలో ఎముకయైయున్నాము.” దేవుడు ఆయన ఎముకలను మరియు మాంసమును సమాధిలో నుండి లేపినట్లుగానే, సంభావ్యతలు కలిగియున్న ఒక వ్యక్తిని వారు దాచిపెట్టలేరు. మరణము అతణ్ణి తీసుకోజాలదు. యేసు ఇట్లు చెప్పాడు, “తండ్రి నాకు అనుగ్రహించినవారందరూ నా యొద్దకు వచ్చెదరు. అంత్యదినమున నేను వారిని లేపుదును.” ఓ, మై! ఈస్టరు! ఏంటీ, మనము సరిగ్గా ఈస్టరులోనే ఉన్నాము. ఆయన లేచినప్పుడు, మనము ఆయనతో కూడ లేచాము. ఆయన సంగ్రహ హక్కు పత్రమును వెనుకకు పంపించాడు. పరిశుద్ధాత్మ బాప్తిస్మముగా, మనము దానిని పట్టుకొనియున్నాము. “ఆయన నిరంతరము జీవించుచున్నాడు; నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు.” హెబ్రీ 13:8 దానిని ఋజువు చేస్తుంది. ఆయన ఒక్కటేరీతిగా ఉన్నాడు.

188 ఆయనయొక్క మెస్సీయాయిలు, అభిషేకించబడినవారు దానిని నమ్ముతారు. మెస్సీయా అంటే ఏమిటి? మెస్సీయా అంటే ఏమిటి? మెస్సీయా

అంటే "అభిషేకించబడినవాడు." మరియు ఆ దినమునకై అభిషేకించబడినవాడై యుండుటనుబట్టి, దేవుని వాక్యమును నెరవేర్చడనికి, విమోచకునిగా ఉండుటకు, ఆయన మెస్సీయా అయ్యున్నట్లైతే మరియు అభిషేకించబడినవాడైనట్లైతే, మరియు దేవుడు ఆ శరీరమును లేపినట్లైతే, ఆయనయొక్క వధువు కూడా ఈ దినమునకై అభిషేకించబడినదైయున్నది, ఆమె ఇదివరకే పునరుత్థానములో ఆయనతో కూడ లేచినది, ఎందుకనగా, "ఈ ఇద్దరు ఒక్కటైయున్నారు." ఆమేన్.

189 నేను—నేను దానిని చూస్తున్న విధంగా దానిని చెప్పగలిగితే బాగుండునని నేను ఆశపడుతున్నాను. నేను దానిని వివరించగలిగేంత విద్య నాకుంటే బాగుండునని నేననుకుంటున్నాను. చూశారా? మీరు దానిని చూస్తున్నారని నేను—నేను ఆశిస్తున్నాను. మీరు నా భావమును గ్రహించేటట్లు, పరిశుద్ధాత్మయైన దేవుడు దిగివచ్చి, మరియు దానిని మీ హృదయములో పెట్టాలని, నేను ఆశిస్తున్నాను.

190 పునరుత్థానము, మనం ఇప్పుడు పునరుత్థానములో ఉన్నాము. మనము పునరుత్థానములో ఆయనతో కూడ కూర్చొనియున్నాము, అయితే జీవమును కలిగియున్నవారు మాత్రమేయైయున్నారు.

191 జీవమును కలిగిలేనివారు కాదు. వారు దానిని ఎరుగరు. వారు దానిని ఎన్నడూ ఎరుగరు. వారు పరిశుద్ధాత్మను పొందుకుంటున్నామని, రక్షించబడుతున్నామని అనుకుంటూ, నేరుగా అలాగే కొనసాగుతుంటారు, మరియు ఎత్తబడుట ఎప్పుడో జరిగిపోయియుంటుంది. ఆయన ఇట్లన్నాడు, "ఏలీయా ఇదివరకే వచ్చాడు, మరియు వారు అతనికి ఆ విధంగా చేశారు, మరియు మీరు దానిని ఎరుగకయున్నారు." చూశారా?

192 గమనించండి. మరణము దేవునియొక్క పులిగోల్పే శక్తిని ఆపదు. గమనించండి. మరణము దానిని ఆపజాలదు.

193 మీరు ఇట్లంటారు, "మంచిది, మా అమ్మ ఆత్మ-నింపుదల గల స్త్రీయైయున్నది. మా నాన్న, మా నాన్న లాగా అంతగా శక్తితో నింపబడిన వ్యక్తిని నేనెన్నడూ చూడలేదు. కానీ సహోదరుడా బ్రెన్హామ్, అతడు చనిపోయాడు." నిజమే. అది పులిగోల్పే శక్తిని ఆపలేదు.

194 మోషే ఆ పులిగోల్పే శక్తిని కలిగియున్నాడు. మీరు దానిని నమ్ముతారా? యేసు వచ్చేవరకు, భూమి మీద అతనివంటి మనుష్యుడు ఒక్కడైనా లేడు. ఏలయనగా అతడు దర్శనములను చూడటం మాత్రమే కాదు గాని, అతడు దేవునితో ముఖా-ముఖిగా మాట్లాడినాడు.

195 చివరకు ప్రవక్తినియైన మిర్యాము, ఒక రోజు అతని మాటను వ్యతిరేకించినది. ఆయన ఇట్లన్నాడు, "నీవు దేవునికి భయపడటంలేదా? నా సేవకుడైన మోషే గురించి, ఆలోచించుము. ఈ ఘడియవరకు, అతనివంటివారు ప్రపంచములో ఎవ్వరూ లేరు. మోషేవంటి వారు ఎవ్వరును ఎన్నడును లేరు. నేను మోషేతో మాట్లాడుతాను. సత్యము కానిదానిని, అతడు ఎన్నడైనా పలికాడా? చూశారా? నేను మోషేతో మాట్లాడుతాను. నీవు దేవునికి భయపడటంలేదా? అతనికి విరోధముగా ఒక్క మాటయైనా మాట్లాడవద్దు." మరియు సరిగ్గా అప్పుడే ఆమె

కుష్ఠు వ్యాధితో మొత్తబడినది మరియు—మరియు మరణావస్థలో ఉన్నది. ఆ తర్వాత, ఆమె ఎంతోకాలం బ్రతుకలేదు. మోషే ఆమె కొరకు ప్రార్థించాడు.

196 మరియు నూట ఇరవై సంవత్సరాల పరిచర్య తర్వాత, మోషే పర్వతమును ఎక్కాడు, లేదా ఎనభై సంవత్సరాల పరిచర్య తర్వాత; నూట ఇరవై సంవత్సరాల జీవితకాలము తర్వాత, పర్వతాల మీదకు వెళ్ళి మరియు మరణించాడు, మరియు ఆ లోయలో పాతిపెట్టబడ్డాడు. అయితే ఆ పురిగొల్పే శక్తి అతని మీద ఉన్నది. దాదాపు ఎనిమిది వందల సంవత్సరాల తర్వాత, ఇదిగో అతడిక్కడ, రూపాంతర పర్వతము మీద నిలబడియున్నాడు. ఆమేన్. అతడు ఏమిటి? అతడు ఆ పునరుత్థానములో జోడించబడ్డాడు. ఖచ్చితంగా, అతడు జోడించబడ్డాడు. అతడు దేవునియొక్క పురిగొల్పే శక్తిని కలిగియున్నాడు. ఇదిగో అతడక్కడ, నిలబడియున్నాడు.

197 యోబును, అబ్రాహామును, ఇస్సాకును, ఆ పరిశుద్ధులను చూడండి, ఆ పునరుత్థాన దినమున, ఆ ఘనమైన ఉదయము, మరి అది వస్తుందని యోబు మరియు వారందరూ ఎరిగియున్నారు. మరి, అతడు, క్రీస్తుకు ముందు వందల కొలది సంవత్సరాల క్రితమే, "నా విమోచకుడు సజీవుడని నేనెరుగుదును" అని అన్నాడు. వాస్తవంగా, అది, యోబు గ్రంథము ఆదికాండముకంటే ముందే వ్రాయబడిందని, వారంటారు, బైబిలు గ్రంథంలో పురాతనమైన పుస్తకమని అంటారు.

198 మరియు మనం ఇప్పుడు ఎదుర్కుంటున్నట్లే, అతడు అతని శోధనలను ఎదుర్కున్నాడు. మరియు చివరికి, భూమి మీద అతనికి అత్యంత సమీపమైన, అతని భార్య కూడా, "నీవెందుకని దేవుని దూషించి చనిపోకూడదు?" అని అన్నది.

199 అందుకతడు, "బుద్ధిహీనురాలు మాట్లాడినట్లు నీవు మాట్లాడుచున్నావు. యెహోవా ఇచ్చెను, యెహోవా తీసుకొనెను, యెహోవా నామమునకే స్తుతి కలుగునుగాక" అని అన్నాడు.

200 మరియు పిదప దేవుని ఆత్మ అతని మీదకు వచ్చి, మరియు అతడు ప్రవచించడం మొదలుపెట్టినప్పుడు, అతడు ఇట్లన్నాడు, "నా విమోచకుడు సజీవుడనియు, మరియు అంత్యదినములలో ఆయన ఈ భూమిమీద నిలుచుననియు నేనెరుగుదును. చర్మపు పురుగులు ఈ శరీరమును నాశనము చేసినను, నా శరీరములో నేను దేవుని చూసెదను." మరియు తన సమాధి కొరకు అతడు ఒక స్థలమును ఏర్పాటుచేసుకున్నాడు. "మనం ఈ స్థలాన్ని కొందాము," అని అతడన్నాడు. అతడు దానిని కొన్నాడు మరియు తనను అక్కడ పాతిపెట్టారు.

201 ఆ తర్వాత, అబ్రాహాము అను పేరుగల ఒక వ్యక్తి వచ్చాడు. సంఘము ఎదగడము, పైకి రావడము. అబ్రాహాము, మంచిది, ఇప్పుడు, అతడు కూడా దేవునియొక్క సంభావ్యతలను కలిగియున్నాడు, శాశ్వత జీవమును, నిత్యజీవమును కలిగియున్నాడు, ఎందుకంటే దేవుడు అతడిని పిలిచాడు. ఇప్పుడు గమనించండి. అతడు చనిపోయినప్పుడు, లేదా శారా చనిపోయినప్పుడు, అతడు పాలస్తీనాలో, యోబు సమాధి వద్ద, కొంత భూభాగమును కొని మరియు శారాను అక్కడ పాతిపెట్టాడు. అబ్రాహాము

చనిపోయాడు మరియు అతడు శారాతో కూడ పాతిపెట్టబడ్డాడు. అబ్రాహాము ఇస్సాకును కన్నాడు——కన్నాడు.

202 మరియు ఇస్సాకు, అతడు చనిపోయినప్పుడు, సరిగ్గా అదే స్థలములో, అతడు అబ్రాహాముతో కూడ నిద్రించాడు. ఇప్పుడు, ఇస్సాకు యాకోబును కనినప్పుడు...

203 యాకోబు, దిగువున ఐగుప్తులో చనిపోయాడు. అయితే అతడు ఒక ప్రవక్తయైయుండి, ఇప్పుడు, ఈ సంభావ్యతను, ఈ పురిగొల్పే శక్తిని కలిగియుండి, అతడు ఇట్లన్నాడు, "యేసేపూ, నీవు నన్ను ఇక్కడ సమాధి చేయవద్దు. ప్రవక్తయైన నా కుమారుడా, ఇక్కడికి రమ్ము. దేవుడు విరుగగొట్టిన ఈ తొడ మీద నీ చేయి పెట్టుము. నీవు నన్ను ఇక్కడ పాతిపెట్టవని పరలోకపు దేవునికి ప్రమాణము చేయుము." ఆ వ్యక్తిలో ఏమున్నది? అతని దృష్టిలో ఐగుప్తు వేరే ఏ ఇతర స్థలమువలెనే ఎందుకు అగుపించలేదు? అతడు ఒక ప్రవక్తయైయున్నాడు. ఆ పునరుత్థానము ఎక్కడ జరుగబోతున్నదో అతనికి తెలుసు. అది ఐగుప్తులో జరుగబోవడంలేదు; పాలస్తీనాలో జరుగబోతున్నది. ఇట్లన్నాడు, "నా కుంటి తొడ మీద నీ చేతులుంచి, మరియు నేను సేవించిన దేవుని మీద నీవు ప్రమాణం చేయుము. నీవు ప్రవక్తవైయున్న నా కుమారుడవు, కావున, నీవు ఇక్కడ నా ఎముకలను పాతిపెట్టకుము. నన్ను అక్కడికి తీసుకొనివెళ్ళి పాతిపెట్టుము."

204 యేసేపు, తాను కూడా, ఒక ప్రవక్తయైయుండి, కుంటివాడైన తన తండ్రి మీద తన చేతులను ఉంచాడు. ఇట్లన్నాడు, "అబ్రాహాము, ఇస్సాకు, యాకోబుయొక్క దేవుని తోడని నేను ప్రమాణము చేస్తున్నాను, నేను నిన్ను ఇక్కడ పాతిపెట్టను." వారు అతణ్ణి అక్కడికి తీసుకొనివెళ్ళి మరియు ఆ దేశములో అతణ్ణి పాతిపెట్టారు. ఎందుకు? ఎందుకు?

205 యోసేపు చనిపోయినప్పుడు, అతడు ఇట్లన్నాడు, "మీరు నన్ను ఇక్కడ పాతిపెట్టవద్దు. నన్ను ఇక్కడ పాతిపెట్టవద్దు." ఎందుకని? ఎక్కడైనా దేవుడు దేవుడే, అయితే ఆయన ఒక ప్రణాళికను కలిగియున్నాడు. యోసేపు ఒక ప్రవక్తయైయున్నాడు. అతడు ఇట్లు చెప్పాడు, "ఏదో ఒక రోజు," అతని మాటలను, వినండి, "ప్రభువైన దేవుడు మరలా-దర్శి-...మిమ్మల్ని దర్శించి, మరియు ఈ దేశములో నుండి మిమ్మల్ని బయటకు తీసుకెళ్తాడు. మరియు మీరు వెళ్ళేటప్పుడు, మీరు నా ఎముకలను తీసుకెళ్ళండి."

206 ఆ పురిగొల్పే శక్తి ఆ ఎముకలలో ఉన్నది. ఓ! "క్రీస్తును మృతులలో నుండి లేపినవాని ఆత్మ, మీలో నివసించినట్లైతే, ఆయన మర్త్యమైన మీ శరీరములను కూడా పురిగొల్పుతాడు."

207 "నా ఎముకలను ఇక్కడ ఉంచవద్దు. అక్కడ వాగ్దానమును కలిగియున్న వారితోపాటు వాటిని పాతిపెట్టండి."

208 యేసు వచ్చినప్పుడు, ఇక్కడ, ఇక్కడ నేను ఒక లేఖనమును కలిగియున్నాను, మత్తయి 27:51. యేసు మృతులలోనుండి లేచినప్పుడు, మరి అది జరగడాన్ని యోబు ముందే చూశాడు, అతడు ఇట్లన్నాడు, "నా విమోచకుడు సజీవుడని నేనెరుగుదును. అంత్య దినములలో, ఆయన ఈ భూమి మీద నిలబడతాడు. చర్మపు పురుగులు ఈ శరీరమును నాశనము చేసినను, నా శరీరములో నేను దేవుని చూసెదను. నేను ఆయనను చూసెదను." వారు ఎరిగియున్నారు.

అతడు ఒక ప్రవక్తయైయున్నాడు. అబ్రాహాము ఒక ప్రవక్తయైయున్నాడు. ఇస్సాకు ఒక ప్రవక్తయైయున్నాడు. యాకోబు ఒక ప్రవక్తయైయున్నాడు. యోసేపు ఒక ప్రవక్తయైయున్నాడు. మరియు వారు ఆయనయొక్క వాక్య ప్రకారముగా, వారు దేవునియొక్క ప్రత్యక్షతను కలిగియున్నారు. మరియు ఆ ఈస్టరు ఉదయమున, ఆయన వచ్చి మరియు ఆయనయందు విశ్వాసముంచిన వారందరినీ విమోచించినప్పుడు, బైబిలు ప్రకారముగా, వారు కూడా, లేచారు.

209 అతని ఎముకల దుమ్ము ఒక చెమ్మాడు కూడా లేకపోయినా, ఆ పురిగొల్పే శక్తి యోబుయొక్క సమాధిలోకి వెళ్ళినది. అన్ని వందలకొలది, వందలకొలది, వందలకొలది సంవత్సరాల తర్వాత, అతని ఎముకలు కుళ్ళిపోయినవి. అవి——అవి మూలస్థితికి వెళ్ళిపోయి, మరియు భూమియొక్క వాయువులుగా మారిపోయినవి, మరియు అక్కడ కేవలం బూడిద దుమ్ము మాత్రమే ఉన్నది. కానీ, అయినను, ఆ పురిగొల్పే శక్తి, దేవునియొక్క వాక్య ప్రకారముగా, వాగ్దాన ప్రకారముగా, వందలుకొలది మరియు వందలుకొలది, అవును, వేలకొలది సంవత్సరాల తర్వాత, సమాధిలో నుండి ఆ పురిగొల్పే శక్తి బయటకు తేబడినప్పుడు; యోబు, అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, వారందరూ, ఆయనతో కూడ సమాధి నుండి బయటకు వచ్చారు.

210 బైబిలు అట్లు చెప్పినది. పరిశుద్ధ మత్తయి, 27వ అధ్యాయము మరియు 51వ వచనము, అది ఇట్లు చెప్పినది, "ఈస్టరు ఉదయమున ఆయన బయటకు వచ్చినప్పుడు, భూమిలోని ధూళిలో నిద్రించిన అనేకమంది పరిశుద్ధులు, పునరుత్థానము చెంది ఆయనతో కూడ సమాధులలో నుండి బయటకు వచ్చారు." ఎందుకని? వారు ఆ సంభావ్యతను కలిగియున్నారు. వారు ఆ పురిగొల్పే శక్తిని కలిగియున్నారు, చూడండి, మరియు మృతులలోనుండి లేచారు, మరియు పునరుత్థానములో ఆయనతో కూడ వెళ్ళారు. ఆ పునరుత్థానమును ఆయనతో కూడ ఆనందించారు, ఎందుకంటే వారు ఆ పురిగొల్పే శక్తితో నిండియున్నారు. వారు ఆ అసలైన ఈస్టరు ముద్రను కలిగియున్నారు.

"మంచిది," మీరు ఇట్లంటారు, "నేను వెనుక ఆ పాత నిబంధనలో జీవించియుంటే బాగుండునని కోరుతున్నాను."

211 ఒక్క నిమిషం ఆగండి. మొదటి థెస్స-...థెస్సలోనీక, 4వ అధ్యాయము, 16వ వచనములో, మీరు దానిని చదవాలని నేను కోరుతున్నాను. "సహోదరులారా, నిరీక్షణలేని ఇతరులవలె, మీరు దుఃఖపడకుండు నిమిత్తము, నిద్రించుచున్నవారిని గూర్చి, మీకు తెలియకుండుట నాకిష్టములేదు. ఏలయనగా యేసు మృతిపొంది, మరియు మూడవ దినమున తిరిగి లేచెనని మనము నమ్మినయెడల," నమ్ముతున్నట్లు-చేయడం కాదు, అయితే మనము దానిని నమ్ముతున్నాము, "ఆ ప్రకారమే ఆయనయందు నిద్రించినవారిని దేవుడు ఆయనతోకూడ వెంటబెట్టుకొని వచ్చును."

212 వారి ఎముకలపై ఆ పురిగొల్పే శక్తియంతటితో, మరియు దేవుని ద్వారా ప్రదర్శించబడిన, రూపాంతరములు మరియు శక్తులు; మరియు మొదలగువాటితో సరిగ్గా ఆ పాతనిబంధన పరిశుద్ధులు పునరుత్థానము చెందినంత ఖచ్చితంగానే, ఆయనయొక్క రెండవ రాకడలో, ఆ పురిగొల్పే శక్తిని కలిగియున్న, క్రొత్త నిబంధన పరిశుద్ధులు కూడా పునరుత్థానము చెందుతారు.

ఎవరియొద్దకైతే దేవునియొక్క వాక్యము వచ్చినదో అట్టి ఆ ప్రవక్తలు, ఆ పునరుత్థాన ఉదయమున ఆయనతో కూడా పునరుత్థానము చెందారు; మరియు క్రీస్తుయేసునందున్న ప్రతీ ఒక్కరూ ఆయనయొక్క పునరుత్థానములో ఆయనతో కూడ వస్తారు అనే దేవుని వాగ్దానము ఉండగా, వారి ఎముకలపై దేవునియొక్క పురిగొల్పే శక్తితో వారు వస్తారు.

213 మనము రోగుల మీద చేతులుంచడంలో, ఎటువంటి ఆశ్చర్యము లేదు. మనము ఒకరినొకరు ప్రేమించడంలో, ఎటువంటి ఆశ్చర్యము లేదు. మనము సహోదరులము మరియు సహోదరీలమైయున్నాము. మనం దేవుని వాక్యముచేత సరిదిద్దబడుతున్నాము గనుక మనము ఒకరినొకరము ద్వేషించుకోకూడదు. మనము ఒకరినొకరము ప్రేమించవలసియున్నాము, మరియు ఒకరిపట్ల ఒకరము గౌరవము కలిగియుండవలసియున్నాము. మీకు తెలుసా, మీరు ఆ విధంగా చేయనట్లైతే, అది మీకు సహాయకరంగా ఉండదు.

214 సరిగ్గా ఇక్కడ కూర్చొనియున్న ఒక చిన్న వ్యక్తి ఉన్నాడు, అతడు, ఇప్పుడు ఈ సంఘమునకు వస్తుంటాడు. కొన్ని రోజుల క్రితం...ఆ వ్యక్తి నమ్ముతాడు. ఆ అబ్బాయి తన చెవిలో క్యాన్సర్ వ్యాధిని కలిగియున్నాడు, మరియు అతడు దాని గురించి ఏమీ చెప్పలేదు. అతడు అక్కడ ఇంటి దగ్గర పనిచేస్తున్నాడు. నేను అతనితో ఒకసారి వేటయాత్రకు వెళ్ళాను, అక్కడున్న మోస్లి సహోదరులతో, మరియు ఇక్కడున్న సహోదరుడు డాసన్ తో వెళ్ళాము, సహోదరుడు విలియమ్ యొక్క కుమారునితో కలిసి, మేము అక్కడ వేటాడుతూ ఉన్నాము. మరియు నేను అనుకోకుండా అతని చెవిని చూడటం జరిగినది, మరియు అతని చెవి మొత్తం ఉబ్బిపోయి ఉండటాన్ని నేను చూశాను, మరియు నేను ఇట్లన్నాను, "డానవన్, విషయం ఏమిటి? ఆ చెవికి ఏమైంది!"

215 అతడు ఇట్లు చెప్పాడు, "సహోదరుడా బ్రెన్హామ్, అది చాలా కాలంగా ఉన్నది. నాకు తెలియదు."

216 నేను కేవలం——కేవలం అక్కడ అతని చేయి పట్టుకున్నాను. అతని చెవిపై పెద్ద క్యాన్సరు ఉన్నది. ఒక్క మాట కూడా పలుకలేదు; కేవలం చేయి పట్టుకొని, మరియు "నా సహోదరుడా!" అని అనుకున్నానంతే. ఆ తర్వాత ఒకటి లేదా రెండు రోజులలో, దానికి సంబంధించిన ఒక్క మచ్చ కూడా అక్కడ లేదు. అది పరలోకపు దేవునిపట్ల అతనికున్న గౌరవము, ఆయనయొక్క పురిగొల్పే శక్తి, ఆ క్యాన్సర్ ను చంపివేసినది మరియు అక్కడున్న డానవన్ వర్ట్స్ ప్రాణాన్ని కాపాడినది. అది నిజము.

217 ఈ కార్యములు ఏమిటి? ఇక్కడ ఫీనిక్సులోని ప్రజలారా, ఇటు చూడండి. దీనిని నమ్మిన ప్రజలైన మిమ్మల్ని చూసుకోండి. దీనిని కలిగియుండి, మీపై చేతులుంచే ప్రజలను చూడండి. ఏమి జరుగుతుందో గమనించండి. అది పురిగొల్పే శక్తియైయున్నది. "నమ్మినవారిని ఈ సూచక క్రియలు వెంబడిస్తాయి." వారు రోగుల మీద చేతులుంచినప్పుడు, ఆ పురిగొల్పే శక్తి, పక్షిరాజు నుండి పక్షిరాజుకైయుండగా, ఏదో జరుగబోతున్నది. ఇప్పుడు, ఒక పక్షిరాజు నుండి పీతిరి గ్రద్దకైతే, పనిచేయదు. పక్షిరాజు నుండి పక్షిరాజుకైతే, అది కోళ్ళ దొడ్డినుండి లేచి, పరలోకస్థలములోకి ఎగిరిపోతుంది. "నమ్మినవారిని ఈ సూచకక్రియలు వెంబడిస్తాయి," వారు ఇరువురు నమ్ముతున్నప్పుడైయున్నది.

218 దేవునియొక్క అదే పురిగొల్పు శక్తి ఈ ఇద్దరు ప్రవక్తలలో, అనగా ఏలీయా మరియు ఎలీషాలో ప్రదర్శించబడటాన్ని చూడండి. గమనించండి, ఒకే పదము; వాటిలో ఒకటి *కొనిపోబడతాము,* మరొకటి *కొనిపోబడ్డాడు. కొనిపోబడతాము* మరియు *కొనిపోబడ్డాడు.* చూశారా? అతడు కొనిపోబడ్డాడు. మనం కొనిపోబడతాము; వారియొద్దకు కొనిపోబడతాము, ఆకాశములో వారిని కలుసుకుంటాము. "ఆకాశములో వారిని కలుసుకోడానికి కొనిపోబడతాము."

219 గమనించండి, ఒక పక్షి దానినది సమతుల్యం చేసుకోడానికి, రెండు రెక్కలను కలిగియుండవలసియున్నది. అది సరియేనా? ఏలీయా రూపాంతరపు రెక్కయైయున్నాడు, ఏలీయా. ఎలీషా ఒక పునరుత్థానపు రెక్కయైయున్నాడు. చూశారా? వారిద్దరూ, కలసి, సజీవులైన పరిశుద్ధులను మరియు వెళ్ళిపోయిన పరిశుద్ధులను సూచిస్తున్నారు.

220 గుర్తుంచుకోండి, తెరలను దాటి చూడగలుగునట్లు పురిగొల్పబడ్డారు. తెరను దాటి మరియు ఈ కాలమును చూసేటట్లు ఈ ప్రజలు అక్కడ ఏ విధంగా పురిగొల్పబడ్డారు కదా; ఆ ప్రవక్తలు పురిగొల్పబడ్డారు!

221 పౌలును చూడండి, అంత్యదినములలో ఈ ప్రజలు ఏ విధంగా ప్రవర్తిస్తూ, తమను తాము క్రైస్తవులని పిలుచుకుంటారో చెప్పాడు. అతడు ఒక ప్రవక్తయైయున్నాడు, పూర్తిగా పురిగొల్పే శక్తితో నిండియున్నాడు, అది జరుగడాన్ని ముందుగానే చూశాడు. మనము దానిని నమ్ముతున్నాము, కదా? అతడు పురిగొల్పే శక్తిని పొందుకున్నాడు.

222 ఈనాడు పురిగొల్పే శక్తిని చూడండి, ఒక్క సంఘటన కూడా తప్పిపోకుండా, జరుగబోవు సంగతులను ముందుగానే తెలియజేస్తున్నది. అది ఒక్కసారైనా తప్పిపోదు. పురిగొల్పే శక్తి; ఒక మనుష్యుని శక్తి కాదు; దేవుని శక్తియైయున్నది. ఆ శక్తి, ఈస్టరుయొక్క సంగ్రహ హక్కు పత్రము, ఆయనతో కూడ మనము ఇదివరకే పురిగొల్పబడ్డామని మనకు హామీ ఇచ్చుటకు, పునరుత్థానుడైన యేసు ఆ సంగ్రహ హక్కు పత్రమును వెనుకకు పంపించాడు.

223 గమనించండి, ఇక్కడున్న బిజినెస్‌మెన్నువారు ప్రచురించినట్టి, కాలమనే *తెరను దాటి చూచుట* అనే ఆ చిన్న పుస్తకం మీకు గుర్తుందా?

224 మరియు నేను వృద్ధుడనవుతున్నాను, నా దినములు తరిగిపోతున్నాయని ఎరిగియున్నాను, మరియు నేను చాలా...కొద్దిసేపటి క్రితం ఆ స్త్రీలు పాడినటువంటి ఆ చిన్న పాటను నేను వింటూ ఉంటాను, ఇప్పటికీ దాదాపు పద్దెనిమిది, ఇరవై సంవత్సరాలుగా, అది నా వద్ద ఉన్నది, ప్రభువా, *నేను దాని గురించి మాట్లాడగోరుతున్నాను* అనే పాట అది, పిదప బయటకు వెళ్ళి మరియు ప్రార్థించుకుంటాను, పిదప ఆ పురిగొల్పే శక్తి వస్తుంది, నేను విశ్రాంతి పొందుతాను, నేను పైకి చూసి, మరియు, "ఆ సుదూరాన చూడు!" అని అనుకుంటాను.

225 ఆ ఉదయం నేను ఆవలినకు కొనిపోబడటం, నాకు గుర్తున్నది. మరియు ఆ వెనుక కూర్చొనియున్న, నా భార్య, నాతో అదే మంచం మీద పడుకొనియున్నది. నాకు మెలుకువ వచ్చినది, మరియు నేను చూశాను. మరియు ఆమె అక్కడ, నిద్రపోతూ ఉన్నది. నేను ఇట్లనుకున్నాను, "నీవు గనుక ప్రభువు కొరకు

ఏదైనా చేయబోతున్నట్లైతే, అబ్బాయ్, నీవు త్వరపడటం మంచిది. నీకు యాభై సంవత్సరాలు దాటాయి.” అప్పుడు పరిశుద్ధాత్మ నన్ను కొనిపోయినది, మరియు నేను అక్కడ చూశాను. నేను ఒక సువార్త సేవకుడనైయుండి, ఈ పవిత్రమైన గ్రంథము ఇక్కడ ఉండగా, నేను ఈ బల్ల వద్ద నిలబడటం ఎంత వాస్తవమో అంతే ఖచ్చితంగా నేను ఆ పరిశుద్ధులను చూశాను.

226 నెరవేరనటువంటి దేనినైనా ప్రభువు నామములో నేను మీకు ఎన్నడైనా చెప్పానా? నేను చెప్పియుంటే, మీరు దాని గురించి నాకు చెప్పాలని నేను కోరుతున్నాను. వేదిక మీద, ప్రతీసారి, అది పరిపూర్ణముగా జరుగలేదా? ప్రతీసారి, సరిగ్గా ఆయన చెప్పినట్లే అది జరిగినదా? ఇది **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** అయ్యున్నది.

227 నేనక్కడ నిలబడి, కాలమునకు ఆవలిన చూశాను. వేలకువేలు వేలకు వేలమంది రావడాన్ని నేను చూశాను, యౌవన పురుషులు మరియు యౌవన స్త్రీలు, పరుగెత్తుకుంటూ వచ్చి, కేకలు వేస్తూ, నన్ను కౌగలించుకుంటున్నారు. నేను వెనుకు చూసి మరియు నేను మంచం మీద పడుకొనియుండటాన్ని చూసుకున్నాను. “ఓ ప్రభువు, నన్ను కాలమనే తెరను దాటి చూడనిచ్చాడు.”

228 అదేమిటి? అది మనల్ని కొనిపోవునట్టి పురిగొల్పే శక్తియైయున్నది. ఆ గొప్ప పురిగొల్పే శక్తి. ఆ పురిగొల్పే శక్తి ఈ అంత్య దినములలో వచ్చినది.

229 సరిగ్గా ఇప్పుడు, నేను అరిజోనాలో ఉండటానికి కారణం అదేయైయున్నది. సరిగ్గా ఈ వేదిక మీదనుండే నేను, “**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**,” అని చెప్పడాన్ని, ఫీనిక్సులో సరిగ్గా ఇక్కడ నిలబడి విన్నవారు అనేకులు, సరిగ్గా ఇప్పుడు ఇక్కడ కూర్చొనియున్నారు. అది ఎంతమందికి గుర్తున్నది? “ఇప్పుడు వెళ్ళు, ఒకటి జరగబోవుచున్నది.”

230 ఏడుగురు దూతలు రావడాన్ని నేను చూశాను. ఇరవై-ఏడు మైళ్ళ ఎత్తులో, ముప్పై మైళ్ళ వెడల్పుతో, అది పొగమంచువలె ఈ పైన తేలియాడగా, లైఫ్ మ్యాగజీన్ దానిని ప్రచురించలేదా? ఫ్రెడ్ సాత్‌మన్, ఇంకా ఈ ఇతరులు, జీన్ నార్మన్, ఆ వెనుక కూర్చొనియున్నవారు అక్కడ లేరా? సరిగ్గా అక్కడ ఆ పర్వతము మీద ఆ ఏడుగురు దూతలు ప్రత్యక్షమైనప్పుడు వారు సరిగ్గా అక్కడే నిలబడియున్నారు. కొన్ని మైళ్ళవరకు, అది ఆ కొండలను, ఆ విధంగా కుదిపివేసినది. అక్కడ ఏడుగురు దూతలు నిలబడ్డారు. మరియు చేతిలో ఒక ఖడ్గము వేసి, “ఇంటికి వెళ్ళి మరియు ఇవ్వబడిన ఈ ఏడు ముద్రలను తెరువుము,” అని చెప్పాడు. మరియు ఇదిగో అవి ఇక్కడ ఉన్నాయి, వివాహము మరియు పరిత్యాగమును గూర్చిన నిజమైన మర్మము, మరియు సర్పసంతానము, మరియు ఇంకా వేటిగురించైతే వాదనలు జరుగుతున్నాయో అట్టి ఈ సంగతులన్నీ బయలుపరచబడినవి. అవి **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** అయ్యున్నవి.

231 అది ఏమిటి? పురిగొల్పే శక్తి సంఘములోనికి వస్తూ, మనము సమీపిస్తున్న ఈ ఘడియ కొరకు, ఆమెను సిద్ధపరచడమైయున్నది. పురిగొల్పే శక్తి!

ఓ దేవా, దానిని పొందుకోడానికి మాకు సహాయము చేయుము. దానిని నమ్మడానికి మాకు సహాయము చేయుము.

232 చూశారా, ఎలాగైనా, అది మీకు ఏమైనా మేలు చేస్తుందా, లేదా అనేది, మీరు దాని పట్ల కలిగియుండే వైఖరి మీద ఆధారపడియుంటుంది. చూశారా? మీరు దానిని నమ్మవలసియున్నారు. మీరు దానిని నమ్మకపోతే, అది మీకు రవ్వంతైనా సహాయపడదు.

233 వృద్ధుడైన సమూయేలు అక్కడ ఆ ప్రజల యెదుట నిలబడి, మరియు ఏ విధంగా ఇట్లన్నాడు కదా, "ప్రభువు నామములో నేను మీకు చెప్పినదేదైనా ఎక్కడైనా జరుగకుండా పోయినదా? బ్రతకడానికి, నేను ఎన్నడైనా మీ డబ్బు కోసం అర్థించానా?"

"లేదు, కానీ ఎలాగైనా, మాకు రాజు కావాలి."

234 ఈనాడు సంఘము ఆ విధంగానే ఉన్నది. వారికి వారి స్వంత ఆలోచనలు కావాలి. మీరు చెప్పేదానిని వారు కొంచెమైనా ఆలకించరు. వారు పట్టించుకోకుండా అలాగే కొనసాగుతుంటారు. సరి, అది కేవలం, పురిగొల్పే శక్తి అక్కడ లేదని చూపిస్తుంది.

235 "ఓ," మీరు, "మంచిది, నేను భాషలలో మాట్లాడాను. నేను ఎగిరి మరియు కేకలు వేశాను" అని అంటారు. అది మంచిదే.

236 కానీ ఆ పురిగొల్పే శక్తి గనుక అక్కడ ఉంటే, మీరు గుర్తిస్తారు. ఆ చిన్న పక్షిరాజు పిల్లవలె ఉన్నది; అది దాని తల్లియైయున్నది. అది వాక్యమైయున్నది. అది **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** అయ్యున్నది. దేవుడు వాగ్దానము చేసినది అదేయైయున్నది. ముందుగా చెప్పబడినది అదేయైయున్నది. సంభవించినది సరిగ్గా అదేయైయున్నది. మనము ఎటువంటి సందేహపు ఛాయనైనా లేకుండా, సంభావ్యముగా సరిగ్గా ఇప్పుడు పునరుత్థానములో ఉన్నాము, ఆకాశములోకి కొనిపోబడుటకు పరిశుద్ధులు సిద్ధపడుతున్నారు.

237 అయితే, యేసు, ఈ పురిగొల్పే శక్తితో ఎంతగానో నింపబడి, ఇట్లన్నాడు, "దీనిని నిర్మించడానికి, నలభై సంవత్సరాలు పట్టిందని మీరు అనుకుంటున్న, ఈ ఆలయమును, మీరు పడగొట్టగలిగితే, మూడు రోజులో నేను దానిని లేపుతాను."

238 ఎందుకని? ఎందుకని యేసు దానిని చెప్పగలిగాడు? మిమ్మల్ని అడుగగోరుతున్నాను. ఎందుకని యేసు అటువంటి ఒక విషయాన్ని చెప్పగలిగాడు? అది ఆయనేనని ఆయనకు తెలుసు. ఆమేన్. నేను దానిని మీలో నిలిచిపోయేటట్లు చేయగలిగితే బాగుండునని నేను కోరుతున్నాను. ఆయన ఎవరో ఆయన ఎరిగియున్నాడు. దేవుడు అక్కడ ఆయన గురించి వ్రాసిన, ప్రతీ మాటను, ఆయన దానిని నెరవేర్చాడని, ఆయన ఎరిగియున్నాడు. దేవుడు పలికినది ఆయన గురించేనని ఆయన ఎరిగియున్నాడు.

239 బైబిలు పలుకుచున్నది మీ గురించేనని మీకు తెలుసా? క్రీస్తులో మీ స్థానమేమిటో మీకు తెలుసా? మీరు క్రీస్తులో ఉన్నట్లైతే, మీరు ఒక నూతన సృష్టియైయున్నారు. ఈ వాక్యము మీకు, అనుదిన జీవితము వలెనే ఉన్నదని మీకు తెలుసా? ఏంటీ, నిశ్చయంగా. అది మీదే. మీరు ఒక పక్షిరాజైయున్నారు. అది మీ ఆహారమైయున్నది.

240 దేవునియొక్క శక్తి ద్వారా, ఆయన దానిని చేస్తాడని, ఆయన ఎరిగియున్నాడు, ఎందుకనగా ఆయన దానిని చేస్తాడని ప్రవచింపబడినది. ఆ కారణముచేతనే,

"'నేను ఆయన ఆత్మను పాతాళములో విడిచిపెట్టను, నేను నా పరిశుద్ధుని కుళ్ళుపట్టనీయను,' అని దావీదు చెప్పాడు గనుకనే, ఈ ఆలయమును పడగొట్టండి, మూడు రోజులలో నేను దానిని లేపుతాను," అని చెప్పడానికి ఆయన భయపడలేదు. ఆయన శరీరములోని ఒక్క కణము కూడా కుళ్ళిపోదని ఆయనకు తెలుసు. సాధారణంగా అది డెబ్బై-రెండు గంటలలో కుళ్ళిపోతుంది. ఆయన ఇట్లన్నాడు, "ఈ ఆలయమును పడగొట్టండి. ఆ మూడు దినములలో, నేను మరలా దానిని లేపుతాను." ఎందుకని? ప్రతీ వాక్యాన్ని పురిగొల్పినటువంటి ఆ పురిగొల్పే శక్తితో ఆయన పూర్తిగా నిండియున్నాడు. ఆయన వెనుకకు తిరిగి మరియు ఆయన గురించి దేవుడు వ్రాసిన ప్రతీ మాటను, మరియు ప్రవక్తలు వ్రాసినదానిని తాను నెరవేర్చాడని చూశాడు. అది కూడా నెరవేర్చబడుతుందని, ఆయన ఎరిగియున్నాడు.

241 ఇప్పుడు, దేవుడు చెప్పిన ప్రతి మాటకు, దానికి మీ ఆత్మ "ఆమేన్" చెప్పిందా, ఒక విశ్వాసిగా, అది మీ జీవితములో నెరవేర్చబడినదా?

242 మీరు ఏదో ఒక విషయంలో వెనుకకు తగ్గి, "సరి, నా సంఘము దానికి భిన్నంగా బోధిస్తుంది" అని చెప్తారా? అలాగైతే డేగా, జాగ్రత్త.

243 గమనించండి. పక్షిరాజులు నమ్ముతారు. వారికి, ఎటువంటి ప్రశ్నా లేదు. వారు దానిని నమ్ముతారు. గమనించండి.

244 ఇప్పుడు, వాక్యము దానిని చెప్పినది గనక అది జరుగుతుందని ఆయనకు తెలుసు. మరియు ఆయన గురించి వ్రాయబడిన ప్రతీ మాట నెరవేరవలసియున్నది. అది దేవునియొక్క శక్తిచేత వ్రాయబడినదని, ఆయన ఆ విధంగా చేస్తాడని ప్రవచించినట్టి పరిశుద్ధ ప్రవక్తలచేత వ్రాయబడిందని ఆయనకు తెలుసు.

245 మరియు ప్రవచనము ఎన్నడూ విఫలమవ్వదు. అది విఫలమవ్వజాలదు. దేవునియొక్క వాక్యము విఫలము కానేరదు. మరియు ఈ విధంగా వ్రాయబడినది...ఆత్మ ద్వారా...మరియు ఇప్పుడు, కూడా, యేసును మృతులలో నుండి లేపిన ఆత్మ, అది మీయందు, అనగా మీ శరీరమందు నివసించినట్లైతే, అది మర్త్యమైన మీ శరీరమును కూడా పురిగొల్పుతుంది. అప్పుడు, దానిని తుపాకీతో పేల్చండి, దానిని కాల్చండి, మీకిష్టమొచ్చినట్లు చేయండి, దానిని ఎగతాళి చేయండి, దానిని చీల్చివేయండి, దానిని త్రోసివేయండి, మీరు కోరినట్లు చేయండి. అయితే దేవుడు దానిని పైకి లేపుతాడు, ఏలయనగా ఆయన దానిని చేస్తానని ఆయన చెప్పాడు. మరియు ఆ వాగ్దానమును తనలోపల కలిగియున్న ప్రతీ దేవుని పరిశుద్ధుడు, అది సత్యమని ఎరిగియున్నాడు. కాబట్టి, సహోదరుడా, భయపడవద్దు, మనము ఇదివరకే ఈస్టరులో ఉన్నాము.

246 మనం ముగించడానికి ముందు, ఇప్పుడు రూపాంతరమును చూడండి. రూపాంతరము, రూపాంతరం చెందడము, అక్కడ రూపాంతరములో మనందరికీ ప్రాతినిధ్యం వహించబడినది. ఈనాడు మనమేమి చూస్తున్నామో గమనించండి. ఈ రోజు సరిగ్గా మనమేమి చూస్తున్నామో గమనించండి, దేవునియొక్క పురిగొల్పే శక్తిని చూస్తున్నాము. మనమందరము అక్కడ ఉండియున్నాము. మోషేలో ప్రాతినిధ్యం వహించబడి, చనిపోయిన పరిశుద్ధులు

అక్కడున్నారు, అక్కడ పునరుత్థానము ఉన్నది; మరియు మహిమపరచబడిన యేసుక్రీస్తు ఉన్నాడు. ఎలీషా---మోషే, ఏలీయా, మరియు యేసు, అందరూ ఆ పర్వతము మీద నిలబడ్డారు; మరణించిన పరిశుద్ధులు, ఎత్తబడిన పరిశుద్ధులు ఉన్నారు; మరియు యేసు మహిమపరచబడ్డాడు. ఓ, మై!

247 మంచిది, మీరు ఇట్లుంటారు---ఒక వ్యక్తి ఇలా చెప్పడాన్ని నేను విన్నాను. వారు ఇట్లుంటారు, "మీరు, ఏంటీ, మీరు గనుక ఇటువంటి శక్తిని కలిగియున్నట్లైతే, మీరు బయటకు వెళ్ళి మరియు మీరు అసలు ఏం చేయగలరనేదానిని ప్రజలకు చెప్పవలసియున్నారు." అటువంటి ఒక విషయాన్ని చెప్పడమనేది, ఒక నిజమైన క్రైస్తవునికి దూరమగును గాక. చూశారా? నిశ్చయంగా, మనకు ఎటువంటి శక్తి ఉందని మనం చెప్పుకోవడంలేదు. ఆ---

248 అయితే మనం ఒక విషయాన్ని చేస్తాం. వారు ఈ శక్తియంతటినీ వారిపై కలిగియుండి, వారు చుట్టూ చూసినప్పుడు, "వారు యేసుని మాత్రమే చూశారు." మరియు అసలైన, నిజమైన విశ్వాసి తాను ఒక సంఘశాఖను సమర్థిస్తున్నాడా లేదా అనేది లెక్కచేయడు, లేదా అటువంటి దేని గురించి పట్టించుకోడు. అతడు కేవలం ఒకే ఒక్కటి కోరుకుంటాడు, అది మీరు మహిమపరచబడిన క్రీస్తును చూడటమేయైయున్నది, అదే అతనికి లెక్కలోనికి వస్తుంది. ఒక నిజమైన, సత్యమైన రూపాంతర పర్వతపు అనుభవము యేసుక్రీస్తును మాత్రమే మహిమపరుస్తుంది. అది మోషేను మహిమపరచలేదు, ఏలీయాను మహిమపరచలేదు, స్వయంగా వారిని కూడా మహిమపరచలేదు, మరిదేనిని మహిమపరచలేదు, అయితే వారు మహిమపరచబడిన క్రీస్తును చూశారు. మరియు ఏ నిజ విశ్వాసియైనా, అతని హృదయంలో అదే ఉంటుంది, యేసుక్రీస్తును మహిమపరచాలనే ఉంటుంది. ప్రజలు దానిని చూసేటట్లు చేయడానికే అతడు ప్రయత్నిస్తుంటాడు.

249 "సరే, మీరు వచ్చి మా గుంపులో చేరితే చాలు, మీరు వచ్చి దీనిని లేదా దానిని చేస్తే చాలు," అని చెప్పడం కాదు. ఓ, అలా చేయకండి. అలా చేయకండి.

250 దేవుని వాక్యమైయున్న క్రీస్తు, మహిమపరచబడి; మరియు ఈ గొప్ప పునరుత్థానపు ఘడియలో, ఈ దినపు వాగ్దానమును నెరవేర్చడాన్ని, చూడండి. గమనించండి, మరియు మనము ఆయనతో కూడ ఉన్నామని, ఆయన మాంసములో మాంసము, ఆయన ఎముకలో ఎముకయైయున్నామని తెలుసుకొనుటకు, అది వారికి ఆనందాన్ని కలుగజేస్తుంది. ఎటువంటి ఒక ఆనందము! ఒక నిజమైన విశ్వాసి దానిని మాత్రమే లక్ష్యపెడతాడు.

251 వారు ఒక సంఘశాఖను లెక్కచేయరు. వారు ఒక సంఘసంస్థను లెక్కచేయరు. వారు ఇతర స్త్రీలు ఏమనుకుంటారో లెక్కచేయరు. వారు పట్టించుకోరు. నిశ్చయంగా పట్టించుకోరు. వారు ఈ---ఈ ఇతర స్త్రీలు చేసే కార్యములను చేయరు. వారు---ఈ పురుషులు ఆ కార్యములను చేయరు. వారు ఏదో ఒక సంఘసంస్థకు వ్రేలాడుతూ ఒక చంటిబిడ్డవలె దానివెంట తిరుగరు, వెలివేయబడకుండా ఉండేటట్లు ప్రవర్తించరు, తమ పొట్ట నింపుకోడానికి డబ్బు దొరకదేమోనని భయపడరు. వారు అటువంటి సంగతుల గురించి పట్టించుకోరు. అవన్నీ వారికి పనికిరాని విషయాలైయున్నవి.

252 ఒకే ఒక్క హృదయవాంఛ ఉన్నది, మరి అది, యేసుక్రీస్తు మహిమపరచబడటాన్ని చూడాలనియైయున్నది. వారి ప్రవర్తన దేవునికి నచ్చినట్లుగా ఉండాలి. అది ఖచ్చితంగా, యేసుక్రీస్తు యొక్క మహిమ కొరకే తప్ప, మరి దేనికొరకు అయ్యుండకూడదు. మరియు యేసు ఏమైయున్నాడు? వాక్యమైయున్నాడు. అది నిజమేనా? ఇప్పుడు, గమనించండి, మరియు ఆయనయొక్క అదే నిర్ధారించబడిన విధానము, ఆయనయొక్క పునరుత్థానమును ఋజువుచేయడాన్ని చూస్తున్నాము. ఇప్పుడు అది ఏమిటి? "ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడని," ఆయన చెప్పినట్టి ఆయనయొక్క వాగ్దాన వాక్యము, మీ జీవితములో కనబడటం ద్వారా, ఆయన ఇంకను సజీవుడైయున్నాడని ఋజువుచేయబడుటయై యున్నది.

253 దేశములోని ప్రతీ తలుపు నాకు మూసివేయబడినా నేను లెక్కచేయను. అది, నేను- - -నేను చెప్పినట్లుగా, ఈ మధ్యనే, నాకు యాభై-ఆరు ఏండ్లు వచ్చాయి. నేను ఏ క్షణమైనా చనిపోవచ్చును. నేను గుండెపోటు వచ్చే వయస్సులో ఉన్నాను. ఈ ఇతరమైనవన్నీ, మరియు ప్రతీది రాగల వయస్సులో నేను ఉన్నాను. సరి, ఏమి వ్యత్యాసమున్నది? నేను ఒక పిల్లవాడిగా ఉన్నప్పుడు అది నాకు ఎటువంటి వ్యత్యాసమును కలిగించలేదు. ఇప్పుడును అది ఎటువంటి వ్యత్యాసం కలిగించదు, నా సంఖ్య ఎప్పుడు పిలువబడుతుందో, మరియు నా కార్డు అల్మీరాలోనుండి ఎప్పుడు తీయబడుతుందో ఎటువంటి వ్యత్యాసం కలిగించదు. అసలు నేను భూమి మీద జీవించాను అనే విషయం కూడా ఎవరికీ తెలియకపోయినా నేను లెక్కచేయను. అది నాకు ఎటువంటి వ్యత్యాసమును కలిగించదు. నేను భూమి మీద ఇక్కడ జీవించానని చెప్పడానికి వారు ఎటువంటి పెద్ద స్మారక చిహ్నాలను మరియు పెద్ద భవనాలను కట్టాల్సిన అవసరంలేదు.

254 వారు ఒకే ఒక్క విషయాన్ని తెలుసుకోవాలని నేను కోరుతున్నాను, అది "యేసుక్రీస్తు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడని" తెలుసుకోవడమైయున్నది. మరియు నేను నా హృదయంలో ఆయనయొక్క సంగ్రహ హక్కు పత్రాన్ని కలిగియున్నాను. మరియు నాకు తెలుసు ఏదో ఒక రోజు- - -ఏదేమైనా పర్వాలేదు, నేను సముద్రములో ముంచివేయబడవచ్చును. నేను ఆఫ్రికాలో చంపబడవచ్చును. నాకు ఏమి సంభవిస్తుందో తెలియదు. కానీ నాకు ఒక్క విషయం తెలుసు, నేను సంగ్రహ హక్కుపత్రమును కలిగియున్నాను. హల్లెలూయా! ప్రతీ తలుపు మూసివేయబడవచ్చును. అది నాకు రవ్వంతైనా వ్యత్యాసము కలిగించదు. నేను ఎవరో ఒక మనిషిని లేదా ఏదో ఒక సంఘసంస్థను, లేదా స్వయంగా నన్నుయైనా, లేదా ఏ గుంపునైనా, లేదా మరిదేనైనా మహిమపరచడానికి ప్రయత్నించడంలేదు. యేసుక్రీస్తు మృతులలోనుండి లేపబడ్డాడని, మరియు ఆయనయొక్క ఆత్మ సజీవముగా ఉన్నదని ప్రజలు చూడాలని నేను కోరుతున్నాను. "ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీటతిగా ఉన్నాడు."

255 "భయపడకుము. నేను మృతుడనైతిని గాని, నిరంతరము సజీవుడనైయున్నాను," అని యేసు చెప్పడంలో, ఎటువంటి ఆశ్చర్యము లేదు.

256 "ఏలయనగా ఇప్పుడు మనము ఆయన ద్వారా విమోచించబడ్డాము,

మరియు ఆయనతో కూడ లేచియున్నాము, మరియు ఇప్పుడు ఆయనయందు పరలోక స్థలములలో (కూర్చుంటాము కాదు) కూర్చొనియున్నాము." ఇప్పుడు, మనం ఈ ఆత్మను మనయందు కలిగియున్నప్పుడు, ఈ సంగ్రహ హక్కు పత్రమును కలిగియున్నప్పుడు, సందేహములన్నీ కొట్టివేయబడినవని అది చూపిస్తుంది. ఏమిటి? క్రీస్తు జీవిస్తాడు. నేను జీవించడం కాదు; నేను కాదు. "క్రీస్తు నాలో జీవిస్తాడు." మీరు జీవించడం కాదు, కానీ క్రీస్తే మీయందు జీవిస్తాడు; ఎందుకనగా ఆయనయొక్క సజీవ వాక్యము మీలో జీవిస్తుంది, మీ మెథడిస్టు, మరియు బ్యాప్టిస్టు, మరియు పెంతెకొస్తు ఆలోచనలు, మిగతా ప్రతీదానియొక్క బాకీలన్నీ, కొట్టివేయబడ్డాయని చూపిస్తూ అది జీవిస్తుంది. మరియు యేసుక్రీస్తు...

257 రూపాంతర పర్వతము మీదవలె ఉన్నది, ఆ ప్రవక్తలందరూ మరియు మిగతావన్నీ ముగిసిపోయినవి. లూథరు, మెథడిస్టు, ప్రెస్బిటేరియన్ యొక్క దినములన్నీ, అవి సరియే, కానీ, "ఈయన నా ప్రియ కుమారుడు. మీరు ఈయన మాట వినుడి," ఆయన ఈ ఘడియయొక్క వాక్యమైయున్నాడు, ఇది ముద్రలయొక్క ఘడియయైయున్నది. మరి, ఆ వెనుకనున్న మర్మములన్నీ, ఇన్ని సంవత్సరాలుగా దాచబడినవన్నీ, మరియు అవి...కాలమనే ఆ గొప్ప పిరమిడు, తలరాయికి తగినట్టుగా చెక్కబడినది, దావీదు నక్షత్రము దాని స్థానములో స్థిరపడే విధంగా అది రూపుదిద్దబడినది. మరియు జీవముగల దేవునియొక్క గొప్ప సంఘము పక్షిరాజు రెక్కలవలె పైకి లేపబడి, సుదూరాన్న మహిమలోనికి కొనిపోబడుతుంది. అవును.

258 అది ఇప్పుడే, ఇప్పుడే, మన శరీరములలోనేయై యున్నది: క్రొత్త భాషలు మాట్లాడటంతో; ప్రవచించడంతో, జరుగబోవువాటిని ముందుగా చూడటంతో; రోగుల మీద చేతులుంచగా, వారు స్వస్థత పొందడంతోయైయున్నది; లోకము, మరియు లోక సంగతులన్నీ చచ్చిపోయినవి, మనము మరణమునుండి జీవములోనికి దాటియున్నాము, మరియు మనము ఆ శక్తిని కలిగియున్నాము. హల్లెలూయా!

ఆ పునరుత్థాన ఉదయమున,
మరణపు ముద్రలు బ్రద్దలుచేయబడినప్పుడు,
మనము తిరిగిలేచెదము (హల్లెలూయా!) మనము
తిరిగిలేచెదము. (ఆమేన్!)

259 దానిని చేయకుండా మనల్ని ఆపడానికి పాతాళములోని దయ్యాలన్ని కూడా సరిపోవు. మనము ఈ ఘడియ కొరకు దేవునిచేత ముందుగా నియమించబడ్డాము. దేవునియొక్క వాక్యము నేరుగా మనలోనుండి దానినది ప్రత్యక్షపరచుకుంటున్నది. మరియు దేవునియొక్క వాగ్దాన వాక్యముచేత, మనము దేవుని సన్నిధిలో జీవిస్తున్నాము. నేను లేవకుండా పాతాళములోని ఒక్క దయ్యము కూడా నన్ను ఆపలేదు. ఆ ఉదయమున, వాడు నాకు ఒక్క ద్వారమును కూడా మూయలేడు. ముద్రలు బ్రద్దలు చేయబడినవి. హల్లెలూయా!

260 నేను స్వతంత్రుడను. నేను ఒక పక్షిరాజును. నేను ఇక ఎంతమాత్రము ఒక పంజరంలో లేను, అయితే నేను స్వతంత్రుడనైయున్నాను. నేను మృతులలోనుండి లేచాను, యేసుక్రీస్తు యొక్క నూతన జీవములోనికి లేచాను. నేను మాత్రమే కాదు

గానీ, ఆ దేవుని ఆత్మతో నింపబడి, ఇక్కడ కూర్చొనియున్న ప్రతీ స్త్రీ, పురుషుడు, అమ్మాయి లేదా అబ్బాయి, క్రీస్తులో ఒక నూతన సృష్టియైయున్నారు. మరియు మీరు ఒక పక్షిరాజైయున్నారు.

261 ఈ దినమున, మనము సజీవులమైయుండి, మరియు పునరుత్థానమును ఎన్నటెన్నటికీ ఆనందిస్తున్నాము. ఆయన జీవించుచున్నాడు గనుక, మనము కూడా, జీవించుచున్నాము. మరియు మనల్ని జీవింపజేస్తూ, ఆయన మనలో జీవిస్తున్నాడు. మరియు ఆయనను మృతులలోనుండి లేపిన ఆత్మ, మనలో నివసిస్తూ, ఆ నిత్యమైన ఈస్టరున, మర్త్యమైన మన శరీరములను పురిగొల్పుతుంది. దేవునికి మహిమ!

262 ఓ, ప్రపంచాన్ని తీసుకోండి, మీకు కావలసిన దేనినైనా తీసుకోండి, కానీ నాకు యేసును ఇవ్వండి. ఆమేన్. నేను ఆయనను ప్రేమిస్తున్నాను. ఆయనే, నా ప్రపంచమైయున్నాడు.

263 మరియు మీరు ఆయనలో భాగమైయున్నారు గనుక, నేను మీలో భాగమైయున్నాను, మరియు మీరు నాలో భాగమైయున్నారు. మరియు, మనము కలిసి, ఆయనలో భాగమైయున్నాము.

264 ఓ, క్రైస్తవుడా, మనం అసలు ఎటువంటి అవకాశమును కలిగియుంటున్నామో తెలుసా! పరిశుద్ధుడైన పౌలు ఎన్నడూ కలగననటువంటి అవకాశములను మనము కలిగియున్నాము. హనోకు, మరియు ఏలీయా, మరియు వారందరూ ఎన్నడూ కలిగిలేనటువంటి అవకాశములను మనము కలిగియున్నాము. ఇప్పుడు మనము కలిగియుంటున్న అవకాశములు అటువంటివి!

265 మరియు బయట ఎక్కడో ఒకదగ్గర ఒక చిన్న గొర్రెపిల్ల ఉన్నది, మరియు అది మందలోనికి వచ్చేవరకు ఆయన తృప్తిచెందడు. దేవుని సహాయము ద్వారా, మరియు ఒక దర్శనము ద్వారా, మరియు **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** అనేదాని ద్వారా, నేను మరలా ఆ సముద్రాన్ని దాటివెళ్తున్నాను. నాకు తెలిసినంతవరకు, ఆ ఆఖరి చిన్న గొర్రెపిల్ల అక్కడ ఒక నల్లజాతికి చెందినది కావచ్చును, వారికసలు ఒక అంతరాత్మ ఉందని కూడా వారు తలంచకపోవచ్చును. కానీ దేవునికి భిన్నంగా తెలుసు. అది ఎక్కడున్నా గాని, దానిని కనుగొనడానికి, నా జీవితములోని చివరి దినము వరకు కూడా నేను వెదుకుతాను.

266 ఈ కఠినమైన విషయాలను చెప్పడం ద్వారా నేను ఎవరినీ ఎన్నడూ అభ్యంతరపరచలేదని ఆశపడుతున్నాను. నేను...మీరు సంఘానికి వెళ్ళకూడదని నేను కోరుతున్నట్లు కాదు. నిశ్చయంగా, మీరు సంఘానికి వెళ్ళాలని నేను కోరుతున్నాను. మీరు ఏ సంఘానికి వెళ్తున్నారో అక్కడికి మీరు వెళ్ళండి. కానీ కేవలం దానినే మీ నిరీక్షణగా చేసుకోకండి, "మంచిది, నేను దీనికి చెందియున్నాను, లేదా నేను దానికి చెందియున్నాను," అని చెప్పకండి. ఓ, సహోదరుడా, సహోదరీ, క్రీస్తుకు చెందియుండండి. సంఘానికి వెళ్ళండి, కానీ క్రీస్తుకు చెందియుండండి. ఆమేన్.

267 ఆ—ఆ సంభావ్యత, అది గనుక మీలో లేనట్లైతే, సరిగ్గా ఇప్పుడే అది మిమ్మల్ని జీవమునకు పురిగొల్పును గాక. ఇప్పుడు మీరు దానిని స్వీకరించరా?

268 ఈ గది పూర్తిగా దానితో నిండియున్నది. నేను దానిని నా మీదయంతా అనుభూతి చెందుతున్నాను. అది ఇక్కడున్నదని నాకు తెలుసు, ఆ దేవునియొక్క శక్తి, దర్శనములను చూసే ఆ గొప్ప దీర్ఘదర్శి, ఎన్నడూ తప్పిపోని సంగతులను చెప్పే ఆ గొప్ప భవిష్యత్ వక్త, ఎవరు పలికినప్పుడు ఏ మనుష్యుడును “కాదు,” అని చెప్పలేడో అట్టి ఆ గొప్ప ఆయన, ఎవరు తెరుస్తే మరెవ్వరూ మూసివేయలేరో అట్టి ఆయన ఇక్కడ ఉన్నాడని నాకు తెలుసు. మృతుడైనవాడు ఇప్పుడు సజీవుడైయున్నాడు, మరియు సజీవుడైయుండి, ఈనాడు, ఇక్కడ ఫీనిక్సులో, నూతనముగా–జన్మించిన పుష్పముల మధ్యన నడుస్తున్నాడు.

269 ఆ ఈస్టరు ఉదయమున ప్రతీ లిల్లీయొక్క బుగ్గ మీద మరియు ప్రతీ గులాబియొక్క బుగ్గ మీద మంచుయొక్క కన్నీటి బిందువులు పడియున్నవనుటలో, ఎటువంటి ఆశ్చర్యము లేదు. ఎందుకు? అది ఆ భూమిలోనుండి పైకి తీసుకురాబడినదని, మరియు ఇంకొక చోట ఒక నిత్యమైన పుష్పము వికసించుచున్నదని దానికి తెలుసు. ఏదో ఒక రోజు అది దాని స్థానమును తీసుకుంటుంది. అది నిజము.

270 మన బుగ్గల మీదుగా ఆనందభాష్పములు పారుతాయనడంలో, ఎటువంటి ఆశ్చర్యము లేదు. అదే రూపాంతరపరిచే శక్తి మన జీవితాలలోకి వస్తూ మరియు మనల్ని నింపడాన్ని మనము అనుభూతి చెందుతుండగా మన హృదయములు వణుకుతూ కుదిపివేయబడటంలో, ఎటువంటి ఆశ్చర్యము లేదు, చివరికి అది మనల్ని పరలోకమునుండి వచ్చే ఒక భాషలో సైతం మాట్లాడేటట్లు చేస్తున్నది.

271 మనము అక్కడ ఆయనయొక్క సన్నిధిలోనికి ఎంతగా పురిగొల్పబడ్డామంటే, ప్రవచించడము, ముందుగా చూడటము, ముందుగా చెప్పడము, మరియు ప్రతీది వాక్యముతో సరిగ్గా సరితూగుచున్నది. అది గనుక దానికి వ్యతిరేకముగా ప్రవచిస్తున్నట్లైతే, దానిని నమ్మకండి. కానీ అది గనుక వాక్యముతో సరితూగుచున్నట్లైతే, అది ఇదివరకే ఇట్లు పలుకబడినది, **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**.

272 “భయపడకుము. నేను మృతుడనైతిని, మరియు నిరంతరము సజీవుడనైయున్నాను.” ఈ వాక్యములోని ప్రతీ అక్షరమును మీ హృదయములోనికి ముద్రించే దేవునియొక్క ఈస్టరు ముద్ర అదేయైయున్నది. ముద్ర అంటే ఏమిటి? “మీరు వ్రాయబడిన పత్రికలైయున్నారు, మనుష్యులందరిచేత చదువబడుతున్నారు.” మీకు అది తెలుసు. అయితే దేవుడు మీపై హక్కు తీసుకున్నప్పుడు, మీరు క్రీస్తుతో కూడ తిరిగిలేచారని, దేవుడు ఈస్టరు ముద్రతో మిమ్మల్ని ముద్రించాడు, మరియు మీరు ఒక నూతన సృష్టియైయున్నారు.

273 ఈ ఉదయం మీరు గనుక ముద్రించబడనట్లైతే, మనము మన శిరస్సులను వంచగా అలాగు చేయండి.

274 [ఒక సహోదరుడు మరొక భాషలో మాట్లాడుతున్నాడు. టేపులో ఖాళీగా ఉన్నది—సంపా.]_ _ _ప్రభువా. మీరు దానిని విన్నారా?

275 మీ తలలు వంచియుండగా, ఇప్పుడు ఆలోచించండి. రోమా 8:11, “మృతులలోనుండి క్రీస్తును లేపిన ఆత్మ మీలో నివసించినట్లైతే, మర్త్యమైన మీ శరీరములను కూడా అది పురిగొల్పుతుంది.”

276 ప్రజలారా, మనమింకా దేనికొరకు ఎదురుచూడగలము? ఇంకా ఏమి మిగిలియున్నది? ఫర్మోసా ప్రాంతమును మరియు ప్రపంచమంతటినీ చూడండి. మరియు అణుక్షిపణులు మరియు అటువంటివన్నీ ప్రపంచాన్ని తాకడానికి సిద్ధంగా ఉన్నాయి, మరియు అంతటా ఉద్రిక్తత, భయము, మరియు కేకలు వేయడము ఉన్నది. మరియు ఈ సినీ నటులు, బయట అక్కడ, అన్ని రకాల జోకులను చెప్తూ ఉన్నారు, రాత్రిపూట, సమాధుల దొడ్డిలోనుండి వెళ్తున్న ఒక చిన్న అబ్బాయి, ఈలవేసుకుంటూ వెళ్తున్నట్లే, అంతా బాగానే ఉందని ప్రజలను నమ్మించడానికి ప్రయత్నిస్తున్నారు. మీరు మోసపరచబడకండి. ప్రభువుయొక్క రాకడ సమీపంగా ఉన్నది.

277 ఈ మధ్యన ఒక రోజు, మీరు గమనించారా, ఒక జాలరి వచ్చి మరియు నాతో చెప్పాడు, దిగువున ఆ సముద్రపు బొంకలో, ఆ, ఒక కరుకైన చోట లేదా దిగువున ఇక్కడ అటువంటి ఒక దానివద్ద కూర్చొనియున్నాడు. మరియు ఏ విధంగా, గ్రీసులో ఆ, ఆ భూకంపము కుదిపివేయడానికి చాలా ముందుగానే, మరి సాధారణంగా ఉదయము ఆ సమయానికి ఆహారము తినే చేపలు, అవి తినలేదు. అది ఏమిటి? అవి ఉపరితలమున లేవు. అది సంభవించిన రెండవసారి కూడా, అదే కార్యము జరిగినది. ఏదో జరుగబోతున్నదని సరిగ్గా అప్పుడే అతనికి అర్థమైనది. ఆ సమయములో ఆ చేపలు తినడంలేదు.

278 మరియు చేపలను తినే సముద్రపక్షులు మరియు మొదలగునవన్నీ, అవి తినడం మానేశాయి. ఆ తెల్లవారుజామున, మరి అవి తినే సమయం అదేయైయున్నది. అయితే అవి కేవలం ఆ ఒడ్డున ఉన్నాయి, కొండచరియల నుండి మరియు అటువంటివాటి నుండి దూరంగా వచ్చేశాయి. ఏలయనగా, కేవలం కొద్ది నిమిషాలలోనే, భూగర్భమునుండి, సముద్ర అడుగుభాగమునుండి సముద్రపునాచు మరుగుతున్నట్లుగా పైకి ఎగిసిపడింది. చూశారా? అది జరుగడానికిముందే ఆ చేపలకు అది తెలిసినది.

279 ఇండియాకి వెళ్ళినప్పుడు, నేను వార్తాపత్రికను చదివాను, అందులో, "భూకంపము ఆగిపోయియుండవచ్చును" అని వ్రాయబడియున్నది. కొన్ని రోజులవరకు, ఆ చిన్న పిట్టలు బండలలో ఉన్న వాటి గూళ్ళకు తిరిగి రాలేదు. పశువులు పగటి ఎండలో, ఆ పశులశాలల చుట్టూ...ఆ నీడలో నిలబడలేదు. గొర్రెలు సరిగ్గా పొలము మధ్యలో నిలబడి, ఒకదానికొకటి ఆనుకొని ఉన్నాయి. ఆ భూకంపము సంభవించడానికిముందు రెండు లేదా మూడు రోజులు, అవి ఆ బండల వద్దకు అసలు వెళ్ళలేదు.

280 ఎందుకు? ఆ గొర్రెలకు అది తెలిసినది. ఏదో జరుగబోతున్నదని వాటికి తెలుసు. ఏదో జరుగబోతున్నదని ఆ పక్షులకు తెలుసు. ఏదో జరుగబోతున్నదని ఆ సముద్రపు పక్షులకు తెలుసు. ఏదో జరుగబోతున్నదని ఆ చేపలకు తెలుసు. అది ఆ జంతువులను ఓడలోనికి నడిపించిన అదే దేవుడైయున్నాడు.

281 ఆత్మతో-నింపబడిన ప్రజలారా, ఏదో జరుగబోతున్నదని, మీరు చూడటంలేదా? ప్రభువైన యేసుయొక్క రాకడ కాకుండా; ప్రపంచాన్ని ఊడ్చివేసే ఏదోఒక గొప్పదాని కొరకు ఎదురుచూడకండి. గుర్తుంచుకోండి, కేవలం ప్రభువుయొక్క వాక్యములను మరియు వాగ్దానమును గుర్తుంచుకోండి.

282 మీరు త్వరగా లోపలికి రారా? ఆ పెద్ద గోడల నుండి దూరంగా వెళ్ళండి. ఇప్పుడు పునరుత్థానము సమీపముగా ఉన్నది. తాము ఆ పునరుత్థానములోకి వెళ్తారో లేదో ఎరుగకయుండి, మరియు తమలో ఆ పునరుత్థానపు శక్తి ఉన్నదనే నిశ్చయతను కలిగిలేనివారు ఎవరైనా ఇక్కడ ఉన్నట్లైతే చెప్తున్నాను!

283 చర్మపు పురుగులు దానిని నాశనం చేసినాగానీ, సరిగ్గా మీ మీదనే ఒక అణుబాంబు ప్రేలినాగానీ, ఆ పురిగొల్పేశక్తిని, పునరుత్థానపు శక్తిని అది ఎన్నడూ నాశనం చేయలేదు. లేదు, లేదు. సహోదరీ, సహోదరుడా, నీ ప్రశస్తమైన పేరు ఆవలిన గొఱ్ఱెపిల్ల జీవగ్రంథములో పెట్టబడినది. ఏ మనుష్యుడు దానిని తుడిచివేయలేడు. ఆయనయొక్క రక్తము నీ పేరును కొనియుండగా, అక్కడ ఆ గ్రంథములోనుండి దానిని తుడిచివేయగల మూలకములు, ఈ ప్రపంచములోనే లేవు.

284 దాని గురించి మీకు నిశ్చయత లేనట్లైతే, ఇప్పుడు దాని విషయంలో నిర్లక్ష్యంగా ఉండకండి——నిర్లక్ష్యంగా ఉండకండి. చూశారా? మీరు ఎక్కడో ఏదో ఒక చోట ఒక అడ్డుకట్ట దగ్గర నిర్లక్ష్యంగా దాటివెళ్ళినా కూడా ఏదో ప్రమాదం జరిగి చనిపోకుండా ఉండవచ్చేమో గానీ, ఈ అడ్డుకట్ట గుండా మాత్రం మీరు పరుగెత్తకూడదు. లేదు, లేదు. మీరు దానికి మూల్యం చెల్లిస్తారు. మీరు దానిని చేయకూడదు. ఇప్పుడు ఒక ఎర్రటి దీపము వెలుగుచున్నది. దాటివేయండి, మీ స్వంత ఆలోచనలను దాటివేయండి. లోకసంబంధమైన కార్యములను దాటివేయండి.

285 రండి. మనం ఈ ఘనమైన ఈస్టరు సమయాన పునరుత్థానము చెందుదాము, ఇది గొప్ప ఈస్టరు సంబరమైయున్నది. ఈ వారము మీరు మీ హృదయములో దానిని సంబరముగా జరుపుకోగలరా? మీరు అలా చేయలేనట్లైతే, మీరు దేవుని తట్టుకు మీ చెయ్యిని ఎత్తగలరా?

286 ఇట్లు చెప్పండి, "దేవా, దాని విషయంలో నాకు నిశ్చయత లేదు. అదంతా నేను అసలు చేయగలనో లేదో నాకు తెలియదు. నీవు నాకు సహాయము చేస్తావా? ప్రభువా, నేను నీ తట్టుకు నా చెయ్యిని ఎత్తబోవుచున్నాను. నాకు సహాయము చేయుము." దేవుడు నిన్ను దీవించును గాక. దేవుడు నిన్ను దీవించును గాక. అది మంచిది. "ప్రభువా, నాకు——నాకు——నాకు నీవు కావాలి. నాకు సహాయం చేయుము. నేను——నేను——నేను తిరిగి లేపబడాలని కోరుతున్నాను. నాకు——నాకు అది జరగాలని కోరుతున్నాను. సరిగ్గా ఇప్పుడే నేను ఆ సంభావ్యతను కలిగియుండగోరుతున్నాను. విషయం సరిగ్గా ఉన్నదని నేను తెలుసుకొనగోరుతున్నాను. ప్రభువా, సమస్తమూ సరిగ్గా ఉన్నదని నేను తెలుసుకొనగోరుతున్నాను. నేను ఈ విషయంలో ఎటువంటి పొరపాటును చేయకూడదని, నాకు తెలుసు-..." అలాగైతే మీరు ఎటువంటి పొరపాటును చేయకూడదు. అది...అది ఎంతో ఆలస్యమైపోతుంది. ఇదే అనుకూల దినము. మై! ఇదే అనుకూల దినమైయున్నది. ఇంకా వేచియుండకండి.

287 ఈ మధ్యనే, నేను బోధిస్తూ ఉన్నాను. ఒక వృద్ధుడైన నల్లజాతీయుడు అక్కడ ఆ భవనము వెనుకకు వచ్చి, నన్ను కలిశాడు. ఇట్లు చెప్పాడు, ఇట్లన్నాడు, "రెవరెండ్ గారు, నేను నీకు చెప్పగోరుతున్నాను. నీవు చెప్పేది సరియైనదని నేను చెప్తున్నాను." అతడు ఇట్లన్నాడు, "చాలా కాలం క్రితమే, నేను ప్రభువుతో చెప్పాను,

ఆ ఉదయమున నేను నా చేతిలో నా టికెట్టును కలిగియుండగోరుతున్నాను. దాని మీద టిక్కు కొట్టబడినదని నేను తెలుసుకొనగోరుతున్నాను." ఇంకా ఇట్లన్నాడు, "అక్కడ ఆ నది వద్ద చాలా ఇబ్బంది ఉంటుంది." అతడు ఇట్లు చెప్పాడు, "నేను——నేను——నేను, ఆ నది వద్దకు వెళ్తున్నాను." అతడింకా ఇట్లన్నాడు, "అక్కడ నాకు——నాకు ఎటువంటి సమస్య కలుగకూడదు. అవన్నీ సరిగ్గా ఇక్కడే సరిచేయబడాలని నేను కోరుతున్నాను." అది నిజము.

288 మీ వీసాను పొందుకున్నారా? మీరు గనుక మీ వీసాను కలిగిలేకపోతే... మీరు ఒక పాస్పోర్ట్ ను కలిగియుండవచ్చును, కానీ, మీరు మీ వీసాను కలిగిలేకపోతే, మీరు ఆ దేశములో ప్రవేశించలేరు. మీకది తెలుసు. మీరు సమస్తమును సిద్ధం చేసుకున్నారా? లేనట్లైతే, సరిగ్గా ఇప్పుడే దానిని చేయవలసిన సమయమైయున్నది.

289 మీరు కొద్దిగా భయపడుతున్నారేమో, భయపడకండి. ఇప్పుడు, ఇక్కడ దాదాపు ఒక వందమంది చేతులెత్తారు. కాబట్టి మీరు కొద్దిగా భయపడుతున్నట్లైతే, ఇప్పుడు మనం దానిని పరిష్కరించుదాము.

290 ఇప్పుడు, మనకు భిన్నమైన విధానములు ఉంటాయని నాకు తెలుసు. కొందరు, "పైకి రండి, నన్ను మీతో కరచాలనం చేయనివ్వండి" అని అంటారు. మరికొందరు, "పైకి వచ్చి, బలిపీఠం వద్ద మోకరించండి" అని అంటారు. ఇప్పుడు, అవి మంచివే. నేను దానికి వ్యతిరిక్తంగా చెప్పడానికి, అసలు, ఒక్క మాటను కూడా కలిగిలేను, ఒక్క విషయం కూడా లేదు, వారు చెప్పేది ఏదైనా మంచిదే.

291 అయితే మీకు నా విధానాన్ని చెప్పనివ్వండి. "ఎందరైతే నమ్మారో, ఎందరైతే... బలిపీఠం నొద్దకు రావడం మీరు నమ్మేటట్లుగా చేయదు. దైవసేవకునితో కరచాలనం చేయడం మీరు నమ్మేటట్లుగా చేయదు. అయితే మీరు గనుక దేవునిచేత పిలువబడినట్లైతే, మరియు ఆదిలోనే మీరు ఒక పక్షిరాజుయైతే, కేవలం ఒక కేకనే మీకు చెప్తుంది. మీరు నమ్ముతారు. మీరు గనుక నిజంగా దానిని నమ్మితే, నేను మీతో పాటు ప్రార్థించబోతున్నాను.

292 ఇంకొద్దిసేపైనా ఆ పక్షిరాజు పిల్ల ఆ పెరడులో ఉండటాన్ని మీరు ఊహించగలరా? లేదు, లేదు. అ-హా. లేదు. స్నేహితుడా, ఇంకెంతమాత్రము ఇక్కడ ఉండవద్దు. మనం——మనం ఇప్పుడే ఎత్తబడదాము. దానిని చేయడానికి దేవునియొక్క కృప ఇక్కడున్నది.

293 పరలోకపు తండ్రీ, మేము ముగింపు ఘడియనొద్దకు వస్తున్నామని మేము గ్రహిస్తున్నాము. ఇక్కడ ఉండటానికి మాకు ఇంకెంతో సమయం లేదు. మా వయస్సును బట్టి కాదు, అయితే కాలమును బట్టియైయున్నది. ఇక్కడ కూర్చొనియున్న అనేకమంది యవ్వనస్థులు, ఇది జరిగినప్పుడు సజీవులుగా ఉంటారని మేము నమ్ముతున్నాము. అది ఈ దినమునే జరుగవచ్చు. ఆ నిముషము గాని లేదా ఆ ఘడియ గాని మాకు తెలియదు. కానీ, ప్రభువా, "ఈ సంగతులు జరుగుటను మీరు చూసినప్పుడు," అని నీవు మాతో చెప్పావు, మరియు అవి ఇప్పటికీ ఎంతో కాలంగా జరుగుతూ ఉన్నాయి.

294 శాస్త్రవేత్తల ప్రకారంగా, మేమెంతో ముందుకు దాటియున్నామని మాకు తెలుసు. ఆరు, ఏడు సంవత్సరాల క్రితం, మేము అర్ధరాత్రికి మూడు నిముషాల

వద్ద ఉన్నాము. ఇప్పుడు ఆ సమయం ఎంత అవుతున్నదో, మాకు తెలియదు, కానీ మేము చాలా సమీపముగా ఉన్నామని మాకు తెలుసు.

295 ఓ దేవా, ఆ నిశ్చయతను కలిగియుండటం: దేవునియొక్క ప్రతీ వాగ్దానమునకు మా హృదయం "ఆమేన్" అని స్పదించడం, మా లోపలికి వచ్చిన ఆత్మ, తానే మా ఉనికిని పురిగొల్పుతాడని, చూడటం.

296 దేవా, ఈ ఉదయం, నా సహోదరులు దానిని చూడటానికి అనుమతించుము. ఆ ఆత్మ లోపలికి వచ్చి మరియు వాక్యమునకు పురిగొల్పుతుందని, నా సహోదరులు చూడటానికి అనుమతించుము. ప్రభువా, నా సహోదరిలను కూడా అదే కార్యమును చూడనిమ్ము. మరియు పిదప ఆ వాక్యమునకు పురిగొల్పబడనివ్వని దేనినైనా వారు చూసినట్లైతే, ఓ దేవా, వారు వెంటనే దానిని వదిలించుకొందురు గాక తండ్రీ, దానిని దయచేయుము. ఇప్పుడు అదంతా నీ చేతుల్లో ఉన్నది. నేను అనేక విషయాలలో విఫలమయ్యానని నాకు తెలుసు, మరియు నిరంతరం విఫలమవుతూనే ఉంటాను, కానీ, ప్రభువా, నేను నాకు తెలిసిదానంతటినీ చేశాను. ఇప్పుడు అది నీ చేతుల్లో ఉన్నది. వారు నీవారైయున్నారు. యేసు నామములో, తండ్రి, వారిని స్వీకరించుము.

297 ఇప్పుడు ఇక్కడ ఉండి మరియు మీ శరీరములకు స్వస్థత అవసరమున్నవారి కొరకైయున్నది. ఇక్కడ ఎంతమంది విశ్వాసులున్నారు? మీ చెయ్యిని పైకెత్తండి. "నేను నా హృదయమును ఎరిగియున్నంతవరకు, నేను ఒక విశ్వాసినైయున్నాను." ఎంతమంది కలిగియున్నారు? మీరు మృతులలో నుండి లేపబడ్డారని, సరిగ్గా ఇప్పుడే, మీ హృదయంలో ఎటువంటి సందేహపు ఛాయయైనా లేకుండా ఎరిగియున్నవారు ఎంతమంది ఉన్నారు? మీరు ఎరిగియున్నారా? ఓ, మై! అలాగైతే ఇటువంటి ఒక కూడికలో ఏమి సంభవించగలదు? నేను ఆలస్యము చేశానని నాకు తెలుసు, కానీ సరిగ్గా ఇప్పుడు ఏమి సంభవించగలదు? అసలు ఏమి సంభవించగలదో ఆలోచించుడి. ఆ సంభావ్యత సరిగ్గా మీలోనే ఉన్నది. చూశారా? మీ చెయ్యిని పైకెత్తిన మీరు, మీరు దేవునికి, ఒక ప్రమాణము చేసినట్లుగా ఉన్నది, అదేమిటంటే, "నాకు ఏదో జరిగినదని నేను ఎరిగియున్నాను. నేనెక్కడ ఉండవలసియున్నానో నేను సరిగ్గా అక్కడ లేకపోవచ్చును."

298 నేను కూడా లేను. లేదు, అయ్యా. నేనెక్కడ ఉండవలసియున్నానో దానికి నేను చాలా దూరంలో ఉన్నాను. కానీ ఈ ఒక్క విషయమును నేను ఎరిగియున్నాను, నేను మరణము నుండి జీవములోనికి దాటియున్నాను. నాకు ఏదో జరిగినదని నాకు తెలుసు. చాలా‐‐‐ఇప్పుడు ఒక వృద్ధుడనైయుండగా కాదు, కానీ అనేక, అనేక సంవత్సరాల క్రితమే, అది జరిగినది.

299 మరియు నాకు తెలుసు ఆ రోజు, నేను ఆ ఆసుపత్రిలోనికి నడచి వెళ్ళినప్పుడు, నేను నా గొప్ప సవాలును ఎదుర్కొన్నప్పుడు, నా భార్య మరణించడాన్ని నేను చూశాను, నేను ఆమె ప్రాణము కొరకు అడుగుతూ ఉన్నాను, "మరి వీధి మూలన నిలబడి ప్రకటించి, మరియు రోగుల కొరకు ప్రార్థించడం తప్ప నేనేమి చేశాను?"

మరియు అప్పుడు సాతానుడు ఇట్లన్నాడు, "మంచిది, ఆయన నీ ప్రార్థనకు జవాబు ఇవ్వడు."

300 ఆమె మరణించడాన్ని నేను చూశాను, కానీ ఆమెలో ఆ పునరుత్థానపు శక్తి ఉన్నదని నాకు తెలుసు. ఆ ఎముకలు తిరిగి లేస్తాయి.

301 నా చిన్న బిడ్డ అక్కడ పడుకొనియుండటాన్ని నేను చూశాను. మరియు నేను తనపై నా చేయి పెట్టి, "దేవా, తనను తీసుకోకు," అని అన్నాను.

302 ఆయన తెరను వేసేసి, "నేను ఇక ఎంతమాత్రము నీ ప్రార్థనను వినను," అని చెప్పినట్లుగా అగుపించినది.

303 సాతానుడు ఇట్లన్నాడు, "అదిగో విషయం అదే. కేవలం ఒక్క మాట చాలు..." ఆయన ఉన్నాడని నాకు తెలుసు గనుక, నాతో దేవుడు లేడని చెప్పకూడదని వాడు ఎరిగియున్నాడు. అయితే వాడు ఆయన నన్ను ప్రేమించడంలేదని, ఆయన నాపట్ల శ్రద్ధ వహించడంలేదని చెప్పాడు. చూశారా? తర్కముగా ఉన్న ప్రతీ విషయాన్ని చెప్పాడు, ఇట్లన్నాడు, "నీవు కేవలం ఒక యౌవనస్తుడవు, నీకు ఇంకా ఇరువై సంవత్సరాలే. నీ భార్య దిగువున ఇక్కడ ఒక శవాల గదిలో పెట్టబడినది. మరియు ఇదిగో నీ కూతురు అక్కడికే వెళ్తున్నది. మరియు—మరియు అసలు...ఆయన ఒక గొప్ప స్వస్థపరిచేవాడని, మరియు ఆయన ఇదంతా అయ్యున్నాడని నీవు చెప్పావు. మరియు, చూడు, ఆయన ఏమి చేస్తున్నాడు? ఒక్క మాట, ఆయన దానిని పలుకవలసిన అవసరం కూడా లేదు, కేవలం క్రింద అటువైపుకు చూసి మరియు ఇట్లంటే చాలు. కేవలం తన తలను ఊపితే చాలు, అవసరమైనదంతా అదేయైయున్నది, మరియు ఆ బిడ్డ స్వస్థపరచబడుతుంది. కానీ, నీవు చూడు, ఆయన నిన్ను ప్రేమించడంలేదు. ఆయన నిన్ను పట్టించుకోవడంలేదు. సరిగ్గా ఇప్పుడే అక్కడ నీ బిడ్డ మరణించడానికి అనుమతిస్తున్నాడు, మరియు చిట్టచివరికి ఈ అంధకార ఘడియలో నీ ప్రార్థన వినడానికి కూడా తిరస్కరించాడు."

304 వాడు చెప్పిన ప్రతీ విషయం కూడా ఖచ్చితంగా నిజమేయైయున్నది. "ఇంకా నీవు ఏమి చేశావు? నీవు నిలబడలేనంతగా, దినమెల్ల పనిచేశావు. మరియు పిదప రాత్రంతా పన్నెండు, ఒంటిగంట వరకు అధ్యయనం చేశావు. వీధిమూలల్లో నిలబడి, బోధించావు. ప్రార్థించడానికి ఆసుపత్రులకు ఫోన్లు చేశావు. అప్పుడే లోపలికి వచ్చి, ఒక కుర్చీలో కూర్చొని, అక్కడే ఉండి మరియు ఒకటి లేదా రెండు గంటలు నిద్రపోయి, మరియు తిరిగి పనికి వెళ్ళావు. మరుసటి రాత్రి, అదే కార్యమును చేశావు. మరియు ఇదిగో దాదాపు ఇరవై-ఒకటి, ఇరవై-రెండు సంవత్సరాల వయస్సు కలిగి, నీవు ఇక్కడున్నావు. నీవు సహవాసం చేసిన ప్రతీ స్నేహితుడు, ప్రతీ యవ్వన స్త్రీ, ప్రతీ యవ్వనస్థుడు, నిన్ను ఒక పిచ్చివాడని అన్నారు. నీవు ఏమి చేశావు? నిన్ను నీవు బుద్ధిహీనునిగా చేసికున్నావు. నీవు దానిని చూడటం లేదా?" నేను అప్పుడే దాదాపు వాడితో ఏకీభవించనైయున్నాను.

305 మరియు నా లోపల ఏదో ఉన్నది, అదే ఆ పురిగొల్పే శక్తియైయున్నది. నేను ఇట్లన్నాను, "యెహోవా ఇచ్చెను, మరియు యెహోవా తీసుకొనెను. యెహోవా నామమునకే స్తుతి కలుగును గాక."

నా ఆశలన్ని నీరుగారిపోయినప్పుడు,
అప్పుడు ఆయనే నా నిరీక్షణ మరియు ఆధారమైయున్నాడు.

ఏలయనగా క్రీస్తు మీద, ఆ...

[టేపులో ఖాళీగా ఉన్నది—సంపా.]...మునిగిపోవుచున్న ఇసుకయైయున్నది.

ఓ, ఆయన జయధ్వనితో వచ్చును,
అప్పుడు నేను ఆయనలో కనుగొనబడుదును గాక,
ఆయన నీతి వస్త్రాలలో చుట్టబడి కనుగొనబడుదును గాక.

306 నా స్వంత నీతి వస్త్రాలలో కాదు; నాకు ఏవీ లేవు. నావి నీచమైన, మురికి గుడ్డలైయున్నవి. నేను నా బోధ మీద ఆధారపడి పరలోకానికి వెళ్ళుటకు ఇష్టపడను. నేను నా దర్శనాల మీద ఆధారపడి పరలోకానికి వెళ్ళుటకు ఇష్టపడను. నేను నా హృదయంలో ఆయనయొక్క కృపను పట్టుకొనియున్నాను గనుక పరలోకానికి వెళ్తున్నాను. ఆయనయొక్క కృప, దాని కారణంగానే నేను వెళ్తున్నాను. మనం ఆ విధంగానే వెళ్తాము.

307 ఓ, స్నేహితుడా, నీవు ఈ శరీరములో ఒక భాగమైయున్నావు. మీరు దేవుని చిన్న పిల్లలైయున్నారు. ఇప్పుడు, మీ నిరీక్షణను కట్టడానికి నేను దీనిని చెప్తున్నాను. మీరు కనుగొన్నట్లైతే...

308 నేను గనుక మీ దృష్టిలో దయను పొందినట్లైతే, మీకు సత్యమును చెప్పినట్లైతే...మరి నేను మీతో చెప్పినది, సంవత్సరాల క్రితమే, ప్రవక్త చెప్పినదైయున్నది. నన్ను నేను ఆయనయొక్క ప్రవక్తగా చేసుకోవడంలేదు. లేదు, అయ్యా. అయితే నేను మీకు సత్యమునే చెప్తున్నాను. ఆయన సరియైనది కాకుండా దేనినైనా ఎప్పుడైనా చెప్పాడా? ఇక్కడ ఫీనిక్సులో, ఇరవై-ఎన్నో సంవత్సరాలుగా నేను మిమ్మల్ని ఎరిగియున్నాను, నేను *ఆయనతో దాని గురించి మాట్లాడగోరుచున్నాను,* అనే ఆ పాట పాడబడినప్పటినుండి ఎరిగియున్నాను, అది సహోదరుడు ఔట్లాయొక్క, మరియు సహోదరుడు గార్సియాయొక్క సంఘము వద్దనని, నేను నమ్ముతున్నాను. ప్రభువు నామములో నేను మీతో చెప్పినది ఏదైనా ఎన్నడైనా జరుగకుండా ఉన్నదా?

309 గుర్తుంచుకోండి, ఒకే ఒక్క నిరీక్షణ ఉన్నది. అదేమిటంటే ఈ పురిగొల్పే శక్తిని పొందుకోవడమే. అది మిమ్మల్ని పట్టుకుంటుంది. మిగతా ప్రతీది వదిలేసినప్పుడు, అది మిమ్మల్ని పట్టుకుంటుంది.

310 వారిలో కొందరు ఇట్లన్నారు, "సహోదరుడా బ్రెన్హామ్, నీవు నీ మతమును కాపాడుకున్నావా?"

నేను ఇట్లు చెప్పాను, "లేదు. అదే నన్ను కాపాడినది."

311 అది నన్ను కాపాడుతుంది. నేను దానిని కాపాడుకోను. విషయం నేను పట్టుకున్నానా, లేదా అనేది కాదు. విషయం ఆయన పట్టుకున్నాడా, లేదా అనేదియైయున్నది. నా కొరకు వ్రేలాడినది ఆయనే.

312 ఆయన దానిని చేయాల్సిన అవసరంలేదు. ప్రతీ చెట్టు మీద దేవదూతలు కూర్చొని, "కేవలం నీ వ్రేళ్ళను తెరువుము. కేవలం చూపించు; నీవు దానిని సిలువ మీదనుండి విడిపించుకోవాల్సిన పనిలేదు. కేవలం నీ వ్రేలు చూపించు, మరియు ఏం జరుగుతుందో చూడు," అని అన్నారు. చూడండి, ఆ ఎగతాళి చేసే గుంపు అక్కడున్నది. కానీ ఆయన గనుక దానిని చేసినట్లైతే, ఈ రోజు నాకు ఈ సాక్ష్యము ఉండేది కాదు; మీకును అది ఉండేది కాదు. అయితే ఆయన సిలువ మీదే

ఉన్నాడు గనుక, ఆయన అక్కడే వ్రేలాడినాడు గనుక, అందుకే నేను ఆయనతో నిలిచియుంటాను.

స్థిరమైన బండయైనట్టి, క్రీస్తు మీద, నేను నిలబడుతున్నాను;
మిగతా నేలంతా మునిగిపోవుచున్న ఇసుక తెన్నులు
మాత్రమే.

313 ఇప్పుడు, మీరు అనారోగ్యముతో ఉన్నట్లైతే, మీరు ఒకరిపై ఒకరు చేతులుంచుతారా. మనం ప్రార్థించుకుందాము. మీ ప్రకనున్న ఎవరో ఒకరిపై మీ చేతులు ఉంచండి. మీ సమస్య ఏదైనా గానీ, ఇప్పుడు విశ్వాసం కలిగియుండండి. నేను మీకు ఎప్పుడైనా సత్యమును చెప్పానంటే, ఇప్పుడు నేను మీకు చెప్తున్నాను. చూశారా? "నమ్మినవారిని ఈ సూచకక్రియలు వెంబడిస్తాయి," అని యేసు చెప్పాడు. మరియు మీరు విశ్వాసులైయున్నారు, మీరు ఇప్పుడే మీ చేతులను పైకెత్తారు. సందేహించకండి. బాధననుభవిస్తున్న ఎవరో ఒక దయనీయమైన వ్యక్తిపై మీరు మీ చేతులను ఉంచారు. ఎవరో ఒకరు మీ మీద వారి చేతులను ఉంచారు.

314 గుర్తుంచుకోండి ఆ పురిగొల్పేశక్తి, యేసును సమాధిలో నుండి లేపిన ఆ శక్తి. ఇప్పుడు మీ స్వంత శరీరములో మీరు దేనిని కలిగియున్నారో మీరు దానియందు విశ్వాసము కలిగియుండండి. మీరు చేతులు ఉంచిన ఆ వ్యక్తికి అది సహాయపడుతుంది. "అది మీలో నివసించినట్లైతే, అది మర్త్యమైన మీ శరీరములను కూడా పురిగొల్పుతుంది."

315 ప్రియమైన దేవా, ఈ ఉదయం నేను ఇక్కడ నిలబడియుండగా, మిట్టమధ్యాహ్న వేళను సమీపిస్తుండగా, మరి "నా దేవా, నా దేవా, నన్నేల చేయి విడనాడితివి? నేను దప్పిగొనుచున్నాను," అని యేసు కేకవేసిన ఆ దినమున అది దాదాపు ఈ ఘడియలోనేయైయున్నది. ప్రవక్త దానిని ముందుగా చూసి, మరియు, "నా ఎముకలన్నిటినీ లెక్కించగలను, వారు నన్ను తేరి చూస్తున్నారు. వారు నా చేతులను మరియు నా పాదములను పొడిచియున్నారు." "అయితే ఆయన అతిక్రమము చేయువారిలో ఎంచబడినవాడాయెను. మన అతిక్రమక్రియలను బట్టి ఆయన గాయపరచబడెను. మన దోషములనుబట్టి ఆయన నలుగగొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష ఆయన మీద పడెను, మరియు ఆయన పొందిన దెబ్బలచేత మనము స్వస్థపరచబడ్డాము." దేవా, ఈ ఉదయం, మేము దానిపై హక్కు తీసుకుంటున్నాము. మేము దానిపై హక్కు తీసుకుంటున్నాము.

316 ఈ పునరుత్థాన ఉదయమున, చూడుము, దేవునియొక్క సన్నిధిలో, నీ వాక్యము నుండి, ప్రభువా, నిర్ధారించబడిన ఈ సత్యాన్ని నేను చెప్పాను. ఆయనే తీర్పరియైయున్నాడు, మరియు ఆయన మమ్మల్ని విమోచించాడనుటకు మేము సాక్ష్యులమైయున్నాము. మరియు దేవుని కృపను బట్టి, ఆ పునరుత్థానపు శక్తి, మాలో ఉన్నది. మరియు ఎవరి మీదనైతే చేతులు ఉంచబడినవో, అట్టి మా స్నేహితులు వ్యాధితో ఉన్నారు.

317 ఓ దేవా, ఈ ఉదయం మా విశ్వాసము మధ్యన, మేము అపవాదిని సవాలు చేస్తున్నాము, ప్రజల మీద చేతులు ఉంచబడియుండగా, మరియు నేను

ప్రజల మీదుగా నా చేతులను చాపియుండగా సవాలు చేస్తున్నాము. ప్రజలను పట్టుకొనియుంచడానికి ప్రయత్నిస్తున్న ప్రతీ వ్యాధి, ప్రతీ బాధ, ఈ నిర్ధారించబడిన సత్యముయొక్క సన్నిధిలో, బయటకు వచ్చును గాక. యేసుక్రీస్తు నామములో, ఈ రోజు ఈ ప్రజలు విడుదల పొందుదురు గాక. మరి, బైబిలు గ్రంథము, మా దేవునియొక్క మాటలు, "వారు రోగుల మీద చేతులుంచినప్పుడు, వారు స్వస్థతనొందుదురు," అని చెప్పాయి. మరియు దేవా, మా చేతులను పైకి, నీ తట్టునకు ఎత్తియున్నాము.

318 భూమియందున్న ప్రతీ మొక్క నీ ఊటలోనిది త్రాగునట్లు, మరియు మొలకెత్తిన ఆ మొక్క, నీ ఊటలోనుండి ఎంత నిశ్చయంగా త్రాగుతుందో, అంతే నిశ్చయంగా, అది పెరగడం మొదలవుతుంది. అది ఎదగడం మొదలవుతుంది. మొక్కజొన్నయైనా, ఒక పువ్వుయైనా, నీ ఊటలోనుండి త్రాగేది అది ఏదైనా, అది నీ వైపునకు ఎదుగుతుంది.

319 మరియు ఈ ఉదయం, ప్రభువా, మేము కొన్ని అంగుళాలు ఎదిగాము. మేము ఇంకా ఎత్తును అందుకోగలము. మేము నీ ఊటలోనిదే త్రాగుచున్నాము. మేము నీ సృష్టియైయున్నాము, ప్రభువా, పునరుత్థానపు శక్తిని మాలో కలిగియున్నాము. మరియు మా సహోదరులు మరియు సహోదరీల కొరకైన మా ప్రార్థనను నీవు వినాలని మేము ప్రార్థిస్తున్నాము. మరియు ప్రభువా, ఈ శక్తిని కలిగియున్న ఈ ప్రియమైన ప్రజలను, ఆటంకపరుస్తున్న ప్రతీ బాధ, వారిని విడిచిపెట్టును గాక, తద్వారా వారు దేవుని సేవించుటకైయున్నది. మరియు ప్రభువా, అది బాగుగా ఉంటుంది. యేసుక్రీస్తు నామములో. ఆమేన్.

320 మీరు ఆయనను నమ్ముతున్నారా? ఇటువంటి ఒక విషయాన్ని వదిలిపెట్టడమా? మీరు అసలు దానిని ఎలా చేయగలరు? అలా చేయడానికి, ఏ విధంగా అగుపిస్తున్నదంటే, కేవలం మిమ్మల్ని మీరు బలవంతంగా దూరముగా లాగుకోవలసియుంటుంది. మీరు అలాగే భావిస్తున్నారా? నేను——నేను——నేను...కేవలం నాకు మాత్రమే కావచ్చును, నేను...అయితే నాకొక అనుభూతి కలిగినది, మీరు ఈ విధంగా కలిసి కూర్చున్న ఒక చోట, నేను ప్రజల మధ్యకు వచ్చినప్పుడు ఒక వింతైన అనుభూతి కలిగినది. నాకు తెలుసు, అదేమిటంటే, ఇక్కడ అదృశ్యంగా; సరిగ్గా రేడియో, టీవీ, ఇంకా ఈ గదిగుండా వెళ్తున్నది, అది ఏదైనా ఎలాగో; అట్లే క్రీస్తు ఈ గదిలో ఉన్నాడు. అసలు ఆలోచించండి, మన విమోచకుడు! టోనీ, ఆయన ఇక్కడ ఉన్నాడు. ఆమేన్.

321 మరియు ఆ——ఆ యుగములగుండా వారు చూసినట్లే, దేవదూతలను మరియు సాక్షాత్తు ఆయనయొక్క ఉనికినే చూసేంతగా, దేవునియొక్క ప్రతీ మాట ప్రత్యక్షపరచబడుచున్నదనే బైబిలు సాక్ష్యాధారమును కలిగియున్న ప్రజలకంటే ఎక్కువ ఆనందముగా ఇంకెవరు ఉండగలరు! మరియు ఇక్కడ, దీర్ఘదర్శకుల మాటలు, ముందుగా చెప్పాయి మరియు అది ఖచ్చితంగా అలాగే జరిగినది. మరియు ఇదిగో ఆయన రాకడకు అతి సమీపంలో మనం ఉన్నాము. ఓ, ఎటువంటి ఒక అద్భుతమైన సమయము!

322 మనము ఆయనను చూస్తాము. ఈ దినములలో ఏదో ఒక రోజు, ఆయన ఇక్కడుంటాడు. ఆయన వచ్చేవరకు, మీరు నా కోసం ప్రార్థిస్తారా? [సంఘము "ఆమేన్," అని చెప్తున్నది.——సంపా.] నా ముందు అపాయకరమైన ఆపదలు

ఉన్నాయి. అది నాకు తెలుసు. చూశారా? మరియు నీళ్ళు త్రాగినంత తేలికగా మనల్ని కాల్చివేసే అన్యులను నేను కలుస్తుంటాను, మరియు ఇక మన పని అయిపోయినట్లే. మనం వారి ప్రాంతానికి వెళ్ళాము కదా అది అలాగే ఉంటుంది, బైబిలు విషయాలలో, ఎంతో సులభంగా సవాలు చేసే దయ్యాలు ఉంటాయి. అయితే మన దేవుడు జయించడాన్ని తప్ప మరొకటి నేనెన్నడూ చూడలేదు. నేను ఆయన నామములో వెళ్తాను, నిత్యజీవమునకు నిరీక్షణయు, పునరుత్థానమును జీవమును అయ్యున్న, ప్రభువైన యేసుక్రీస్తు నామములో నేను వెళ్తాను. "బ్రతికి నాయందు విశ్వాసముంచువాడు, అతడు చనిపోయినను బ్రదుకును. మరియు బ్రతికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు." అది దేవునియొక్క నిత్యమైన వాక్యమని నేను నమ్ముతున్నాను. మీరు కూడా అదే నమ్ముతున్నారా? ["ఆమేన్"] మీరు నా కొరకు ప్రార్థిస్తారా? ["ఆమేన్."] నేను మీ కొరకు ప్రార్థిస్తాను. మనం మరలా కలుసుకునేవరకు దేవుడు మనల్ని కాపాడును గాక.

323 ఇప్పుడు కేవలం ఒక్క క్షణం, మనం లేచి నిలబడదాం. (ఏమైనా చెప్పాలనుకుంటున్నారా?)

మన తలలు వంచుకుందాం.

324 మనం ఈ చిన్న పాటను పాడకుండా ఉండటం అస్సలు సరి కాదు, అవునా? నేను ఆయనను ప్రేమిస్తున్నాను, అనే మన పాట గుర్తున్నదా, అది ప్రతీ హృదయంలో ఉన్నదా? మనం దానిని పాడుదాం. ప్రియమైన, సహోదరీ, నీవు-- - నేను చెప్పగోరుతున్నాను, సహోదరి, నీవు వాయిద్యం వాయించడాన్ని కూడా, నేను అభినందిస్తున్నాను. మంచిది.

నేను ఆయనను ప్రేమిస్తున్నాను, నేను ఆయనను
 ప్రేమిస్తున్నాను
ఎందుకనగా ఆయనే మొదటిగా నన్ను ప్రేమించెను
మరియు నా రక్షణను కొనెను
కల్వరి వృక్షము పైనె.

ఇప్పుడు మనం పాటను మార్చబోతున్నాము.

నా విశ్వాసము నీ వైపు చూస్తున్నది,
ఓ కల్వరి గొఱ్ఱెపిల్లా,
దైవిక రక్షకుడా;
నేను ప్రార్థిస్తుండగా ఇప్పుడు నా మొరను ఆలకించుము,
ఓ, నా దోషమంతటినీ తీసివేయుము,
ఓ, ఈ దినము నుండి
నన్ను పూర్తిగా నీవానిగా ఉండనిమ్ము!

325 అది మీకు దేనినో చేయడంలేదా? ఆ నిజమైన హృదయము నుండియైనవి ఎంతమందికి ఇష్టం- - -నాకు——నాకు——నాకు సునాద పాటలంటే ఇష్టమే. నిశ్చయంగా, నాకు ఇష్టమే. కానీ మీరు ఒక ఆరాధనా ఆత్మలో ఉన్నప్పుడు, మీరు ఆ పాత మాధుర్యమైన గీతాలను ఇష్టపడరా? ఎడ్డీ పెర్రోనెట్ పై, మరియు ఆ గంభీరమైన పాత పాటలను వ్రాసినవారిపై పరిశుద్ధాత్మ కదలాడినదని నేను

నమ్ముతాను. మీరు దానిని నమ్మరా? ఫ్యానీ క్రాస్బి, ఆమె దీనిని వ్రాసినప్పుడు అదే జరిగినది:

ఓ, నా, దయాళుడైన రక్షకా,
నా దీన మొరను ఆలకించుము;
ఇతరులందరు నిన్ను పిలచుచుండగా,
నన్ను దాటిపోకుము.

నా సమస్త సాంత్వనకు నీవే మూలాధారము,
నాకు ప్రాణము కంటే మిన్నెనవాడవు,
భూమి మీద నాకు నీవు గాక వేరెవరున్నారు?
పరలోకమందైనను నీవు తప్ప మరెవరున్నారు?

326 అది అద్భుతంగా లేదా? అది మనల్ని నేను ఆయనను ప్రేమిస్తున్నాను అనేదానిని పాడేటట్లు చేస్తుంది, అవును కదా? ఇప్పుడు, ఈసారి మనం దీనిని, నేను ఆయనను ప్రేమిస్తున్నాను అనేదానిని పాడుతుండగా, మనము...మనం ఒకరినొకరం ప్రేమిస్తున్నాము. మనం ఒకరినొకరం ప్రేమించనట్లైతే, అప్పుడు మనం ఆయనను ప్రేమించలేము. ఇప్పుడు మనము కేవలం ఒకరితో ఒకరము కరచాలనము చేద్దాము. నిలబడి, మరియు బల్ల మీదుగా చేతులు చాపి, ఒకరితోనొకరము, కరచాలనం చేద్దాము.

నేను...(...?...)
మరియు రక్షణను కొనెను
ఆ కల్వరి వృక్షము పైనే.

ఇప్పుడు మన తలలను వంచుకుందాము.

327 సహోదరుడు విలియమ్స్ ను, యౌవనస్థుడైన సహోదరుడు విలియమ్స్ ను ఒక్క క్షణం ఇక్కడికి రమ్మని అడుగబోతున్నాను. ప్రార్థన చేసి ఈ జనసమూహమునకు వీడ్కోలు ఇస్తాడేమోనని నేను అతణ్ణి అడుగబోతున్నాను.

328 నేను సహోదరుడు విలియమ్స్ ను ప్రేమిస్తున్నాను, ఒక యవ్వన క్రైస్తవుడైయున్నాడు, అతడు నిజంగా క్రీస్తుయొక్క సేవకుడని నేను అనుకుంటున్నాను, అతని చిన్న కుటుంబము. వీరితో నాకెంతో సహవాసమున్నది. ఆ ప్రశస్తమైన మోస్లీ అబ్బాయిలు మరియు వారంతా, మేము కలసియుండెవారము, మరియు నా ప్రియమైన స్నేహితులలో చాలామంది, ఇక్కడ ఫీనిక్సులో ఉన్నారు, మరి వారిని నేను నా హృదయమంతటితో ప్రేమిస్తాను. ఆ ఉదయం, ఆ దర్శనములో, ఆయన ఇట్లు చెప్పాడని నేను అనుకుంటున్నాను, "నీవు ప్రేమించినవారందరిని, మరియు నిన్ను ప్రేమించినవారందరిని, దేవుడు నీకు అనుగ్రహించాడు."

329 ఇక్కడ ఒకరు తమ పాపము నిమిత్తము పశ్చాత్తాపపడుతున్నారని నమ్ముతున్నాను, అక్కడ నేలమీద, ఒక యౌవనస్థురాలు ఏడుస్తుంది.

ఒక క్షణం ఆమె కొరకు మన తలలు వంచుదాము.

330 ప్రియమైన దేవా, ఫీనిక్స్ లో మిగిలియున్న ఆ చిన్న గొర్రె ఆమెయేనా? దేవా, నాకు తెలియదు, నీకు తెలుసు. అయితే, ఏదో ఒక రోజు, చివరిది వస్తుంది.

కానీ, తండ్రీ, ఈమె ఒక గొర్రె అనుటలో, ఎటువంటి సందేహము లేదు. కావున ఇప్పుడే నీవు ఆమెకు సహాయం చేస్తావని, నేను ప్రార్థిస్తున్నాను. మాధుర్యముగా ఆ ద్వారము తెరచి, "నా బిడ్డా, రమ్ము. అలసటతోనూ, విసుగుతోనూ నిండియున్న మార్గము నుండి లోపలికి రమ్ము. నీవు అక్కడ ఆ చీకటిలో తడబడుతున్నావు. నిన్ను తీసుకోడానికి, ఈ రోజు, నేను వచ్చాను. నీతో మాట్లాడుతూ మరియు నిన్ను ఇప్పుడు దొడ్డిలోనికి తెచ్చుచున్నది నా ఆత్మయే," అని చెప్పుము. దేవా, దానిని అనుగ్రహించుము. ఈ యౌవనస్థురాలు...ఇక్కడ జీవితములో కీలకమైన నిర్ణయము తీసుకునే క్లిష్ట పరిస్థితిలో ఉన్నది. "నా మాటలు విని, నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు, నిత్యజీవము గలవాడు." ప్రియమైన దేవా, ఈ యౌవన క్రైస్తవ స్త్రీకి, దానిని అనుగ్రహించుము. "నా యొద్దకు వచ్చువానిని, నేనెంతమాత్రము త్రోసివేయను." పరిశుద్ధులు ఈ యౌవనస్త్రీ చుట్టూ నిలబడి ప్రార్థిస్తుండగా,

331 పౌలును జ్ఞాపకము చేసుకుంటున్నాము, అతడు చనిపోవునంతగా రాళ్ళతో కొట్టబడ్డాడు, మరియు పరిశుద్ధులు చుట్టూ నిలబడి ప్రార్థించినప్పుడు, ప్రాణం తిరిగి వచ్చినది. ఎందుకనగా, జీవాత్మను తిరిగి పరిశుద్ధుడైన పౌలులోనికి తీసుకువవచ్చిన ఆ పురిగొల్పేశక్తి ఆ పరిశుద్ధుల శరీరములలో ఉన్నది. దేవా, అది మరణము గురించి ప్రార్థన చేయగలదు...లేదా విశ్వాస సహితమైన ప్రార్థన ద్వారా, అది ఆ వ్యక్తిలోనుండి మరణమును తొలగించి, అతణ్ణి జీవములోనికి తీసుకెళ్ళగలదు. ప్రియమైన దేవా, దానిని అనుగ్రహించుము.

332 మేము నీపై ఆధారపడుతుండగా ఇప్పుడు మమ్మల్ని ఆశీర్వదించుము. యేసుక్రీస్తు నామములో, మేము ప్రార్థిస్తున్నాము.

333 ఇప్పుడు మీ తలలు వంచియుండగా, నేను సహోదరుడు విలియమ్స్ ని అడగబోతున్నాను.

65-0410 ఈస్టరు ముద్ర
రమడా ఇన్
ఫీనిక్స్, ఆరిజోనా అమెరికా

TELUGU

©2026 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హోం ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org